# బడ్జెట్ ఫలితాల వివరణ

# 2016-17

# గిరిజన సంక్షేమ శాఖ


**రావెల కిషోర్‌బాబు**

సాంఘిక సంక్షేమం మరియు సాధికారికత

గిరిజన సంక్షేమం మరియు సాధికారికత శాఖామాత్యులు


**2016**

# విషయ సూచిక


| వ.సం. | విషయము | పుట సంఖ్య. |
|---|---|---|
| 1. | సంక్షిప్త వివరణ | 01 |
| 2. | మొదటి అధ్యాయము<br>(గిరిజన సంక్షేమ శాఖ పరిచయం) | 03 |
| 3. | రెండవ అధ్యాయము<br>(కేటాయింపులు, సాధించవలసిన లక్ష్యాలు, ఫలితాలు) | 26 |
| 4. | మూడవ అధ్యాయము<br>(చేపట్టిన సంస్కరణలు, ప్రత్యేక చర్యలు) | 43 |
| 5. | నాలుగవ అధ్యాయము<br>(పూర్వ ప్రగతి సమీక్ష) | 52 |
| 6. | అయిదవ అధ్యాయము<br>(ఆర్థిక విశ్లేషణ) | 58 |

# సంక్షిప్త వివరణ

గిరిజన సంక్షేమశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం **2016-17** ఆర్థిక సంవత్సరానికి గాను **రూ.1563.37 కోట్ల** బడ్జెట్‌కు అంచనాలను ప్రతిపాదిస్తున్నది. ఈ ప్రతిపాదిస్తున్న కేటాయింపులు షెడ్యూల్డు తెగల మరియు షెడ్యూల్డు ప్రాంతాల అభివృద్ధికి ఉద్దేశించబడినవి. షెడ్యూల్డు తెగలకు చెందిన విద్యార్థులకు చదువుని అందుబాటులోకి తీసుకురావడానికి, విద్యా ప్రమాణాలను పెంపొందించ డానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నది. ప్రతిపాదిస్తున్న బడ్జెటులో 69% గిరిజన విద్యాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయటం కోసమే ఉద్దేశించబడినది. షెడ్యూల్డు ప్రాంతాలలో ఉన్న గిరిజన విద్యార్థులకు గురుకుల తరహా విద్యను అందించడానికి ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న హాస్టళ్లను దశల వారీగా గురుకుల పాఠశాలలుగా మార్చడానికి ముందడుగు వేస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల ఉపప్రణాళిక మరియు గిరిజన ఉపప్రణాళిక (ప్రణాళిక, కేటాయింపులు మరియు నిధుల వినియోగం) చట్టం 2013ను సమర్ధవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. గిరిజన సంక్షేమ శాఖామాత్యుల అధ్యక్షతన ఏర్పాటైన గిరిజన ఉపప్రణాళిక నోడల్ ఏజెన్సీ ఈ ఆర్థిక సంవత్సరంలో మూడు సార్లు సమావేశమై వివిధ శాఖల పనితీరును నిశితంగా పరిశీలించి 45 శాఖలకు ఉపప్రణాళిక కేటాయింపులను ప్రతిపాదించింది. ఉపప్రణాళిక క్రింద ప్రభుత్వం రూ. 3099.96 కోట్ల మేరకు కేటాయింపులు చేసింది. ఈ కేటాయింపుల ద్వారా వ్యవసాయం, పండ్లతోటల అభివృద్ధి, గిరిజన ప్రాంతాల్లో ప్రాథమిక, మాధ్యమిక విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం, మరియు ఇంటర్మీడియట్ కళాశాల స్థాయి విద్యను బలోపేతం చేయడం మీద దృష్టి పెట్టింది. జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా గిరిజన ప్రాంతాలకు ఆరోగ్య సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయటం మీద కూడా దృష్టి పెట్టింది. ఐటిడిఏ ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న యువత శిక్షణ కేంద్రాలను ఉపయోగించడం ద్వారా గిరిజన యువతకు నైపుణ్య కల్పన మరియు ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నది.

ప్రభుత్వం అన్ని గిరిజన జనావాసాలకు రక్షిత మంచినీటి సరఫరా అందించడానికి కృత నిశ్చయంతో ఉన్నది. అలాగే గిరిజన గ్రామాలకు రహదారి సదుపాయం కల్పించడానికి, విద్యుత్ లేని గిరిజన జనావాసాలను విద్యుదీకరించడానికి కూడా కట్టుబడి ఉంది.

ప్రభుత్వం విద్య, ఆరోగ్యాభివృద్ధి, ఆదాయ కల్పన, సామర్థ్య నిర్మాణం, నైపుణ్యాల కల్పన మరియు ఉపాధి అవకాశాలు అందించడం ద్వారా గిరిజన మహిళా సాధికారికతకు కట్టుబడి ఉన్నది.

ఈ బడ్జెటు అంచనాలకు సంబంధించిన వివిధ అంశాలను ఈ పత్రంలో తదుపరి పుటల్లో ఈ క్రింద చూపిన విధంగా వివరించడం జరిగింది.

మొదటి అధ్యాయంలో గిరిజన సంక్షేమ శాఖ యొక్క విధులు, సంస్థాగత నిర్మాణం, అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు, పథకాలు, లక్ష్యాలు, ఉద్దేశ్యాలు, విధాన నిర్దేశాల గురించిన స్థూల పరిచయాన్ని పొందు పరచడం జరిగింది. రెండవ అధ్యాయంలో ఆర్థిక కేటాయింపులు, ఉద్దేశించిన భౌతిక లక్ష్యాలు, నిధులు సమకూరుస్తున్న కార్యక్రమాల ఫలితాలు (మధ్యస్థ, పాక్షిక మరియు అంతిమ ఫలితాలను) పట్టిక రూపంలో వివరించడం జరిగింది. ఇటీవలి కాలంలో శాఖచేపట్టిన వివిధ సంస్కరణలను, ప్రత్యేక చర్యలను మూడవ అధ్యాయంలో పేర్కొనడం జరిగింది. అలాగే 2013-14 2014-15 మరియు 2015-16 ఆర్థిక సంవత్సరాలలో గిరిజనుల అభివృద్ధిని శీఘ్రతరం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన వివిధ చర్యల విశ్లేషణను నాలుగవ అధ్యాయంలో చూపడం జరిగింది. ఈ మూడు సంవత్సరాలలో బడ్జెటు అంచనాలు, నిధులు విడుదల మరియు ఖర్చు గురించిన వివరాలను అయిదవ అధ్యాయంలో ఇవ్వడం జరిగింది.

నిర్దేశించుకున్న భౌతిక లక్ష్యాల ప్రగతినీ, ఆర్థిక పరమైన ఖర్చునూ గిరిజన సంక్షేమ శాఖ ప్రతినెలా సమీక్షించి తగిన చర్య తీసుకుంటున్నది. శాఖకు సంబంధించిన వివిధ పథకాల, కార్యక్రమాల ప్రగతికి, సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు డిపార్ట్‌మెంటల్ వెబ్‌సైట్ (www.aptribes.gov.in.) లో పొందుపరుస్తున్నది. అదే విధంగా రాష్ట్రంలోని షెడ్యూల్డు తెగల అభ్యర్థులు, పౌరులు, పౌర సమాజ సమాచార హక్కు ప్రకారం కోరుకున్న సమాచారాన్ని అందించడానికి రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో, ఐటిడిఏ స్థాయిలలో మరియు సంస్థల స్థాయిలో గిరిజన సంక్షేమశాఖ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులను నియమించి వారి వివరాలను కూడా వెబ్‌సైట్‌లో పొందుపరిచింది.

**రావెల కిషోర్‌బాబు**

సాంఘిక సంక్షేమం మరియు సాధికారికత

గిరిజన సంక్షేమం మరియు సాధికారికత శాఖామాత్యులు

# ఒకటవ అధ్యాయము

# గిరిజన సంక్షేమ శాఖ పరిచయం

## 1.1. జనాభా సంబంధ వివరణ

**అ. షెడ్యూల్డు తెగలు :** రాష్ట్రంలో 2011 జనాభా లెక్కలను అనుసరించి 27.39 లక్షల షెడ్యూల్డు తెగల జనాభా ఉన్నారు. వారు మొత్తం జనాభాలో 5.53% ఉన్నారు. మొత్తం (34) షెడ్యూల్డు తెగలకు సంబంధించిన వారుండగా వారిలో (7) తెగలు మరింత బలహీన గిరిజన తెగలుగా గుర్తింపబడ్డాయి.

**ఆ. షెడ్యూల్డు ప్రాంతాలు :** ఆంధ్రప్రదేశ్ భారత రాజ్యాంగములోని అయిదవ షెడ్యూలులో పొందుపరచబడిన విధి విధానాల పరిధిలోకి వస్తుంది. రాష్ట్రంలో అయిదవ షెడ్యూలు కింద శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి మరియు పశ్చిమ గోదావరి జిల్లాలోని (36) మండలాలు (4,765) గ్రామాల్లో విస్తరించి వున్నాయి. అయిదవ షెడ్యూలు కిందకు తీసుకు రాబడిన గిరిజన ప్రాంతాల్లో శాంతి మరియు సుపరిపాలన నిమిత్తమై ఆయా జిల్లా కలెక్టర్లు ప్రభుత్వం యొక్క ప్రతినిధులుగా వ్యవహరిస్తారు.

## 1.2. గిరిజన సంక్షేమ శాఖ బాధ్యత

అ) గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్రంలోని షెడ్యూల్డు తెగల వారి సమగ్ర అభివృద్ధికి కట్టుబడి వుంది. రాష్ట్రంలోని షెడ్యూల్డు తెగలకూ, షెడ్యూల్డు ప్రాంతాలకూ కల్పించబడ్డ, రాజ్యాంగ పరిరక్షణలను అమలు పర్చడానికీ మరియు గిరిజన సంక్షేమం కింద, గిరిజన ఉపప్రణాళిక కింద వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికీ అవసరమైన విధి విధానాలనూ, కార్యక్రమాలను రూపొందించడం, అమలు పరచడం గిరిజన సంక్షేమ శాఖ బాధ్యత.

## 1.3. లక్ష్యాలు

అ) షెడ్యూల్డు తెగల వారిలో విద్యాభివృద్ధిని ప్రోత్సహించడం, తద్వారా వారి అక్షరాస్యతను పెంపొందించడం.

ఆ) దారిద్ర్యరేఖకు దిగువన వున్న షెడ్యూల్డు తెగల కులాల విద్యాభివృద్ధికి సహకరించడం.

ఇ) రాష్ట్రంలోని షెడ్యూల్డు తెగల యొక్క , ముఖ్యంగా షెడ్యూల్డు ప్రాంతాల్లోని షెడ్యూల్డు తెగల యొక్క ప్రయోజనాలు దోపిడీకి గురి కాకుండా వారికి సముచిత రాజ్యాంగ పరిరక్షణను అందచేయడం, మరియు వారి సమగ్రాభివృద్ధికి కృషి చెయ్యడం.

## 1.4 విధి విధాన పరిధి :

గిరిజన సంక్షేమ శాఖ విధి విధాన పరిధికి మూడు ముఖ్య పార్శ్వాలున్నాయి. అవి (అ) రాజ్యాంగ సంబంధమైనవి (ఆ) అభివృద్ధికి సంబంధించినవి (ఇ) సమన్వయ పూర్వకమైనవి.

**అ) రాజ్యాంగ సంబంధమైనవి :** షెడ్యూల్డు తెగలకు భారతరాజ్యాంగం కొన్ని నిర్దిష్ట, సాంఘిక, ఆర్థిక రాజకీయ హామీలను అందచేసింది. ఆ హామీలు చిత్తశుద్ధితో అమలుపర్చవలసిన బాధ్యత మేరకు శాఖ తన విధివిధాన పరిధిని నిర్దేశించుకుంటుంది.

**(1) సామాజిక సంబంధమైన హామీలు :** చట్టం ముందు సమానత్వం (అధికరణం.14), పురోభివృద్ధికి తోడ్పడే కొన్ని ప్రత్యేక సదుపాయాలు (అధికరణం. 15 (4) నియామాకాల్లో సమానావకాశాలు (అధి.16) ప్రత్యేక రిజర్వేషను సదుపాయాలు (అధి. 16) పదోన్నతులలో రిజర్వేషన్లు (అధి. 16 (4) ఎ), ఎస్.టిలకు జాతీయ కమిషన్ (అధి. 338 (ఎ)), షెడ్యూల్డు ప్రాంతాలకు కమీషన్ (అధి. 339) స్థితిగతులను విచారించేందుకు కమీషన్ (అధి. 340), తెగలను షెడ్యూల్డు తెగలుగా గుర్తించడానికి సంబంధించిన అధికరణం. (అధి. 342)

**(2) ఆర్థిక రాజకీయ హామీలు :** షెడ్యూల్డు తెగల ఆర్థిక, విద్యా ప్రయోజనాల పరిరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ మరియు వారికి అన్ని రకాల సామాజిక దురన్యాయాల నుండీ, దోపిడీ నుండీ పరిరక్షణ కల్పించడం (అధి.46), షెడ్యూల్డు తెగల లేదా షెడ్యూల ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు (అధి. 275 (1), పరిపాలనా దక్షత నిర్వహణ (అధి. 335), లోక్‌సభలో, శాసనసభల్లో, పంచాయతీల్లో సీట్ల రిజర్వేషను (అధి. 330,332 243. డి) షెడ్యూల్డు ప్రాంతాలకు పంచాయితీరాజ్ చట్టం విస్తరణ (73, 74 రాజ్యాంగ సవరణలు).

**ఆ) అభివృద్ధికి సంబంధించిన విధానం :** పైన తెల్పబడిన రాజ్యాంగ హామీలను నెరవేర్చడానికి వివిధ గిరిజనాభివృద్ధి పథకాలను భారత ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టాయి. ఆ పథకాలు గిరిజన ఉపప్రణాళికా వ్యూహం ప్రకారం రూపొందించబడ్డాయి.

**(1) గిరిజన ఉపప్రణాళికా వ్యూహం :** గిరిజనులను దోపిడీ నుండి రక్షించడానికి, గిరిజన ప్రాంతాలకూ, మైదాన ప్రాంతాలకు మధ్య అభివృద్ధి స్థాయిల్లో ఉన్న అంతరాలను తగ్గించడానికి, రాష్ట్రంలో 1975 నుండి గిరిజన ఉప ప్రణాళికా వ్యూహం అమలులోకి వచ్చింది. ఈ వ్యూహం క్రింద రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు తమ ప్రణాళిక బడ్జెట్టు నుండి కనీసం 5.53 శాతం నిధులను గిరిజనాభివృద్ధి పథకాలకు కేటాయిస్తున్నాయి. గిరిజనులకు సముచితమైన పథకాలను అమలు పరచడానికి గాను షెడ్యూల్డు తెగలను ఐటిడిఏ, మాడా, క్లష్టర్, డి.టి.జి., పి.టి.జి.ల కిందకు తీసుకురావడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో (9) ఐటిడిఏలు పనిచేస్తున్నాయి. (4) మాడా పాకెట్లు (6) క్లష్టర్లు (7) నిర్దిష్ట బలహీన గిరిజన తెగలు ఉన్నాయి. గిరిజన ఉపప్రణాళికను సమర్ధవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం చట్టం (1) 2013ను తీసుకురావడం జరిగింది.

**(2) విద్యాభివృద్ధి :** వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్రంలో షెడ్యూల్డు తెగల విద్యాభివృద్ధికి గిరిజన సంక్షేమ శాఖ అత్యధిక ప్రాధాన్యానిస్తున్నది. విద్య, అభివృద్ధి ప్రక్రియను సత్వరపరిచే సాధనం కావడమే ఇందుకు కారణం. విద్యా కార్యక్రమాల్లో గిరిజన, సంక్షేమ లక్ష్యాలు ముప్పేటగా వున్నాయి. మొదటిది, గిరిజన ప్రాంతాల్లో మాధ్యమిక స్థాయి దాకా విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం, రెండవది, దారిద్ర్యరేఖకు దిగువున వున్న షెడ్యూల్డు తెగల కుటుంబాల పిల్లలకు పోస్ట్‌మెట్రిక్ స్థాయి దాకా చదువు కొనసాగించడానికి పూర్తి తోడ్పాటు అందించడం, మూడవది,గిరిజన విద్యార్థులు వివిధ రకాల ప్రొఫెషనల్ మరియు సంబంధిత కోర్సులకు సంబంధించిన ప్రవేశ మరియు పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్న దీర్ఘకాలిక లక్ష్యంతో వారికి గుణాత్మక విద్యను అందించడం.

**(3) షెడ్యూల్డు ప్రాంతాల అభివృద్ధి :** గిరిజన ప్రాంతాలకూ, సాధారణ ప్రాంతాలకు ముఖ్య అభివృద్ధి స్థాయిల్లో పేరుకుపోయిన అంతరాలను తగ్గించే దిశగా షెడ్యూల్డు ప్రాంతాల / గిరిజన ప్రాంతాల అభివృద్ధి పైన కూడా గిరిజన సంక్షేమశాఖ శ్రద్ధ కనపరుస్తున్నది. ఆయా ప్రాంతాల మరియు ఆయా ప్రాంతాల్లోని గిరిజనుల శీఘ్ర

అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలను రూపొందిస్తున్నది. ఆ క్రమంలో త్రాగునీటి సౌకర్యం కల్పన, రహదారుల నిర్మాణం, విద్యుద్దీకరణ, చిన్నతరహా నీటిపారుదల అభివృద్ధి, వ్యవసాయ ఋణాలు అందించడం, సమగ్ర శిక్షణా కార్యక్రమాలు, చిన్న తరహా అటవీ ఫలసాయాన్నిచ్చే మొక్కలను పెంపొందించడం వంటివి చేపట్టబడుతున్నాయి.

అదే విధంగా గిరిజన ప్రాంతాల్లో ప్రాథమిక విద్య మరియు ప్రాథమిక ఆరోగ్య సేవలను బలపరచడానికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతున్నది.

**(4) సామాజిక భాగస్వామ్యం :** వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రణాళికలు రూపొందించడంలో, వాటిని అమలు పరచడంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన దృక్పథం గిరిజనుల భాగస్వామ్య నిర్వహణను ప్రోత్సహించే విధంగా ఉంటున్నది. వివిధ సాంఘిక – ఆర్థిక పథకాల ప్రణాళికలో, ఆచరణలో, సమీక్షలో స్థానిక గిరిజనులను కలుపుకొని పోవడం జరుగుతున్నది. స్థానిక గిరిజన మహిళా స్వయం సహాయక బృందాలు తొలుత గ్రామైక్య సంఘాలుగా రూపొంది, తదనంతరం మండల, జిల్లా సమాఖ్యలుగా సంఘటిత పడుతున్నవి. రాష్ట్రంలోని గిరిజనుల మొత్తం అభివృద్ధి ప్రక్రియలో వారు అత్యంత క్రియాశీలక పాత్ర నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా షెడ్యూల్డు ప్రాంతాల్లో పంచాయితీరాజ్ పాలనను విస్తరింప చేయడం కోసం 1586 గ్రామ సభలను ఏర్పాటు చేయటం జరిగింది. వారికి పెసా చట్టం అమలులో నిరంతర శిక్షణను అందించడం జరుగుతున్నది

**(ఇ) సమన్వయం :** గిరిజనాభివృద్ధి అన్ని ప్రభుత్వశాఖలు చిత్తశుద్ధితో చేపట్టవలసిన సమష్టి బాధ్యత అని గిరిజన సంక్షేమ శాఖ నమ్ముతున్నది. అదే విధంగా ప్రభుత్వ, ప్రభుత్వేతర భాగస్వామ్యానికి కూడా గిరిజన సంక్షేమ శాఖ తగిన అవకాశాన్ని కలిగిస్తున్నది.

## 1.5 గిరిజన సంక్షేమ శాఖ విధులు :

పైన వివరించబడిన విధివిధాన పరిధికి లోబడి గిరిజన సంక్షేమశాఖ నిర్వర్తించవలసిన విధులను రాజ్యాంగ సంబంధమైన విధులు, అభివృద్ధి సంబంధమైన విధులు సమన్వయానికి సంబంధించిన విధులు అని విభజించవచ్చు.

**(అ) రాజ్యాంగ సంబంధమైన విధులు :** రాజ్యాంగంలోని అయిదవ షెడ్యూలులో పొందుపర్చబడిన ఉద్దేశాలకు అనుగుణంగా ఈ దిగువ చూపబడిన విధులను గిరిజన సంక్షేమ శాఖ నిర్వహిస్తున్నది.

(1) రాష్ట్రంలోని షెడ్యూల్డు ప్రాంతాలకు వర్తింపచేయవలసిన చట్టం గురించిన విధాన రూపకల్పనలో ప్రభుత్వానికి సహకరించడం.

(2) ఏడాదికి కనీసం రెండుసార్లు తక్కువ కాకుండా ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలిని సమావేశపరచడం.

(3) రాష్ట్రంలోని షెడ్యూల్డు ప్రాంతాల్లో వివిధ రాజ్యాంగ పరిరక్షణలను, ముఖ్యంగా భూ బదలాయింపుకు సంబంధించిన రెగ్యులేషన్లను పటిష్టంగా అమలు చేయడం.

(4) రాష్ట్రంలోని షెడ్యూల్డు తెగలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్లను, షెడ్యూల్డు ప్రాంతాల్లోని షెడ్యూల్డు తెగలకు ప్రత్యేక రిజర్వేషన్లను అమలు పర్చడం, తక్కిన శాఖలు కూడా అమలు పరచేలా చూడడం.

(5) రాష్ట్రంలోని షెడ్యూల్డు ప్రాంతాల పరిపాలనపై వార్షిక నివేదిక ముసాయిదాను రూపొందించడం, సమర్పించడం.

(6) షెడ్యూల్డు తెగల అభ్యర్థుల సాంఘిక హోదా విచారణలో, కుల విచారణలో ప్రభుత్వానికి సహకరించడం, తప్పుడు ధృవపత్రాలను ఏరివెయ్యడం.

(7) ఐటిడిఏల ద్వారా రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో సింగిల్ లైన్ పాలనా విధానాన్ని అమలు చెయ్యడం.

**(ఆ) అభివృద్ధికి సంబంధించిన విధులు.**

(1) దారిద్ర్యరేఖకు దిగున వున్న షెడ్యూల్డు తెగల కుటుంబాల పిల్లలకు వసతిగృహాలు, ఆశ్రమ పాఠశాలలో వసతి కల్పించటం మరియు ఉపకార వేతనాల మంజూరు ద్వారా విద్యాభివృద్ధికి అవసరమైన తోడ్పాటును అందించడం.

(2) దారిద్ర్యరేఖకు దిగువున వున్న షెడ్యూల్డు తెగల కుటుంబాల పిల్లలకు గురుకుల పాఠశాలలు, కళాశాలలు మరియు ప్రతిభా విద్యాలయాల ద్వారా గుణాత్మక విద్య నందించడం.

(3) దారిద్ర్యరేఖకు దిగువున వున్న షెడ్యూల్డు తెగల కుటుంబాలు వివిధ ఆదాయ కల్పన పథకాలు చేపట్టడానికి వీలుగా ఆర్థిక సహకారం అందించడం, తద్వారా షెడ్యూల్డు తెగలలో దారిద్ర్యాన్ని పారద్రోలడం.

(4) షెడ్యూల్డు తెగల కుటుంబాల వ్యవసాయం, పశుగణాభివృద్ధి, చిన్నతరహా నీటిపారుదల వంటి ఆర్థిక కార్యక్రమాలు చేపట్టడానికి అనువైన మౌలిక సదుపాయాలు కల్పించడం.

(5) గిరిజన ప్రాంతాలలో రహదారుల నిర్మాణం. త్రాగునీటి సదుపాయం, విద్యా సంస్థల నిర్వహణ కార్యక్రమాలు వంటి మౌలిక సదుపాయాలను అభివృద్ధి పరచటం.

(6) అడవి మీద ఆధారపడ్డ షెడ్యూల్డు తెగల కుటుంబాల నుండి సముచితమైన ధర చెల్లించి చిన్నతరహా అటవీ ఫలసాయం సేకరించటం.

(7) రాష్ట్రంలోని మారుమూల, లోతట్టు గిరిజన ప్రాంతాలలో నిత్యావసర వస్తువుల పంపిణీ చేపట్టడం.

(8) గిరిజన సాంస్కృతిక పరిశోధనా మరియు శిక్షణా సంస్థ ద్వారా గిరిజన సంస్కృతిని అధ్యయనం చెయ్యడం, రక్షించడం, భద్రపరచడం మరియు గిరిజన సంస్కృతికి సంబంధించిన సమాచారాన్ని వ్యాప్తి చెయ్యడం.

(9) షెడ్యూల్డు ప్రాంతాల్లోని జల వనరులు, మరియు ఖనిజ వనరుల వంటి సహజ వనరులను అందుబాటులోకి తెచ్చుకుంటూ, మినీజల విద్యుత్ పథకాలు, ఇతర విద్యుత్ సంబంధిత పథకాలను అమలు చేయడం, అలాగే ఖనిజాల తవ్వకాన్ని చేపట్టడం. ఈ పథకాలను గిరిజన బృందాలు / గిరిజన సహకార సంఘాల ద్వారా చేపట్టి తద్వారా వారి ఆర్థికాభివృద్ధికి వీలు కల్పించటం.

(10) రాష్ట్రంలోని షెడ్యూల్డు తెగల అభివృద్ధికి భారత ప్రభుత్వం చేపట్టిన, మరియు సహకరిస్తున్న వివిధ అభివృద్ధి పథకాలను అమలు పరచటం.

**(ఇ) నోడల్ శాఖ :** రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖలతో సమన్వయం ద్వారా గిరిజన ఉపప్రణాళిక రూపొందేటట్టు మరియు అమలు జరిగేటట్టు చూడటం. గిరిజన సంక్షేమ శాఖ గిరిజన ఉపప్రణాళికకు సంబంధించి నోడల్‌శాఖగా వ్యవహరిస్తుంది. ఉపప్రణాళికకు సంబంధించి అన్ని శాఖల కేటాయింపులు మరియు ఖర్చులను సమీక్షించడం కోసం ఏర్పాటైన నోడల్ ఏజెన్సీని 2 నెలలకొకసారి సమావేశపరిచే బాధ్యత గిరిజన సంక్షేమశాఖది.

## 1.6. సంస్థాగత నిర్మాణం

**(అ) రాష్ట్ర స్థాయి :** గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖామాత్యుల నేతృత్వంలో, మరియు మార్గదర్శకత్వంలో పనిచేస్తుంది. గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రభుత్వ విధి విధానాలను, కార్యక్రమాలను రూపొందించటంలో, అమలు పరచటంలో, సమీక్షించడంలో ప్రభుత్వానికి సహకరిస్తారు.

(ఆ) గిరిజన సంక్షేమ శాఖకు ముగ్గురు శాఖాధిపతులు ఉంటారు. వారు (1) గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ / కమీషనర్ హైదరాబాద్, (2) గిరిజన గురుకుల విద్యాలయాల కార్యదర్శి, (3) ఇంజనీర్-ఇన్-ఛీఫ్ (గిరిజన సంక్షేమం) హైదరాబాద్. గిరిజన సంక్షేమ శాఖకు 3 పి.ఎస్.యు.లు ఉన్నాయి. అవి : (i) మేనేజింగ్ డైరెక్టర్, గిరిజన సహకార సంస్థ, (ii) మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు తెగల ఆర్థిక సహకార సంస్థ (ట్రైకార్) మరియు ఎపిట్రైబల్ పవర్ కంపెనీ (ట్రిప్‌కో). ఇవి కాక ఒక గ్రాంట్ ఇన్ ఎయిడ్ సంస్థ, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (గురుకులం) కార్యదర్శి ఆధ్వర్యంలో కూడా ఉంది. కాగా కమీషనర్, గిరిజన సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ పవర్ కంపెనీ (ట్రిప్‌కో)కు పదవిరీత్యా మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తారు.

**(ఇ) ప్రాంతీయస్థాయి :** ఇంజనీరింగ్ శాఖ యొక్క సూపరింటెండింగ్ ఇంజనీరు ఆధ్వర్యంలో నడిచే ఒక సర్కిల్ కార్యాలయం మరియు గిరిజన సహకార సంస్థ యొక్క హైదరాబాద్‌లోని ప్రాంతీయ కార్యాలయం, గిరిజన సంక్షేమ శాఖ ప్రాంతీయ కార్యాలయాలుగా పనిచేస్తున్నాయి. చెంచుతెగ వారికి శ్రీశైలంలో పనిచేస్తున్న ఐటిడిఎ మూడు జిల్లాల్లోని చెంచు వారికి సేవలు అందిస్తున్నది. అదే విధంగా నెల్లూరులో యానాదుల కొరకు ఏర్పరచిన ఐటిడిఎ నాలుగు జిల్లాల్లోని యానాదుల కొరకు పనిచేస్తున్నది. హైదరాబాదులో మైదానప్రాంత గిరిజన తెగల కోసం ఐటిడిఏ పనిచేస్తున్నది. గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ / డైరెక్టర్ ఈ మూడు ఐటిడిఏలకు ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.

**(ఈ) జిల్లా స్థాయి :** 5 ఐటిడిఎ జిల్లాలు అనగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి, మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గిరిజన సంక్షేమ శాఖకు జిల్లా స్థాయి ముఖ్య అధికారిగా మరియు బడ్జెట్ ఉపనియంత్రణ గణాధికారిగా పనిచేస్తారు. వివిధ కార్యక్రమాల అమలులో ఆయనకు తోడ్పాటు నందించే వివిధ అధికారుల్లో సహాయ ప్రాజెక్టు అధికారి, గిరిజన సంక్షేమం, కార్యనిర్వహణ అధికారి, గిరిజన సంక్షేమం జిసిసి యొక్క సంబంధిత డివిజనల్ మేనేజరు మరియు గిరిజన సంక్షేమ ప్రత్యేక డిప్యూటి కలెక్టర్ కూడా ఉంటారు. ఐటిడిఎలు లేని జిల్లాలోని జిల్లాకు ఒకరు చొప్పున మొత్తం (8) మంది జిల్లా గిరిజన సంక్షేమ అధికారులు పనిచేస్తున్నారు. వారు ఆయా జిల్లా కలెక్టర్ల యొక్క ప్రత్యక్ష నియంత్రణలో పని చేస్తున్నారు.

**(ఉ) జిల్లాకు దిగువ స్థాయి :** జిల్లాకు దిగువ స్థాయిలో అంటే డివిజనల్ లేదా పూర్వపు తాలూకా స్థాయిలో (35) సహాయ గిరిజన సంక్షేమ అధికారులు (26) గిరిజన సంక్షేమ ఉపకార్యనిర్వహణ ఇంజనీర్లు (25) గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సంఘాల మేనేజర్లు, సంబంధిత గిరిజన సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రాజెక్టు అధికారులకు / జిల్లా గిరిజన సంక్షేమాధికారులకు సహకరిస్తారు.

**(ఊ) సంస్థాగతస్థాయి :** (183) గిరిజన సంక్షేమ వసతి గృహాలలో, వసతి గృహ సంక్షేమాధికారి గ్రేడ్- I / II సంస్థకు అధిపతిగా వ్యవహరిస్తారు. (345) గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విషయంలో ప్రధానోపాధ్యాయుడు

పాఠశాల అధిపతిగా వ్యవహరిస్తారు. అతనికి హాస్టలు వ్యవహారాల విషయంలో ఒక డిప్యూటీ వార్డెన్ సహకరిస్తారు. (129) పోస్టు మెట్రిక్ హాస్టళ్లకు సంబంధించి వసతి గృహ సంక్షేమాధికారి లేదా, గౌరవ డైరెక్టరు సంస్థ అధిపతిగా పనిచేస్తారు. (136) గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల విషయంలో ప్రిన్సిపాళ్ళు ఆయా సంస్థల అధిపతులుగా ఉంటారు. జి.సి.సి. నిర్వహిస్తున్న (921) డి.ఆర్.డిపోలు ఆయా సేల్స్‌మేన్‌ల మరియు స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో పనిచేస్తుంటాయి. వీరు కాక సహాయ ఇంజనీర్లు / సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లు జిసిసికి చెందిన క్రెడిట్ కం ప్రొక్యూర్‌మెంటు అసిస్టెంట్ మొదలగు వారు కూడా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారు.

## 1.7. గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య పథకాలు, కార్యక్రమాలు

### 1. నిర్దేశము మరియు పరిపాలన : (2225-02-001-యస్‌హెచ్-01)

**(అ) ప్రధాన కార్యాలయం :** గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయం గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ ఆధ్వర్యంలో పనిచేస్తుంది. వారికి అదనపు సంచాలకులు, సంయుక్త సంచాలకులు, ఉపసంచాలకులు, సహాయ సంచాలకులు, అకౌంట్సు అధికారి మరియు ఇతర అధికారులు సహకరిస్తారు. గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ శాఖ బడ్జెట్ ముఖ్య నియంత్రణాధికారి. వారు వార్షిక కార్యాచరణ ప్రణాళికలను ఆమోదించి జిల్లా స్థాయి కార్యాలయాలకు నిధులు విడుదల చేస్తారు. కార్యక్రమం అమలును పర్యవేక్షించడంతో పాటు క్రమపద్ధతి ప్రకారం ప్రగతిని సమీక్షిస్తారు. ప్రధాన కార్యాలయంలోని అదనపు సంచాలకులు సమాచార హక్కు చట్టం కింద నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారు. ప్రధాన కార్యాలయంలోని సంయుక్త సంచాలకులు పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులుగా వ్యవహరిస్తారు. ప్రధాన కార్యాలయానికి చెందిన అధికారులు వివిధ జిల్లా కార్యాలయాలకు, ఐటిడిఎలకు లైజన్ అధికారులుగా పనిచేస్తూ తరచూ ఆయా ప్రాంతాలను సందర్శించి నిర్వహించబడుతున్న కార్యక్రమాలు తనిఖీ చేస్తుంటారు. ప్రధాన కార్యాలయం యొక్క అంతర్గత ఆడిట్ విభాగం, జిల్లా స్థాయి మరియు క్షేత్ర స్థాయి కార్యాలయాల ఆడిట్ చేపడుతున్నది.

**(ఆ) గిరిజన సాంస్కృతిక మరియు శిక్షణా సంస్థ :** గిరిజన సంస్కృతికి, అభివృద్ధికి సంబంధించిన వివిధ అధ్యయనాలను చేపట్టడానికి అధికారులకు, అనధికారులకు గిరిజనాభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలలో శిక్షణ ఇవ్వడానికి, గిరిజన సాంస్కృతిక మరియు శిక్షణ సంస్థ 1963లో స్థాపించబడింది. ఈ సంస్థ మానవ శాస్త్ర పద్ధతులకు అనుగుణంగా, తప్పుడు కులధృవీకరణ పత్రాలకు సంబంధించిన విచారణను చేపడుతున్నది. వివిధ రాజ్యాంగ పరిరక్షణలు ముఖ్యంగా భూబదలాయింపు నిషేధ రెగ్యులేషన్ వంటి రక్షణ రెగ్యులేషన్‌లకు సంబంధించిన విధాన రూపకల్పనలో, అమలును సమీక్షించటంలో, ఈ సంస్థ గిరిజన సంక్షేమ శాఖకు సహకరిస్తున్నది. ఈ సంస్థ ఇంతవరకు (693) మానవ శాస్త్ర అధ్యయనాలను, వివిధ డాక్యుమెంటేషను ప్రాజెక్టులను పూర్తి చేసింది.

ఈ పథకం కింద 2016-17 సం॥లో రు. 7.79 కోట్లు కేటాయించనైనది.

### 2. జిల్లా కార్యాలయాలు (2225-02-001-యస్‌హెచ్-03)

జిల్లా కార్యాలయాల పద్దు క్రిందకు (9) ఐటిడిఎలు, (5) ఉప సంచాలకుల కార్యాలయాలు, (8) జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయాలు, (35) సహాయ గిరిజన సంక్షేమ కార్యాలయాలు వస్తాయి. ఇంతేకాక షెడ్యూల్డ్ ప్రాంతాల్లో రక్షణ రెగ్యులేషన్లను అమలు పరచటానికి (5) గిరిజన సంక్షేమ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను కూడా

ప్రభుత్వం మంజూరు చేసింది. వారు అమలుపరిచే రెగ్యులేషన్‌లలో ప్రధానంగా 1959లో విధించబడి 1970, 1971 మరియు 1978లో సవరించబడిన షెడ్యూల్డ్ ప్రాంతాల భూ బదలాయింపు రెగ్యులేషన్లు ఉన్నాయి.

ఈ పథకం కింద 2016-17 సం॥లో రు. 19.84 కోట్లు కేటాయించనైనది.

**3. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ప్రధాన కార్యాలయం మరియు ఇతర కార్యాలయాలు (2225-02 ఎంహెచ్-001-ఎస్‌హెచ్-04 మరియు ఎస్‌హెచ్-05)**

గిరిజన ప్రాంతాల్లో వివిధ రహదారుల నిర్మాణం, మంచినీటి సరఫరా పథకాలు, విద్యా సంస్థల భవన నిర్మాణం మరియు ఎప్పటికప్పుడు ప్రభుత్వం అప్పగించే ఇతర నిర్మాణ బాధ్యతలను నిర్వహించడానికి గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం 1984లో ఏర్పాటయ్యింది. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ రాష్ట్ర స్థాయిలో ఇంజనీరు-ఇన్-ఛీఫ్ మరియు ఒక క్వాలిటీ కంట్రోల్ డివిజన్ పని చేస్తున్నాయి. ప్రాంతీయ స్థాయిలో (1) సర్కిల్ కార్యాలయం సూపరింటెండింగ్ ఇంజనీరుతో, జిల్లా స్థాయిలో (7) కార్యనిర్వహణ ఇంజనీరు కార్యాలయాలు పని చేస్తున్నాయి. కార్యనిర్వహణ ఇంజనీర్ల దిగువన ఉప కార్య నిర్వహణ ఇంజనీర్లు, సెక్షన్ అధికారులు పనిచేస్తున్నారు. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ వివిధ ఇంజనీరింగ్ పనులను ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 30 తేది : 17-2-1994, ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 90 తేది : 21-8-1998 మరియు ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 65 తేది : 3-7-1999 ప్రకారం చేపడుతున్నది.

ఇందుకు గాను 2016-17 సంవత్సరానికి గాను రు. 19.34 కోట్లు కేటాయించనైనది.

## విద్యా కార్యక్రమాలు

**4. విద్యాసంస్థలు (2225-02-ఎమ్‌హెచ్-277-ఎస్‌హెచ్-05)**

(i) గిరిజన సంక్షేమ శాఖ కార్యక్రమాల్లో పలు విద్యా సంస్థల నిర్వహణ అత్యంత ప్రధాన కార్యక్రమం. ఈ పథకానికి సంబంధించిన ముఖ్యాంశాలను ఈ కింద స్థూలంగా వివరించడమైనది. 2016-17 సం॥లో ఈ పథకం కింద ప్రణాళిక పద్దు కింద రూ.159.39 కోట్లు, ప్రణాళికేతర పద్దు కింద రూ. 356.94 కోట్లు, మొత్తం రూ.516.33 కోట్లు కేటాయించనైనది.

**అ. వసతి గృహాలు :** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో (183) వసతి గృహాలు (బాలురకు 132, బాలికలకు 51) ఉన్నాయి. (21,285) మంది విద్యార్థులు ఉంటున్నారు. వారికి ఉచిత నివాస, భోజన సదుపాయం కల్పిస్తోంది. విద్యా సంస్థలకు మరియు విద్యార్థులకు అవసరమైన ఇతర సామగ్రిని ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 75 సాంఘిక సంక్షేమ (గి.సం. బడ్జెట్ 1) శాఖ తేది : 19-07-1999 ప్రకారం అందజేస్తున్నారు.

**ఆ. ఆశ్రమ పాఠశాలలు :** గిరిజనులు అధికంగా గల ప్రాంతాల్లో (345) ఆశ్రమ పాఠశాలలు (బాలురకు 189, బాలికలకు 129, కో-ఎడ్యుకేషన్-27) పని చేస్తున్నాయి. ఈ ఆశ్రమ పాఠశాలలు (80,059) మంది పిల్లలకు ఒకేచోటనే విద్య, వసతి సదుపాయాలు కల్పిస్తున్నాయి.

**ఇ. పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలు :** గిరిజన కళాశాల విద్యార్థులకు ఉచిత వసతి మరియు ఉచిత కరెంటు, నీటి ఖర్చు భరిస్తూ గిరిజన సంక్షేమ శాఖ (151) వసతి గృహాలను నిర్వహిస్తున్నది. ఇక్కడ నివసిస్తున్న (20,123)

మంది విద్యార్థులకు వసతి సౌకర్యంతో పాటు, అనుబంధ వసతి గృహాలకిచ్చే రేట్ల మేరకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు అందుతున్నాయి. ఈ వసతి గృహాలను కూడా ప్రీమెట్రిక్ వసతి గృహాలుగా నిర్వహించడానికి అవసరమైన సిబ్బందిని, సదుపాయాల్ని కలిగించడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి.

**ఉ. గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలు :** గతంలో గిరిజన విద్యావికాస కేంద్రాలుగా వ్యవహరింపబడిన ప్రస్తుతం గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలుగా పిలువబడుతున్న (1,815) పాఠశాలలు గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్నాయి. ఇందులో (33,525) మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.

(ii) 2015-16లో ఈ విద్యాలయాలన్నిటిలోనూ (1,54,982) మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 39, సాంఘిక సంక్షేమం (విద్య.2) తేది : 7-12-2012 ప్రకారం ఈ విద్యాలయాల్లో చదువుతున్న బోర్డర్లకు మెస్ ఛార్జీలు పెంచడం జరిగింది. 3 నుంచి 7వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు నెలకు రూ. 475/- నుంచి రూ.750/-కి, 8 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు నెలకు రూ. 535/- నుంచి రూ.850/-కి పెంచడం జరిగింది. బోర్డర్లందరికీ ప్రతి ఏటా 4 జతల దుస్తులు అందించటం జరుగుతున్నది. 2015 మార్చిలో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు 91.52 శాతం ఉత్తీర్ణతను సాధించారు.

(iii) గిరిజన సంక్షేమ విద్యాలయాల్లో ఆన్‌లైన్ కార్యక్రమాలు ఈ దిగువ చూపిన విధంగా అమలు జరుగుతున్నాయి.

అ) కార్యక్రమాల అమలులో చివరిస్థాయి దాకా డిజిటైజేషన్ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ ఇ-హాస్టల్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నది. తద్వారా గిరిజన సంక్షేమ విద్యాలయాలను ఆన్‌లైన్ ద్వారా సమీక్షిస్తున్నది. విద్యాలయాల్లోని పిల్లల హాజరును ఆండ్రాయిడ్ మొబైళ్ల ద్వారా లేదా సమీపంలో గల నెట్ సెంటర్ల ద్వారా ప్రతిరోజు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేయటం జరుగుతుంది. ఆ విధంగా నమోదు కాబడ్డ హాజరును బట్టి ప్రతినెలా మెస్ బిల్లులు ఆన్‌లైన్ ద్వారానే మంజూరవుతున్నవి. విద్యార్థులకు అందచేయవలసిన నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ప్లేట్లు, గ్లాసులు, ట్రంకు పెట్టెలు, దుస్తులు, దుప్పట్లు, కాస్మొటిక్ సామాగ్రి వగైరా ఎప్పటికప్పుడు పంపిణీ జరుగుతున్నది లేనిదీ కూడా ఆన్‌లైన్ ద్వారా సమీక్షించడం జరుగుతున్నది. అదే విధంగా ఈ విద్యాలయాలను అధికారులు సందర్శించినప్పుడు వారి సందర్శన నివేదికలను కూడా ఆన్‌లైన్ ద్వారా నివేదించటం జరుగుతున్నది. వీటితో పాటు పిల్లలకు చేపట్టే విద్యపరీక్షలు, వారి ఆరోగ్య స్థితిగతులు, వారు విద్యాపరంగా సాగిస్తున్న ప్రగతి కూడా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ద్వారా పరిశీలించటం జరుగుతున్నది.

ఆ) రానున్న రోజుల్లో గిరిజన సంక్షేమ వసతి గృహాలన్నింటిలోనూ బయోమెట్రిక్ పరికరాలను నెలకొల్పడం ద్వారా వారి హాజరును ఎప్పటికప్పుడు పరిశీలించడానికి తద్వారా విద్యార్థుల హాజరు నమోదులో కానీ, బిల్లుల చెల్లింపులో కానీ ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవటం జరుగుతుంది.

(iv) **గుణాత్మకవిద్యకై చేపట్టిన చర్యలు :** గిరిజన విద్యార్థులకు పాఠశాల విద్యను అందుబాటులోకి తీసుకురావడం కోసమే గిరిజన సంక్షేమ శాఖ హాస్టళ్ళను, ఆశ్రమ పాఠశాలలను ప్రారంభించినప్పటికీ, అక్కడితో ఆపకుండా విద్యార్థులకు మెరుగైన, గుణాత్మకమైన విద్యను అందించడం కోసం కూడా గిరిజన సంక్షేమ శాఖ కట్టుబడి ఉన్నది. ఈ దిశగా ఈ కింది చర్యలు చేపట్టనైనది.

**అ) కనీస విద్యాకార్యక్రమం :** ఒక పాఠశాలను ఏడాదికి కనీసం (220) పని దినాల పాటు రోజుకు ఐదున్నర గంటల బోధనతో పాటు, బోధనకు ముందు, వెనుక, విద్యార్థులకు పర్యవేక్షణ పఠనం, స్వీయ పఠనం చేపట్టే విధంగా చూడటం ఒక పాఠశాల కనీస విద్యాకార్యక్రమం. ఇందుకు గాను పాఠశాల వార్షిక సిలబస్ ప్రణాళికను రూపొందించి షెడ్యూలు ప్రకారం సిలబస్‌ను పూర్తి చేయడం జరుగుతుంది. ఏడాదిలో (4) ఫార్మేటివ్ పరీక్షలు జులై, ఆగష్టు, నవంబరు, ఫిబ్రవరిలలో జరుగుతాయి. రెండు సమ్మేటివ్ పరీక్షలు అక్టోబరు, జనవరిలలో జరుగుతాయి. ఏడాది చివర 9వ తరగతి వరకు అన్ని తరగతులకి ఒక వార్షిక పరీక్ష ఉంటుంది. 10వ తరగతికి రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పబ్లిక్ పరీక్ష ఉంటుంది. ప్రతి పరీక్షా నిర్వహణ పూర్తి కాగానే విద్యార్థుల మార్కుల, రాంకుల జాబితాలు రూపొందించబడతాయి. తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక రెమిడియల్ శిక్షణ ఏర్పాటు చేయడం జరుగుతుంది. 10వ తరగతి విద్యార్థులకు జనవరి నుంచి సిలబస్ పునశ్చరణ ఉంటుంది. విద్యార్థుల ప్రగతి నివేదికను తల్లిదండ్రులకు పంపించడంతో పాటు ఆ వివరాలు ఆన్‌లైన్ ద్వారా కూడా నమోదు కాబడతాయి.

**ఆ) తనిఖీలు :** ప్రతి పాఠశాల ఏడాదికి కనీసం ఒక్కసారైనా విద్యావిషయకంగా పూర్తిగా తనిఖీ చేయబడుతుంది. ఇందుకు గాను విషయ నిపుణుల బృందం పాఠశాలను సందర్శించి తరగతి గదిలో బోధనను, ఉపాధ్యాయుడి సంసిద్ధతను, విద్యార్థి ప్రగతిని పరిశీలిస్తుంది. పరిశీలనానంతరం తనిఖీ బృందం ఒక సమగ్ర నివేదికను అందచేస్తుంది. ఆ నివేదిక పైన తీసుకున్న చర్యను ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతుంది.

**ఇ) స్కూల్ కాంప్లెక్ సమీక్ష :** ఒకే ప్రాంతంలో ఉన్నటువంటి కొన్ని పాఠశాలలను కలిపి ఒక పాఠశాల సముదాయంగా గుర్తించడం జరిగింది. ఆ సముదాయంలో కేంద్రంలో ఉన్నటువంటి ఉన్నత పాఠశాల తన పాఠశాల సముదాయంలోని పాఠశాలల పనితీరును సమీక్షించి వాటికి మార్గనిర్దేశనం చేస్తుంది. ఇందుకు గాను కేంద్ర పాఠశాల స్థాయిలో ప్రతి నెలా పాఠశాల సముదాయ సమీక్షా సమావేశం జరుగుతుంది.

**ఈ) పి.యం.ఆర్.సి. మరియు ఎస్.ఎం.ఆర్.సి. :** ఐటిడిఏ స్థాయిలో ప్రాజెక్టు మానిటరింగ్ మరియు వనరుల కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఐటిడిఏ పరిధిలోని విద్యాసంస్థలు, విద్యాధికారుల పనితీరును సమీక్షించడంలో ఈ వనరుల కేంద్రం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి సహకరిస్తుంది. ఇటువంటి వనరుల కేంద్రాన్ని ఐటిడిఏ, నెల్లూరులో, మైదాన ప్రాంత ఐటిడిలో మరియు ఐటిడిఏ, చింతూరులో కూడా నెలకొల్పడం జరుగుతుంది. ఈ పియంఆర్‌సిలకు దిశా నిర్దేశం చేయడానికి గిరిజన సంక్షేమ శాఖ సంచాలకుల కార్యాలయంలో ఒక రాష్ట్ర స్థాయి మానిటరింగ్ మరియు వనరుల కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉంది.

**ఉ) ఉపాధ్యాయులకు నిరంతర శిక్షణ :** వివిధ ప్రభుత్వేతర సంస్థలతోను, జాతీయ అంతర్జాతీయ సంస్థలతోను భాగస్వామ్యంతో ఉపాధ్యాయులకు నిరంతర శిక్షణ, సామర్థ్య నిర్మాణం కోసం ప్రయత్నాలు చేపట్టబడుతున్నాయి. కరాడిపత్ మరియు హైదరాబాదులోని సెంటర్ ఫర్ డవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ వారి సహకారంతో ఇప్పటికే శిక్షణా కార్యక్రమాలు మొదలయ్యాయి. యునిసెఫ్ వారి భాగస్వామ్యంతో పాడేరులో కూడా ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

**ఊ) విద్యాలయాల గ్రేడింగ్ :** ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల హాజరు, విద్యార్థులకు అందవలసిన వివిధ సామాగ్రి సకాలంలో పంపిణీ, విద్యార్థుల విద్యా ప్రగతి ఆధారం చేసుకొని విద్యాలయాల పనితీరును నెలవారీ

ఆన్‌లైన్ ద్వారా మదింపు చేయడం జరుగుతున్నది. అలాగే సిబ్బంది పనితీరును కూడా మదింపు చేసి గ్రేడింగ్ చేయటం కూడా చేపట్టబడనున్నది.

**ఎ) ప్రత్యామ్నాయ నిర్వహణ :** విద్యాలయాల్లోని కొన్ని కార్యక్రమాలను ఉదాహరణకు విద్యాసంస్థల్లో మంచినీటి సరఫరా మరియు పారిశుద్ధ్య నిర్వహణ, వంటలు వండే ఏర్పాటు మరియు వడ్డించడం వంటి కార్యక్రమాలను బయటి సంస్థలకు అప్పగించే ప్రత్యామ్నాయ నిర్వహణ కూడా పరిశీలనలో ఉంది. తద్వారా ఆ సేవలను మరింత సమర్ధవంతంగా, మరింత మెరుగ్గా నిర్వహించవచ్చుననే ఆలోచన ఉన్నది. ఇందుకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు రూపకల్పలో ఉన్నాయి.

**5. ట్యూషన్ ఫీ & పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు (2225-02-ఎమ్‌హెచ్-277-జిహెచ్-11-ఎస్‌హెచ్-07-ఎస్‌హెచ్-08)**

పోస్ట్ మెట్రిక్యులేషన్ లేదా పోస్ట్ సెకండరీ కోర్సులు అభ్యసిస్తున్న గిరిజన విద్యార్థులు తమ చదువును కొన సాగించే నిమిత్తం ఉపకార వేతనాలు అందజేయడం ఈ పథకం లక్ష్యం.

అ) ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 72, సాంఘిక సంక్షేమ (విద్య-II) శాఖ తేది : 18-10-2014 ప్రకారం గిరిజన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందచేస్తున్నారు. ఉపకారవేతనాలు పొందే విద్యార్థుల దరఖాస్తు మంజూరు, ఉపకార వేతనాల పంపిణీ మొత్తం ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 143 సాంఘిక సంక్షేమశాఖ (విద్య-II) శాఖ, తేది : 15-7-2008 ప్రకారం ఆన్‌లైన్ ద్వారా చేపట్టడం జరుగుతుంది.

2015-16లో (52,111) మంది విద్యార్థులకు రు. 60.91 కోట్ల మేరకు ఉపకార వేతనాలు పాత బకాయిలతో సహా మంజూరు కాబడ్డాయి.

**అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి :** విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న గిరిజన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించటానికి తగిన మార్గ నిర్దేశకాలను ప్రభుత్వం ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 36 మరియు 1, గిరిజన సంక్షేమం (విద్య.2) తేది : 4.6.2013 మరియు 17.1.2015 ప్రకారం విడుదల చేసింది. 2015-16లో (13) మంది గిరిజన విద్యార్థులు ఇ-పాస్ వెబ్‌సైట్‌లో రిజిష్టరు కాగా ఇంతదాకా (6) మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. తక్కిన దరఖాస్తులు కూడా పరిశీలనలో ఉన్నాయి. మరింత మంది విద్యార్థులు ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లటానికి ప్రోత్సహించే విధంగా విస్తృత ప్రచారం చేపట్టబడుతున్నది.

2016-17లో రాష్ట్ర ప్రణాళిక కింద మెయింటినెన్సు ఫీజు చెల్లింపుకు గాను రూ.35.00 కోట్లు, ట్యూషన్ ఫీజు చెల్లింపుకు గాను రూ. 35.00 కోట్లు కేటాయించడం జరిగింది. (66,000) మంది విద్యార్థులు లబ్ధిపొందగలరని అంచనా. కేంద్రప్రభుత్వం నుండి అందనున్న సహాయానికి ఇది అదనం.

**6. ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు (2225-02-ఎమ్‌హెచ్-277-జిహెచ్-11-ఎస్‌హెచ్-10)**

ఈ పద్దు కింద ప్రతిభ గల గిరిజన విద్యార్థులను గుర్తించి వారికి పేరెన్నికగన్న ప్రైవేట్ విద్యా సంస్థల్లో ప్రవేశం కల్పించడం ద్వారా మెరుగైన విద్యను అందజేస్తున్నారు.

**అందుకు సంబంధించిన వివిధ అంశాలు :**

**అ) ఉత్తమ పాఠశాలలు :** ఐటిడిఏ జిల్లాల్లో ఐటిడిఏ ప్రాజెక్టు అధికార్ల అధ్యక్షతన, ఐటిడిఏలు లేని జిల్లాల్లో సంబంధిత జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన గల జిల్లా స్థాయి ఎంపిక కమిటీలు చురుకైన గిరిజన విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఉత్తమ పాఠశాలల్లో ప్రవేశం కల్పిస్తున్నారు. ఈ పథకం అమలుకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 49, సాంఘిక సంక్షేమం (గి.సం. విద్య -I) శాఖ, తేది : 20-6-2013) ద్వారా ప్రభుత్వం సవరించిన ఆదేశాలు జారీ చేసింది. 2015-16 సంవత్సరానికి గాను (3,891) మంది గిరిజన విద్యార్థులు (62) ఉత్తమ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్నారు. తదుపరి ప్రభుత్వం 2015-16లో ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 16, గిరిజన సంక్షేమం (విద్య.1) తేది : 30.1.2016 ద్వారా ఈ పాఠశాలలకు అదనంగా (4,149) మంది విద్యార్థులను పంపడానికి అనుమతించింది. తద్వారా ఉత్తమ పాఠశాలల్లో చదువుకునే అవకాశం (8,298) మంది విద్యార్థులకు లభిస్తున్నది. వీరిలో (540) మంది గురుకులం నడుపుతున్న ప్రతిభా పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తారు. ఈ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇచ్చే ఉపకార వేతనాలను కూడా పెంచడం జరిగింది. పెరిగిన రేట్ల ప్రకారం 3 నుంచి 7వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఏడాదికి రూ. 18,000 చొప్పున, 8 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఏడాదికి రూ.26,000 చొప్పున ఉపకార వేతనం మంజూరు చేయడం జరుగుతుంది.

**ఆ) హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ :** హైదరాబాద్‌లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన బేగంపేట, రామంతపూర్ శాఖల్లోనూ గిరిజన విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తూ గిరిజన సంక్షేమ శాఖ ఉత్తర్వులు (నెంబరు 421, విద్య (సాం.సం.) శాఖ, తేది : 25-02-1966) జారీ చేసింది. ప్రభుత్వ మెమో నెం. 11345/గి.సం./విద్య.1/ 2009-1 తేది : 16-2-2010) ప్రకారం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా స్పాన్సర్ కాబడ్డ విద్యార్థులకు మాత్రమే గిరజన సంక్షేమ శాఖ ఉపకారవేతనాలు మంజూరు చేస్తుంది. 2015-16లో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన (30) మంది గిరిజన విద్యార్థులు వీటిలో కొనసాగుతూ ఉన్నారు. ఇంతేకాక ప్రభుత్వ మెమో నెం. 7158/గి.సం./ విద్య.1/2015, తేది : 27.11.2015 ప్రకారం కడపలో నున్న హైదరాబాదు పబ్లిక్ స్కూల్‌ను కూడా ఈ పథకం కింద గుర్తించడం జరిగింది.

**ఇ) 9, 10 తరగతుల చదువుతున్న గిరిజన విద్యార్థులకు ఎన్‌టిఆర్ విద్యాజ్యోతి పథకం :** ఈ పథకం కింద 9,10 తరగతులు చదువుతున్న గిరిజన విద్యార్థులు హాస్టళ్ళలో ఉన్నవారు, డేస్కాలర్లగా వున్నవారు ఇరువురికి కూడా ఉపకార వేతనాలు మంజూరు అవుతున్నాయి. 2015-16లో ఇంతవరకు (31,336) మంది విద్యార్థులు ఇ-పాస్ కింద రిజిష్టరు కాగా అందులో (30,451) మంది దరఖాస్తులను పరిశీలించి (29,221) మందికి ఉపకార వేతనాలు మంజూరు చేయడం జరిగింది. మిగిలిన విద్యార్థుల దరఖాస్తుల పరిశీలన కూడా వివిధ దశలలో ఉంది.

2015-16లో రాష్ట్ర ప్రణాళిక కింద రూ. 15.00 కోట్లు, కేంద్ర ప్రభుత్వ సహాయం కింద రూ.13.00 కోట్లు కేటాయించడం జరిగింది.

2016-17లో రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక కింద రూ.16.17 కోట్లు, కేంద్ర ప్రభుత్వ సహాయం కింద రూ.100.00 కోట్లు కేటాయించడం జరిగింది.

**7. హాస్టళ్ళను గురుకుల పాఠశాలలుగా మార్చడం (2225-02-ఎంహెచ్-277-11-23-310/312)**

గిరిజన విద్యార్థులందరికీ గుణాత్మక విద్యను అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందుకు గాను హాస్టళ్ళను దశలవారీగా గురుకుల పాఠశాలలుగా మార్చడానికి చర్యలు గైకొంటున్నది. ఈ దిశగా ప్రభుత్వం ప్రభుత్వ ఉత్తర్వులు 17, ఆర్థిక శాఖ (హెచ్.ఆర్.-III) తేది : 5.2.2016 ప్రకారం (8) జిల్లాల్లో (50) గురుకుల పాఠశాలలను మంజూరు చేసింది.

2016-17లో ఈ కార్యక్రమానికి గాను రూ.22.00 కోట్లు కేటాయించడం జరిగింది.

**8. ఎన్.టి.ఆర్. విద్యోన్నతి-గిరిజన విద్యార్థులకు పోటీ పరీక్షలకు గాను శిక్షణ (2225-02-ఎంహెచ్-800-11-ఎస్‌హెచ్-13-310/312)**

పరిపాలనా రంగంలో గిరిజన విద్యార్థులు ఉన్నత స్థానాలు అధిరోహించడానికి వారు సివిల్ సర్వీస్ పోటీ పరీక్షల్లో నెగ్గడం కోసం వారికి ప్రత్యేక శిక్షణ అందించడం కోసం ఎన్.టి.ఆర్. విద్యోన్నతి పథకం ప్రవేశ పెట్టబడింది. యుపిఎస్‌సి ప్రతి ఏటా నిర్వహించే సివిల్ సర్వీస్ పరీక్షల తరహాలో వారికి శిక్షణ ఇప్పించడం కోసం విధి విధానాలను నిర్దేశిస్తూ ప్రభుత్వ ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 10, గిరిజన సంక్షేమం (విద్య), తేది : 3.2.2015 ప్రకారం మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ పథకం కింద మూడు రకాల కార్యక్రమాలు 2015-16 నుండి చేపట్టడం మొదలయింది. 2015-16లో (5) ప్రతిష్ఠాత్మక సంస్థల్లో (92) మంది గిరిజన విద్యార్థులను చేర్పించడం జరిగింది.

2016-17లో మరొక (50) మందికి అదనంగా ఈ పథకాన్ని వర్తింప చేస్తూ అనగా 150 మంది విద్యార్థులకు ఇటువంటి శిక్షణ అందించటం కోసం రూ.3.50 కోట్లు కేటాయించడం జరిగింది.

**9. గిరిజనులకు గురుకుల పాఠశాలలు (2225-02-ఎంహెచ్-277-ఎస్‌హెచ్-12)**

గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు ప్రభుత్వం (136) గురుకుల పాఠశాలలు నిర్వహిస్తున్నది. వీటిలో భారతప్రభుత్వ ఆర్థిక సహాయంతో (4) ఏకలవ్య గురుకుల పాఠశాలలు కూడా పనిచేస్తున్నాయి. వీటిలో (41,147) మంది విద్యను అభ్యసిస్తున్నారు. ఈ విద్యా సంస్థల నిర్వహణ కోసం ప్రభుత్వం 1999లో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సంఘం (గురుకులం) పేరిట ఒక ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేసింది. (124) గురుకుల పాఠశాలల్లో, కళాశాలల్లో, కెజిబివిల్లో గురుకులం మనటివి ద్వారా డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేసింది. గురుకుల విద్యాలయాల నిర్వహణకు ఒక విద్యాప్రణాళికను, తరగతి గది కాలెండర్‌ను, సిలబస్ షెడ్యూల్‌ను కూడా రూపొందించింది.

2015-16 సం॥లో శ్రీకాళహస్తిలో మరియు గొల్లలదొడ్డిలో గల (2) గురుకుల పాఠశాలలను గిరిజన బాలికలకు ఇంటర్ మీడియట్ విద్యను అందుబాటులోకి తీసుకురావడం కోసం జూనియర్ కళాశాలలుగా ఉన్నతీకరించడం జరిగింది.

2016-17లో జీతభత్యాలు, మెస్‌ఛార్జీలు, దుస్తులు, ప్రోత్సాహకాలు, బూట్లు, సాక్స్‌లు, స్కూలు సంచులు, టై, బెల్టు, బాడ్జీ వంటి అదనపు ప్రోత్సాహకాలు, ఇతర ఖర్చులు, తనిఖీలు, అదనపు భవన సముదాయం, ఫర్నీచరు,

మంచి నీరు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, కంప్యూటర్ లాబరొటరీ, జోనల్ స్థాయి, రాష్ట్రస్థాయి సైన్సు ఫెయిర్‌లు, క్రీడోత్సవాలు మొదలగు వాటి నిమిత్తం రూ. 207.88 కోట్లు కేటాయించడం జరిగింది.

## ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు

### 10. ఆర్థికాభివృద్ధి (2225-02-ఎంహెచ్-102-ఎస్‌హెచ్-04)

ఈ పద్దు కింద ప్రతిపాదించబడిన ఆర్థికాభివృద్ధి కార్యక్రమాల్లో ఐటిడిఏల సిబ్బంది మీద వ్యయంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అందించే గ్రాంటులు కూడా వస్తాయి. ఇందులో ఐటిడిఏల్లో ఉన్న కొందరు ఆఫీసు సిబ్బంది మీద ఖర్చు పెట్టే పరిపాలనా వ్యయంతో పాటు, అభివృద్ధి పథకాలు కూడా ఉన్నాయి.

**అ) ఆర్థిక సహాయ పథకాలు :** దారిద్ర్య రేఖకు దిగువున వున్న గిరిజన కుటుంబాలను ఆదుకునేందుకు ఈ పథకం కింద ఆర్థిక సహాయం మంజూరు చేయబడుతుంది. ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను మేనేజింగ్ డైరెక్టరు, ట్రైకార్ వారు ఆమోదిస్తారు. జి.వో.ఎం.ఎస్. నెం. 101, తేది : 31.12.2013 ఆదేశాల మేరకు సబ్సిడీని 60 శాతం మరియు యూనిట్ కాస్ట్‌ను రూ. 1,00,000 వరకు పెంపుదల చేయడం జరిగింది. అంతేకాక ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య. 31, తేది : 1.6.2015 ప్రకారం పిటిజి ఇతర బలహీన గిరిజన తెగలకు ఇచ్చే సబ్సిడీని 60 శాతం నుంచి 90 శాతం వరకు పెంచుతూ రూ.1,00,000 మించకుండా ఈ కార్యక్రమాలను మరింత సమర్ధవంతంగా అమలు చేయటం కోసం సమగ్ర ఉత్తర్వులను జారీ చేయటం జరిగింది. ఈ పథకాలను సిజిజి నిర్వహిస్తున్న ఆన్‌లైన్ బెనిఫిషయరీ మానిటరింగ్ సిస్టమ్ (ఓబిఎంఎంఎస్) ద్వారా నిర్వహించడం జరుగుతున్నది. 2015-16లో (42,037) మంది షెడ్యూల్డు తెగల లబ్ధిదారులు రిజిష్టరు కాగా రూ.27.19 కోట్ల మేరకు సబ్సిడీని (6,781) మంది లబ్ధిదారులకు విడుదల చేయటం జరిగింది.

2016-17లో సిబ్బంది జీతభత్యాల నిమిత్తం రూ.9.16 కోట్లు ప్రణాళికేతర పద్దు కింద, ఆర్థిక సహాయ కార్యక్రమాల నిమిత్తం రూ.43.50 కోట్లు ప్రణాళిక పద్దు కింద కేటాయించడం జరిగింది.

### 11. యువకిరణాలు (2225-02 ఎమ్‌హెచ్-102-జిహెచ్-11-ఎస్‌హెచ్-17-310-312)

యువకిరణాల్లో భాగంగా గిరిజన యువతకు శిక్షణ అందించి తగు ఉపాధి కల్పించే నిమిత్తం ప్రభుత్వం ప్రభుత్వ ఉత్తర్వులు నెం. 63, పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధిశాఖ (1) తేది : 13-3-2012 ప్రకారం ట్రైబల్ స్కిల్ సబ్‌మిషన్ ఏర్పాటు చేసింది. ఈ పథకం కింద గిరిజన యువతకు వివిధ రకాల ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాల కల్పనకై నైపణ్యాల అభివృద్ధికి సహాయం అందించబడుతుంది.

గిరిజన ప్రాంతాల్లో యువత ఆకాంక్షలకు తగ్గట్టుగా శిక్షణ అందించటం కోసం (28) యూత్ ట్రైనింగ్ కేంద్రాలను నిర్మించడం జరిగింది. ఈ కేంద్రాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ భాగస్వామ్యంతో కలిసి, స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా రూపొందించడం కోసం ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య. 30, తేది : 29.5.2015 ప్రకారం ఆదేశాలు జారీ చేసింది. (28) యూత్ ట్రైనింగ్ కేంద్రాల్లో గిరిజన యువతకు నైపుణ్యాలు అభివృద్ధి పరిచి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్‌తో ట్రైకార్ ఒక అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది.

2015-16లో (2,456) మంది గిరిజన యువతకు వివిధ రకాల ఉద్యోగావకాశాలు కల్పించబడ్డాయి. ఇవి కాక (16) భాగస్వామ్య శిక్షణా సంస్థలతో కలిసి (37) రకాల నైపుణ్యాల్లో (3,100) మంది గిరిజన యువతకు శిక్షణ అందించడం జరుగుతున్నది. ఇందులో (800) మంది యువత ఇప్పటికే శిక్షణలో చేరారు.

2016-17 సంవత్సరానికి గాను (28) యూత్ ట్రైనింగ్ కేంద్రాలను నిర్వహించడానికి, (10,000) మంది గిరిజన యువతకు శిక్షణ అందించటానికి రూ. 6.50 కోట్లు కేటాయించడం జరిగింది.

**12. కాఫీ తోటల విస్తరణ (2225-02-ఎంహెచ్-102-11-18-310/312)**

విశాఖపట్నంలోని పాడేరు డివిజన్‌లో హుద్-హుద్ తుఫాను సందర్భంగా నష్టపోయిన కాఫీ తోటలను పునరుద్ధరించడానికి 27-12-న 2014 జరిగిన షెడ్యూల్డు కులాలు, తెగల అభివృద్ధి రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆమోదించినట్లుగా, కాఫీ తోటల పునరుద్ధరణకు విస్తరణకు 2015-16 సంవత్సరానికి గాను రు. 5.00 కోట్లు కేటాయించడం జరిగినది.

తదుపరి 2015-16 నుండి 2024-25 మధ్య గల పదేళ్ల కాలంలో కాఫీ తోటలను సమగ్రంగా అభివృద్ధి పరచడం కోసం ప్రభుత్వం రూ. 526.16 కోట్ల సమగ్ర ప్రణాళికను ఆమోదించింది. ఈ ప్రాజెక్టులో (అ) కాఫీ తోటల విస్తరణ, (ఆ) పెంచిన కాఫీ తోటల నిర్వహణ, (ఇ) సేంద్రియ పద్ధతిలో సాగుచేసినట్లు ధృవీకరణ, (ఈ) బేబి పల్పర్ల సరఫరా ద్వారా వెట్ పల్పింగ్‌కు ప్రోత్సాహం, (ఉ) జిసిసి ద్వారా మార్కెటింగ్ చేపట్టబడతాయి. ఇందుకు సమగ్ర ఉత్తర్వులను ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య. 33, గిరిజన సంక్షేమం (జిసిసి) తేది : 3.6.2015 ప్రకారం విడుదల చేయడం జరిగింది.

2016-17 సంవత్సరానికి ఈ సమగ్ర ప్రణాళిక అమలు నిమిత్తం రూ. 15.64 కోట్లు కేటాయించడం జరిగింది.

**13. మైదాన ప్రాంత గిరిజనాభివృద్ధి సంస్థ (2225-02-102-11-07-310/312)**

మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రభుత్వం హైదరాబాదు కేంద్రంగా ఒక ఐటిడిఏ ఏర్పాటు చేసింది. ఈ ఐటిడిఏ 2009 అక్టోబరు నుండి పనిచేస్తూ ఉన్నది. (8) జిల్లాల్లో (6,795) గిరిజన జనావాసాల్లో 12.89 లక్షల గిరిజనులు నివసిస్తున్నారు. ఈ జనావాసాల్లో (556) జనావాసాల్లో నూటికి నూరు శాతం గిరిజనులు, (1,159) జనావాసాల్లో 40 శాతం కన్నా ఎక్కువ మంది గిరిజనులు ఉన్నారు. రాష్ట్రంలోని (34) గిరిజన తెగల్లో, ఈ జిల్లాల్లో (3) గిరిజన తెగలు యానాది (44 శాతం), సుగాలి/లంబాడ (29 శాతం), ఎరుకుల (27 శాతం) ప్రధాన తెగలుగా ఉన్నారు.

ఐటిడిఏల పరిధిలోకి రాని మైదాన ప్రాంతాల్లో ఉన్న గిరిజనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచి వివిధ శాఖల సమన్వయం ద్వారా వారి అభివృద్ధి కోసం కార్యక్రమాలను రూపకల్పన చేయటం, సమన్వయం చేయటం, సమీక్షించటం ఈ ఐటిడిఏ స్థాపనలోని ప్రధాన ఉద్దేశ్యం. ఈ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం, గిరిజన ఉపప్రణాళిక కింద వనరులు సమీకరించడంతో పాటు, బాగా వెనుకబడిన కొన్ని గిరిజన సమూహాలకు, సముదాయాలకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేసి రానున్న కాలంలో వాటిని విస్తరింప చేయడం ఈ పథకం ఉద్దేశ్యం.

సెర్ప్ వారు నిర్వహించిన బేస్‌లైన్ సర్వే అందించిన సమాచారం ప్రకారం ఈ గిరిజన ప్రాంతాలకు అవసరమైన తాగునీరు, రహదారులు అర్హులైన వారికి పక్కాఇల్లు, విద్య, వైద్యసదుపాయాలు మొదలైనవి అందించడానికి ప్రతిపాదనలు రూపొందించబడుతున్నాయి.

2015–16లో అనంతపురం, గుంటూరు, కృష్ణా, కర్నూలు, ప్రకాశం, వైయస్ఆర్ కడప జిల్లాల్లోని (106) మంది షెడ్యూల్డు తెగల లబ్ధిదారులకు రూ. 0.61 కోట్లు సబ్సిడి విడుదల చేయడం జరిగింది.

కదిరి ప్రాంతంలో హ్యూమన్ ట్రాఫికింగ్‌కు గురైన (33) మంది షెడ్యూల్డు తెగల లబ్ధిదారులకు పునరావాసం నిమిత్తం ఒక్కొక్కరికి రూ. 1.00 లక్ష చొప్పున నూటికి నూరు శాతం సబ్సిడి పైన రూ. 33.00 లక్షలు విడుదల చేయడం జరిగింది.

కర్నూలు జిల్లాలో హెచ్ఐవి/ఎయిడ్స్ సోకిన షెడ్యూల్డు తెగల అభ్యర్థులు (70) మందికి ఒక్కొక్కరికి రూ. 1.00 లక్ష చొప్పున నూటికి నూరు శాతం సబ్సిడీ పైన రూ. 70.00 లక్షలు విడుదల చేయటం జరిగింది.

ప్రకాశం జిల్లాలోని గిద్దలూరు, రేచర్ల మండలాలకు చెందిన బీద ఎరుకుల కుటుంబాలకు చెందిన (56) మంది లబ్ధిదారులకు రూ. 34.00 లక్షలు సబ్సిడిపైన విడుదల చేయడం జరిగింది.

2016–17 సంవత్సరానికి గాను మైదాన ప్రాంతాల్లో ఉన్న గిరిజనుల కోసం ఐటిడిఏ వివిధ పథకాలు చేపట్టడానికి రూ. 5.30 కోట్లు కేటాయించడం జరిగింది.

## 14. ప్రభుత్వ రంగ సంస్థలకు ఆర్థిక సహాయం (2225–02–ఎమ్‌హెచ్–190–ఎస్‌హెచ్–05–మరియు జిహెచ్–11–ఎస్‌హెచ్–04)

గిరిజన సంక్షేమ శాఖ నియంత్రణలో (3) ప్రభుత్వ రంగ సంస్థలు పనిచేస్తున్నాయి. 2016–17లో ఈ పథకం నిమిత్తం రూ. 49.44 కోట్లు కేటాయించడం జరిగింది. ఇది కాక గిరిజన సహకార సంస్థకు ప్రణాళికా సహాయం కింద రూ. 7.87 కోట్లు అదనంగా కేటాయించడం జరిగింది. వాటి కార్యకలాపాల గురించి సంక్షిప్తంగా ఈ దిగువ వివరించడమైనది :

**అ) జి.సి.సి. :** గిరిజన సహకార సంస్థ (జి.సి.సి.) 1956లో ప్రారంభమైంది. గిరిజనులు సేకరించిన చిన్న తరహా అటవీ ఉత్పత్తులను, వ్యవసాయ ఉత్పత్తులను ఈ సంస్థ గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేస్తుంది. మారుమూల గిరిజన ప్రాంతాల్లో ప్రజా పంపిణీ కార్యక్రమం చేపట్టడంతో పాటు, గిరిజన రైతులకు వ్యవసాయ రుణాలు అందచేస్తుంది. ఈ సంస్థకు ఒక ప్రాంతీయ కార్యాలయం, (7) డివిజనల్ కార్యాలయాలు, (25) గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సొసైటీలు మరియు (921) నిత్యావసర వస్తువుల డిపోలలో పనిచేస్తున్న (1,714) మంది సిబ్బంది ఉన్నారు. ఈ డిపోలలో (450) సబ్ డిపోలు ఉన్నాయి. గిరిజనులు శాస్త్రీయ పద్ధతిలో బంక సేరణ మరియు చిన్నతరహా అటవి ఉత్పత్తుల నిచ్చే వృక్ష జాతుల పెంపకం, పరిశోధన, అభివృద్ధి మరియు ఎగుమతల మీద కూడా గిరిజన కార్పొరేషన్ దృష్టి పెడుతున్నది. 2015–16లో గిరిజన కార్పొరేషన్ రూ. 181.25 కోట్ల లక్ష్యానికి గాను రూ. 200 కోట్ల మేరకు టర్నోవర్ సాధించింది.

**ఆ) ట్రైకార్ :** ఆంధ్రప్రదేశ్ గిరిజన ఆర్థిక సహకార సంస్థ (ట్రైకార్) హైదరాబాద్ కేంద్రంగా 1976లో ఆవిర్భవించింది. ఈ సంస్థ కార్యక్రమాలు రాష్ట్రమంతా విస్తరించాయి. దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి వివిధ రాష్ట్ర ప్రణాళిక, కేంద్ర ప్రాయోజిత పథకాలను అమలు చేస్తుంది. మరింత బలహీనంగా ఉన్న గిరిజన తెగల కోసం కేంద్ర ప్రభుత్వం అందించే సిసిడిపి పథకాన్ని అమలు చేయటంతో పాటు, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక శాఖ, పరిశ్రమలు తదితర శాఖల కార్యక్రమాలను కూడా సమన్వయం చేసుకుంటుంది. ప్రభుత్వం తీసుకున్న కొత్త విధానం మేరకు ట్రైకార్ ఒక ఋణ ప్రధాన సంస్థగా కాక, గిరిజన లబ్ధిదారులకు ఫెసిలిటేటర్‌గా పాత్ర నిర్వహించనున్నది. ఇదే కాకుండా యువకిరణాల పథకం కింద చేపట్టే స్కిల్ డవలప్‌మెంట్ కార్యక్రమాలు కూడా ట్రైకార్ పర్యవేక్షిస్తుంది.

**ఇ) ట్రిప్‌కో :** ఆంధ్రప్రదేశ్ గిరిజన విద్యుత్ సంస్థ (ట్రిప్‌కో) 1956 కంపెనీల చట్టం ప్రకారం 2002 జూలైలో ఏర్పాటైంది. గిరిజన ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న సహజ వనరులను వినియోగించుకోవటం ద్వారా మినీ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు దీని ప్రధాన ఉద్దేశం. ఈ విద్యుత్ కేంద్రాల నిర్వహణ బాధ్యతలను స్థానిక గిరిజన మహిళా సంస్థలకు అప్పగిస్తారు. ఆ మహిళా సంఘాలే ఆ ప్రాజెక్టుల స్వంతదారులుగా వ్యవహరిస్తారు. ఈ ప్రాజెక్టుల వల్ల సమకూరే లాభాలను స్థానిక గిరిజనుల, గిరిజన ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేస్తారు. కేంద్ర ప్రభుత్వం 4 ప్రాజెక్టులను మంజూరు చేసింది. వాటిలో వేటమామిడి, పింజరికొండ, మెట్లపాలెంలో ప్రాజెక్టుల నిర్మాణం మొదలైంది. వేటమామిడి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయి 15-4-2011 నుండి ఉత్పత్తి ప్రారంభించబడింది. తక్కినవి వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయి.

ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్.నెం.11 తేది : 3-2-2015 ద్వారా నిర్మాణ దశలో ఉన్న మెట్లపాలెం, పింజరికొండ ప్రాజెక్టులను పూర్తి చేయడం మరియు ఈ మూడు ప్రాజెక్టుల ఆపరేషన్ & నిర్వహణను ఎపి జెన్‌కోకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడమైనది.

తదుపరి ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య. 71, గిరిజన సంక్షేమం (ఎల్‌టిఆర్-1) శాఖ తేది : 5.11.2015 ప్రకారం ట్రిప్‌కొను ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎపిజెన్‌కో)లో సత్వరమే విలీనం చేస్తూ ఉత్తర్వులు జారీ చేయనైనది. ఎపిజెన్‌కోలో ట్రిప్‌కొ విలీనం ప్రక్రియ మొదలయింది.

## నిర్మాణ కార్యక్రమాలు

### 15. బాలికల జూనియర్ గురుకుల కళాశాలల భవన నిర్మాణం (4225-02-ఎమ్‌హెచ్-277-11-ఎస్‌హెచ్-79)

లోతట్టు మారుమూల ప్రాంతాల్లో ఉన్న గిరిజన సంక్షేమ బాలికల జూనియర్ కళాశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించే నిమిత్తం 2015-16 ఆర్థిక సంవత్సరంలో రూ.3.10 కోట్లు కేటాయించడం జరిగింది. ఇందులో (3) పనులు 2015-16లో మంజూరు కాగా (1) పని పూర్తయింది. (2) పనులు ప్రగతిలో ఉన్నాయి.

2016-17లో గురుకుల ప్రతిపాదించిన (4) కొత్త పనులు మొదలు పెట్టడం కోసం రాష్ట్ర ప్రణాళిక కింద రూ.5.00 కోట్లు కేటాయించడం జరిగింది.

**16. పాఠశాల భవన సముదాయాల నిర్మాణం (4225-02-277-11-83-530/531&531/534)**

ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, పోస్టు మెట్రిక్ హాస్టళ్ళు మొదలైన గిరిజన సంక్షేమ విద్యాలయాలు బలోపేతం చేయటానికి, నైపుణ్యాభివృద్ధికి శిక్షణకు తగిన సదుపాయాలు కలిగించటానికి ఈ పథకం ఉద్దేశించబడినది. 2015-16లో (225) పనులు చేపట్టడం కోసం రూ.80.00 కోట్లు కేటాయించడం జరిగింది. ఇప్పటిదాకా రూ.21.68 కోట్ల ఖర్చుతో (55) పనులు పూర్తి కాగా (105) పనులు పురోగతిలో ఉన్నాయి.

2016-17 సంవత్సరంలో ఈ పనులను పూర్తి చేయటం కోసం రాష్ట్ర ప్రణాళిక కింద రూ.86.00 కోట్లు కేటాయించడం జరిగింది.

**17. నాబార్డు సహాయంతో రహదారుల నిర్మాణం (4225-02-800-07-76-530/531)**

రహదారి సదుపాయం లేని గిరిజన జనావాసాలకు రహదారి సదుపాయం కల్పించడం ఈ పథకం ఉద్దేశ్యం. నాబార్డు ఆర్థిక సహాయంతో గిరిజన జనావాసాలకు రహదారి కల్పించడం కోసం 2015-16లో రూ.27.00 కోట్లు కేటాయించడం జరిగింది. ఇప్పటిదాకా (6) పనులు పూర్తి కాగా, (13) పనులు ప్రగతిలో ఉన్నాయి.

నాబార్డు సహాయంతో గిరిజన జనావాసాలకు రహదారి కల్పించడం కోసం 2016-17లో రూ.7.50 కోట్లు కేటాయించడం జరిగింది.

**18. గిరిజన గురుకుల విద్యాలయాలకు భవన నిర్మాణం (4225-02-800-07-77-530/531)**

గిరిజన విద్యాసంస్థల్లో నాబార్డు సహాయంతో మౌలిక సదుపాయాలు కల్పించడం ఈ పథకం ఉద్దేశం. 2015-16లో ఈ పథకం కింద రూ.12.00 కోట్లు కేటాయించడం జరిగింది. ఇప్పటిదాకా (32) పనులు పూర్తయ్యాయి. (25) పనులు ప్రగతిలో ఉన్నాయి.

ఈ పనులను పూర్తి చేయటం కోసం 2016-17లో రూ.12.00 కోట్లు కేటాయించడం జరిగింది.

**19. గోదాములు మరియు నిలువ కేంద్రాల నిర్మాణం (4225-02-800-07-80-530/531)**

గిరిజనుల నుంచి సేకరించిన చిన్నతరహా అటవీ ఫలసాయం, వ్యవసాయ ఉత్పత్తులను గిరిజన కార్పొరేషన్‌ను నిలువ చేసుకోవడం కోసం గోదాములు మరియు నిలువ కేంద్రాలు నిర్మించడం ఈ పథకం ఉద్దేశం.

2015-16 సంవత్సరంలో రూ.1.00 కోటి కేటాయించడం జరిగింది. 2015-16లో రూ. 0.38 కోట్ల వ్యయంతో (7) పనులు పూర్తయ్యాయి. (21) పనులు పురోగతిలో ఉన్నాయి.

మిగిలిన పనులు పూర్తి చేయడం కోసం 2016-17 సంవత్సరానికి గాను రూ.0.50 కోట్లు కేటాయించడం జరిగింది.

**20. గిరిజన విద్యాసంస్థల్లో తాగునీరు మరియు పారిశుద్ధ్యం (4225-02-277-11-21-530/531)**

13వ ఫైనాన్స్ కమీషన్ నిధులు 31.3.2015తో పూర్తైపోతున్న దరిమిలా, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో, హాస్టళ్ళలో, పోస్టు మెట్రిక్ హాస్టళ్లలో, గిరిజన గురుకుల విద్యాలయాల్లో త్రాగునీరు మరియు పారిశుద్ధ్యం కోసం ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య. 64, సాంఘిక సంక్షేమం (గిరిజన సంక్షేమం, విద్య.1) తేది : 26.8.2015 ప్రకారం

రూ. 13.67 కోట్ల అంచనా విలువ గల (342) పనులను మంజూరు చేసింది.

ఇందుకు గాను 2016-17లో రూ. 10.00 కోట్లు కేటాయించడం జరిగింది.

**21. కేంద్ర ప్రభుత్వ సహాయంతో చేపట్టే రాష్ట్ర ప్రభుత్వ పథకాలు**

ఈ విభాగం కింద ఈ దిగువ పథకాలు ప్రతిపాదించనైనది.

**అ) అధికరణం 275 (1) కింద పథకాలు (2225-02-102-జిహెచ్-12-ఎస్‌హెచ్-06)**

భారత రాజ్యాంగంలోని అధికరణం 275 (1) క్రింద షెడ్యూల్ తెగలు లేదా షెడ్యూలు ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రణాళికకు సహాయక గ్రాంట్లు విడుదల చేస్తుంది. ఈ నిధులను మౌలిక సదుపాయాల కల్పనలో ఉండే కీలకమైన అంతరాలను అధిగమించడానికి మరియు (4) ఏకలవ్య గురుకుల పాఠశాలలను కొనసాగించడానికి వినియోగించడం జరుగుతుంది.

2015-16 సంవత్సరంలో ఈ పథకం కింద భారత ప్రభుత్వం రూ. 40.00 కోట్లు మంజూరు చేసింది. దీని కింద (అ) (4) ఏకలవ్య గురుకుల పాఠశాలల కొనసాగింపు, (ఆ) (3) ఏకలవ్య పాఠశాలల భవన నిర్మాణం, (ఇ) పాడేరు గిరిజన ప్రాంతంలో (1) వంతెన నిర్మాణం, (ఈ) గిరిజన సంక్షేమ పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టబడ్డాయి.

2016-17 సంవత్సరానికి గాను రు. 81.16 కోట్లు ఈ పథకం కింద అదనపు కేంద్ర సహాయంగా ప్రతిపాదించటం జరిగింది.

**ఆ) ఉపకార వేతనాలు (2225-02-ఎంహెచ్-277-జిహెచ్-12-ఎస్‌హెచ్-07-340)**

ఈ పథకం క్రింద గిరిజన విద్యార్థులకు ప్రీ మెట్రిక్, పోస్ట్‌మెట్రిక్ ఉపకారవేతనాలు అందించబడతాయి. 2015-16 సంవత్సరంలో ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల నిమిత్తం భారత ప్రభుత్వం రూ. 19.83 కోట్లు విడుదల చేసింది. పోస్టు మెట్రిక్ ఉపకార వేతనాల నిమిత్తం రూ. 40.00 కోట్లు మంజూరు చేసింది. 2016-17 సంవత్సరానికి గాను రూ. 50.00 కోట్లు పోస్టు మెట్రిక్ ఉపకార వేతనాలకు మరియు రూ. 100.00 కోట్లు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల కింద కేటాయించనైనది.

**ఇ) గిరిజన ఉపప్రణాళిక కింద ప్రత్యేక కేంద్ర సహాయం (2225-02-ఎంహెచ్-102-జిహెచ్-12-ఎస్‌హెచ్-05)**

ఈ పథకం క్రింద (అ) వ్యవసాయం, పండ్లతోటలు, పశుగణాభివృద్ధి, చిన్నతరహా నీటిపారుదల, స్వయం ఉపాధి పథకాలు మొదలైన వాటి కోసం షెడ్యూల్డు తెగల లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించటం మరియు (ఆ) (7) ఏకలవ్య పాఠశాలల నిర్మాణం వంటి పథకాలు చేపట్టబడుతున్నాయి.

2015-16లో ఈ పథకం కింద భారత ప్రభుత్వం రూ. 35.00 కోట్లు మంజూరు చేసింది. ఇందులో (అ) రూ. 4.00 ఆర్థికాభివృద్ధి పథకాల కోసం, (ఆ) రూ. 3.00 కోట్లు నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమాల కోసం, (ఇ)

రూ. 28.00 కోట్లు (7) ఏకలవ్య పాఠశాలల భవన నిర్మాణ నిమిత్తం మంజూరు చేసింది.

2016-17లో షెడ్యూల్డు తెగల కుటుంబాలకు ఆర్థికాభివృద్ధి పథకాల నిమిత్తం గిరిజన ఉపప్రణాళిక కింద ప్రత్యేక కేంద్ర సహాయంగా రూ. 50.00 కోట్లు ప్రతిపాదించనైనది.

**ఈ) పిటిజి గిరిజన తెగలకు అభివృద్ధి ప్రణాళిక (2225-02-102-12-18-310/312)**

పిటిజి గిరిజన తెగలకు అభివృద్ధి పరచడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలను ఆమోదించింది. పన్నెండవ పంచవర్ష ప్రణాళికలో భాగంగా ఇటువంటి అభివృద్ధి ప్రణాళికలను 2012-13 నుండి అమలు పర్చడం జరుగుతున్నది. ఇందులో భాగంగా 2013-14 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 17.50 కోట్లు గాను, 2014-15 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 20.00 కోట్లు, 2015-16 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 13.20 కోట్లు విడుదల చేయడం జరిగింది. ఈ పథకం కింద మౌలిక సదుపాయాల్లో ఉన్న కీలక అంతరాలను తొలగించి, జనావాసాల అభివృద్ధి, జీవనోపాధి పథకాల కోసం, స్వయం సహాయక బృందాల కార్పస్ ఫండ్, ఆరోగ్య పథకాల నిమిత్తం అత్యవసర వైద్యనిధి, మంచినీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత, ఆహార భద్రత కోసం సూక్ష్మ అభివృద్ధి పథకాలు, కోళ్ల పెంపకం ద్వారా పౌష్టికాహార సహాయం, పోస్ట్ మెట్రిక్ మరియు ప్రొఫెషనల్ విద్య కోసం ప్రోత్సాహకాలు వంటి కార్యక్రమాలు చేపట్టబడుతున్నాయి.

2016-17 గాను మరింత బలహీనమైన గిరిజన తెగలకు ప్రత్యేక కేంద్ర సహాయం కింద రూ. 30.00 కోట్లు కేటాయించడం జరిగింది.

**ఉ) వనబందు కల్యాణయోజన (2225-02-800-12-15-310/312)**

2014-15 సంవత్సరంలో విశాఖపట్నం జిల్లాలో జి. మాడుగుల మండలంలో భారత ప్రభుత్వం వనబంధు కల్యాణ యోజన పథకాన్ని ఒక పైలెట్ పథకంగా అమలు చేసింది. అందులో భాగంగా గిరిజన గురుకుల విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు, కాఫీ రైతులకు మౌలిక సదుపాయాలు, 24×7 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసూతి నిరీక్షణా గృహాలు, ప్రసూతి కేంద్రాలు, రాజ్మా పంటకు సేంద్రీయ వ్యవసాయ ధృవీకరణ మొదలైన కార్యక్రమాల కోసం రూ. 10.00 కోట్లు విడుదలచేసింది. 2015-16లో రాష్ట్రమంతటా విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి కార్యక్రమాలను గిరిజనుల కోసం అమలు చేయడానికి రూ. 5.00 కోట్లు కేటాయించింది. ఈ పథకాల నిమిత్తం 2016-17లో ప్రత్యేక కేంద్ర సహాయం కింద రూ. 8.47 కోట్లు కేటాయించనైనది.

**ఊ) గిరిజన కార్పొరేషన్‌కు సహాయం (2225-02-190-12-04-310/312)**

గిరిజనుల నుండి చిన్నతరహా అటవీ ఫలసాయాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయటం కోసం గిరిజన సహకార సంస్థ 1956లో నెలకొల్పబడింది. (25) గిరిజన ప్రాథమిక సహకార సంఘాల ద్వారా, (921) డిపోల ద్వారా వారి నుండి గిట్టుబాటు ధరకు అటవీ ఫలసాయాన్ని సేకరించడం ద్వారా గిరిజన సహకార సంస్థ వారి జీవనోపాధులను సంరక్షిస్తున్నది. (25) లక్షల మంది అవసరాలను తీర్చే నిమిత్తం, తీవ్ర వాతావరణ భౌగోళిక ప్రతికూలతలను తట్టుకుంటూ ఏమైనా సరే గిరిజన జనావాసాల ముంగిట్లో ఇటువంటి సేకరణ చేపట్టడం గిరిజన కార్పొరేషన్ తన కర్తవ్యంగా నిర్ణయించుకుంది. ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడంలో గత 6 దశాబ్దాల

నైపుణ్యాన్ని, అనుభవాన్ని గిరిజన సహకార సంస్థ సొంతం చేసుకుంది. 2016 ఫిబ్రవరి నాటికి రూ.181.25 కోట్ల లక్ష్యానికి గాను రూ.200 కోట్ల టర్నోవర్ సాధించింది. గిరిజన కార్పొరేషన్‌కు ప్రత్యేక కేంద్ర సహాయం కింద 2016-17కు గాను రూ.0.05 కోట్లు కేటాయించడం జరిగింది.

**ఇతర పథకాలు**

**22. అటవీ హక్కుల గుర్తింపు చట్టం, 2006 (2225-02-ఎంహెచ్ 102-11-ఎస్‌హెచ్-08)**

అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న షెడ్యూలు తెగలు మరియు ఇతర పరంపరాగత అటవీ వాసులు అటవీ హక్కులను గుర్తిస్తూ 2006లో భారత ప్రభుత్వం చట్టం చేసింది. ఈ చట్టాన్ని అమలు పరచడానికి రూపొందించిన నియమ నిబంధనలు 1.1.2008 నుండి అమల్లోకి వచ్చాయి. ఈ చట్టం కింద అటవీ నివాసులైన షెడ్యూలు తెగల వారికి, వారి అనుభవంలో వున్న అటవీ భూమిపైన కుటుంబానికి 10 ఎకరాలకు మించకుండా అటవీ హక్కులు కల్పించబడతాయి. అలాగే వారికి చిన్నతరహా అటవీ ఫలసాయం సేకరణ, పశువులను మేపుకోవడం, గృహ వసతిని ఏర్పరచుకునే హక్కుకూడా లభిస్తాయి. కాబట్టి అడవుల్లో, అటవీ పరిసరాల్లో నివసిస్తున్న షెడ్యూలు తెగలకు అటవీ వనరులపైన ఉన్న హక్కులను త్వరితగతిన గుర్తించడానికి, నమోదు చేయడానికి, దఖలు పరచడానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నది. ఇందుకు గాను అవసరమైన బడ్జెటును కూడా కేటాయించడం జరిగింది.

ఇప్పటి దాకా ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి (9,89,357) ఎకరాల మేరకు (1,54,838) దరఖాస్తులు అందాయి. ఇందులో (1,98,633) ఎకరాలకు సంబంధించిన హక్కులు (83,874) మంది లబ్ధిదారులకు అందించబడ్డాయి. (4,34,355) ఎకరాలకు చెందిన (1,319) ఉమ్మడి హక్కుల దరఖాస్తులు గుర్తించబడ్డాయి. (23,541) ఎకరాలకు చెందిన (11,363) వ్యక్తిగత హక్కుల దరఖాస్తులు, (1,24,059) ఎకరాలకు చెందిన (1,186) ఉమ్మడి హక్కుల దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి.

2015-16లో ఈ కార్యక్రమం రెండవ దశ అమలుకు గాను రూ.3.50 కోట్లు కేటాయించనైనది.

రెండవ దశ అమలుకుగాను 2016-17లో ఈ పథకం కింద రు. 3.50 కోట్లు కేటాయించనైనది.

**23. కులాంతర వివాహాలు (2225-02-800-11-09-500/503)**

గిరిజనుల్లో కులాంతర వివాహాలు ప్రోత్సహించడం కోసం ప్రభుత్వం కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నది. 2015-16లో రూ.0.60 కోట్లు కేటాయించగా, ఇంతవరకు (68) జంటలకు ప్రోత్సాహకాలు అందించడం జరిగింది. 2016-17లో ఈ పథకం కింద రూ.0.80 కోట్లు కేటాయించడం జరిగింది.

**24. గిరిజన కుటుంబాలకు నెలవారీ కరెంటు బిల్లుల నుండి వెసులుబాటు (2225-02-800-11-11-330)**

గౌరవ ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన 27-12-2014 న జరిగిన షెడ్యూల్డు కులాలు, తెగల అభివృద్ధి రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆమోదించినట్లుగా, రాష్ట్ర ప్రభుత్వం 0 నుంచి 50 యూనిట్ల లోపు కరెంటు వాడే గిరిజన

కాలనీలోని గిరిజన కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కల్పించడానికి జి.ఓ.ఆర్.టి. నెం.61 తేది : 20-2-2015న ఉత్తర్వులు జారీ చేయడమైనది.

2015-16 సంవత్సరానికి గాను రూ. 15.00 కోట్లు కేటాయించనైనది. సుమారు లక్ష కుటుంబాలకు లబ్ధి చేకూర్చడానికి, 2016-17లో ఈ పథకం కింద రూ.25.00 కోట్లు కేటాయించడం జరిగింది.

**25. గిరి పుత్రిక కళ్యాణ పథకం (2225-02-800-11-12-310/312)**

గౌరవనీయ ముఖ్యమంత్రి గారు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ప్రకటించిన విధంగా పెళ్లి కాని గిరిజన యువతులకు వివాహ సమయంలో ఆర్థిక వెసులుబాటుకై ఒక్కొక్కరికి రూ. 50,000/- ఏకమొత్తం ఆర్థిక సహాయం అందచేయుటకు 'గిరి పుత్రిక కళ్యాణ పథకము' అమలు చేయుటకు జి.ఓ.ఎం. ఎస్.నెం.12 తేది : 20-02-2015 ద్వారా ఉత్తర్వులు జారీ చేయడమైనది.

(1,000) మంది లబ్ధిదారులకు సహాయం అందించడానికి 2015-16 సంవత్సరానికి గాను రు. 5.00 కోట్లు కేటాయించగా, ఆన్‌లైన్ ద్వారా (1,660) దరఖాస్తులు రిజిష్టరయ్యాయి. వీటిలో (885) దరఖాస్తులు పరిశీలించి (857) దరఖాస్తులు మంజూరు చేయటం జరిగింది.

2016-17 సంవత్సరంలో (1,500) మంది గిరిజన యువతులకు లబ్ధిచేకూర్చడం కోసం రూ.7.50 కోట్లు కేటాయించడం జరిగింది.

**26. గిరిజన సాంస్కృతిక మరియు శిక్షణా సంస్థకు మద్ధతు (2225-02-001-11-07-500/503)**

గిరిజన సాంస్కృతిక పరిశోధన మరియు శిక్షణా సంస్థ 1963లో స్థాపించబడింది. ఇది గిరిజన సంక్షేమ శాఖలో అంతర్భాగం. ఈ సంస్థలో పరిశోధన కోసం ఒక విభాగం, శిక్షణ కోసం ఒక విభాగం ఉన్నాయి. ఈ రెండు విభాగాల ప్రయత్నాలు పరస్పరం పూరకాలు.

గిరిజన సంస్కృతికి, పరివర్తనకు సంబంధించిన అధ్యయనాలు చేపట్టడం, సాంఘిక, ఆర్థిక బెంచీ మార్కు సర్వేలు చేపట్టడం, ఐటిడిఏలకు మరియు పిటిజిలకు సంబంధించిన దీర్ఘకాల ప్రణాళికలు రూపొందించడం, గిరిజన నాయకులకు, గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న అధికారులకు రాష్ట్రంలోని గిరిజనాభివృద్ధికి సంబంధించి వివిధ శిక్షణా కార్యక్రమాలు చేపట్టడం ఈ సంస్థ ప్రధాన ఉద్దేశ్యాలు.

ఇది కాక మానవశాస్త్ర పద్ధతులపైన నకిలీ గిరిజన దరఖాస్తులను పరిశీలించటం కూడా ఈ శిక్షణా సంస్థ చేపడుతున్నది. షెడ్యూల్డు తెగల ధృవీకరణ పొందిన అభ్యర్థుల సామాజిక స్థాయిని పరిశీలించడంలో జిల్లా స్థాయి, స్క్రూటిని సంఘాలకు ఈ సంస్థ సిబ్బంది సహకరిస్తున్నారు. గిరిజనుల కోసం రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక రక్షణలను, వారి కోసం చేపట్టిన ఎల్‌టిఆర్ వంటి పరిరక్షణ రెగ్యులేషన్లను సమీక్షించడంలో, అమలు చేయటంలో విధాన నిర్ణయాలు తీసుకోవటంలో ఈ సంస్థ గిరిజన సంక్షేమ శాఖకు తోడ్పాటునందిస్తున్నది. అంతేకాక అటవీ హక్కుల చట్టం అమలును ఎప్పటికప్పుడు సమీక్షించడంలో కూడా సహాయపడుతున్నది.

ఈ సంస్థ ఇంతవరకు (693) అధ్యయనాలు, సాంస్కృతిక అధ్యయనాలు, సామాజిక, ఆర్థిక సర్వేలు, భౌతిక మానవశాస్త్రం, తదితర రంగాల్లో పరిశీలనలు చేపట్టింది. ప్రతిష్ఠాత్మక సంస్థలతోను, విశవిద్యాలయాలతోనూ కలిసి వివిధ అభివృద్ధి పథకాల మూల్యాంకనం కూడా చేపట్టింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 నేపథ్యంలో గిరిజన సాంస్కృతిక పరిశోధన మరియు శిక్షణ సంస్థకు విశాఖపట్నంలో ఒక కార్యాలయ భవనము మరియు అల్లూరి సీతారామరాజు స్మారక గిరిజన మ్యూజియం మంజూరైనవి. నిర్మాణ కార్యక్రమం మొదలైనవి.

2015-16లో అటవీహక్కుల చట్టం అమలుపైన అధ్యయనం, షెడ్యూల్డు తెగల ధృవీకరణ పత్రాలకు సంబంధించిన నియమ నిబంధనలపై శిక్షణ, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా పెసా చట్టం అమలుపై శిక్షణ వంటి కార్యక్రమాలకు గాను రూ. 0.50 కోట్లు కేటాయించడం జరిగింది.

2016-17లో గిరిజన సంస్కృతిని డాక్యుమెంటు చేయడానికి, అటవీ హక్కుల చట్టం, ఎల్‌టిఆర్ అమలుపై శిక్షణ ఇవ్వడానికి గిరిజన తెగలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఒక్కచోటకు తీసుకురావడానికి గ్రంథాలయ నిర్వహణకు, వివిధ పరిశోధన, మూల్యాంకన ప్రయత్నాలకు రూ. 1.00 కోటి కేటాయించడం జరిగింది.

**27. గిరిజన ఉపప్రణాళిక అమలుకు నిర్వహణ మద్ధతు (2225-02-001-11-06-310/312)**

గిరిజన ఉపప్రణాళికను అమలు చేయటం కోసం గిరిజన సంక్షేమ శాఖను నోడల్ డిపార్టుమెంట్‌గా గుర్తించడం జరిగింది. గిరిజన ఉపప్రణాళికకు సంబంధించిన నోడల్ ఏజెన్సీకి సహకరించడం కోసం నోడల్ డిపార్టుమెంట్‌కు గిరిజన ఉపప్రణాళిక చట్టం సెక్షన్ 20 కింద ఒక పరిపాలనా మరియు సాంకేతిక సహాయ విభాగాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయవలసి ఉంది. ఆ ప్రకారం ఆ సేవలను అందించడం కోసం నిపుణుల సేవలను కన్సల్టెన్సీ ప్రాతిపదికన స్వీకరించడానికి ప్రభుత్వం నోడల్ డిపార్టుమెంట్‌కు అనుమతి మంజూరు చేసింది. ఇందుకు గాను 2015-16లో రూ. 1.00 కోటి కేటాయించడం జరిగింది.

అందుకు గాను 2016-17 సంవత్సరానికి గాను రూ. 5.00 కోట్లు కేటాయించడం జరిగింది.

**28. ప్రజారోగ్యం (2225-02-282-00-05) గిరిజన సామాజిక ఆరోగ్య కార్యక్రమాలు (2225-02-282-11-13)**

గిరిజన సంక్షేమ శాఖ గిరిజనుల ఆరోగ్యానికి సంబంధించిన పథకాలను అమలు చేస్తున్నది. గిరిజన ప్రాంతాల్లో నెలకు రూ. 400 గౌరవ వేతనం చొప్పున (5,256) మంది సామాజిక ఆరోగ్య కార్యకర్తలు పనిచేస్తున్నారు. వీరికి సకాలంలో గౌరవ వేతనం అందించడం కోసం గిరిజన సంక్షేమ శాఖ బడ్జెటులో 2015-16 నుండి తగిన కేటాయింపులు చేపట్టవలసినదిగా గిరిజన ఉపప్రణాళిక నోడల్ ఏజెన్సీ 5.12.2014న జరిగిన సమావేశంలో ఆదేశించింది. ఆ ప్రకారం 2015-16లో రూ. 2.50 కోట్లు కేటాయించడం జరిగింది. 2016-17లో సామాజిక ఆరోగ్య కార్యకర్తల నెలవారీ గౌరవ వేతనం మరియు ఇంతదాకా బకాయి వున్న గౌరవ వేతనాలను చెల్లించడానికి రూ. 5.00 కోట్లు కేటాయించడం జరిగింది. ప్రణాళికేతర పద్దు కింద ప్రజారోగ్య సంస్థల కోసం రూ. 0.61 కోట్లు కేటాయించడం జరిగింది.

## క్రొత్త పథకాలు

**29. అటవీ రెంటల్స్ (2225-02-800-11-14-310/312)**

గిరిజన సహకార సంస్థ గిరిజనుల నుండి చిన్నతరహా అటవీ ఫలసాయాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తున్నది. ఈ విధంగా సేకరించిన అటవీ ఫలసాయంలో 15శాతం విలువను గిరిజన కార్పొరేషన్ అటవీ రెంటల్స్ నిమిత్తం అటవీశాఖకు చెల్లించవలసి ఉన్నది. ఈ చెల్లింపులను గిరిజన ఉపప్రణాళికలో భాగంగా చెల్లించుటకు ప్రతిపాదించనైనది.

ఇందుకు గాను 2016-17లో రూ.28.00 కోట్లు కేటాయించనైనది.

**30. గిరిజన జనావాసాల వ్యవసాయ పంపుసెట్ల విద్యుద్దీకరణ, గిరిజన విద్యాలయాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు నెలకొల్పడం (2225-02-800-11-17-310/312)**

ఇంతదాకా విద్యుద్దీకరింపబడని గిరిజన షెడ్యూల్డు తెగల జనావాసాలను విద్యుద్దీకరించడం, షెడ్యూల్డు తెగల లబ్ధిదారులకు చెందిన వ్యవసాయ పంపుసెట్లకు కరెంటు కనెక్షన్ అందించడం, గిరిజన సంక్షేమ విద్యాలయాల్లో అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్లు నెలకొల్పడం ఈ పథకం ఉద్దేశం.

ఇందుకుగాను 2016-17లో రూ.20.00 కోట్లు కేటాయించడం జరిగింది.

**31. గిరిజన ఉపప్రణాళికపై జాగృతికలిగించడం (2225-02-800-11-16-310/312)**

గిరిజనుల్లో గిరిజన ఉపప్రణాళిక పట్ల జాగృతి కలిగించడం కోసం, వివిధ ప్రచార కార్యక్రమాలు, సమావేశాలు, వర్క్‌షాపులు నిర్వహించడం ఈ పథకం ఉద్దేశ్యం. గతంలో సమాచార, పౌర సంబంధ శాఖ ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ద్వారా నిర్వహించిన ఇటువంటి కార్యక్రమాలను ఇప్పుడు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా చేపట్టడం జరుగుతుంది.

ఇందుకు గాను 2016-17లో రూ.5.00 కోట్లు కేటాయించడం జరిగింది.

**32. నాబార్డు సహాయంతో గురుకుల పాఠశాలలకు భవన సదుపాయం (4225-02-800-07-77-530/531)**

గిరిజన గురుకుల పాఠశాలలకు నాబార్డు సహాయంతో (10) గురుకుల పాఠశాలల్లో (100) తరగతి గదులు, (1000) బాత్‌రూమ్‌లు మరియు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం ఈ పథకం ఉద్దేశ్యం. ఇందుకు గాను 2016-17లో రూ.30.00 కోట్లు కేటాయించడం జరిగింది.

**33. విశాఖపట్టణంలో గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థను నెలకొల్పుట, భవన సముదాయం (4225-02-800-12-05-530/531)**

విశాఖపట్టణంలో గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థను నెలకొల్పి అందుకు అవసరమైన భవన సదుపాయం కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వ సహాయం కింద రూ.1.00 కోటి కేటాయించడం జరిగింది.

# రెండవ అధ్యాయము

## కేటాయింపు, సాధించబడే లక్ష్యాలు, ఫలితాలు

### బడ్జెటు సంగ్రహ స్వరూపం

(రూపాయలు కోట్లలో)

| క్ర. సంఖ్య | ముఖ్య పద్దు | బడ్జెటు అంచనాలు 2015-16 | | | సవరించిన అంచనాలు 2015-16 | | | బడ్జెటు అంచనాలు 2016-17 | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం |
| **1.** | గిరిజన సంక్షేమం, శాఖాధిపతి | | | | | | | | | |
| అ) | 2059 ప్రజా పనులు | - | - | - | - | - | - | - | - | - |
| ఆ) | 2225- షెడ్యూల్డు కులాలు, జాతులు ఇతర వెనుకబడిన తరగతుల సంక్షేమం | 419.88 | 446.32 | 866.20 | 345.82 | 315.71 | 661.53 | 443.79 | 770.36 | 1214.15 |
| ఇ) | 2225 - గురుకులం | 62.01 | 45.00 | 107.01 | 68.42 | 45.00 | 113.42 | 120.18 | 57.70 | 177.88 |
| ఇ) | 3054 - రోడ్డు మరియు వంతెనలు | - | - | - | - | - | - | - | - | - |
| ఇ) | 4225 - క్యాపిటల్ ఔట్‌లే | 0.00 | 127.10 | 127.10 | 0.00 | 26.60 | 26.60 | 0.00 | 152.00 | 152.00 |
| ఈ) | 6225- ఎస్.సి., ఎస్.టి. మరియు ఓబిసిల సంక్షేమ కొరకు రుణాలు | - | - | - | - | - | - | - | - | - |
| | మొత్తం (గిరిజన సంక్షేమం) | **481.89** | **618.42** | **1100.31** | **414.24** | **387.31** | **801.55** | **563.97** | **980.06** | **1544.03** |
| **2.** | ఇంజనీర్-ఇన్-చీఫ్ (గిరిజన సంక్షేమం) | | | | | | | | | |
| అ) | 2225-షెడ్యూల్డు కులాలు, జాతులు ఇతర వెనుకబడిన తరగతుల సంక్షేమం | 14.99 | 0.00 | 14.99 | 15.31 | 0.00 | 15.31 | 19.34 | 0.00 | 19.34 |
| | మొత్తం (డిమాండు XXII ) | **496.88** | **618.42** | **1115.30** | **429.55** | **387.31** | **816.86** | **583.31** | **980.06** | **1563.37** |

# కేటాయింపు, సాధించబడే లక్ష్యాలు, ఫలితాలు

## బడ్జెటు సంగ్రహ స్వరూపం (పిఎస్‌యులు)

(రూపాయలు కోట్లలో)

| క్ర. సంఖ్య | ముఖ్య పద్దు | బడ్జెటు అంచనాలు 2015-16 | | | సవరించిన అంచనాలు 2015-17 | | | బడ్జెటు అంచనాలు 2016-17 | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం |
| 1. | **పిఎస్‌యులకు ఆర్థిక సహకారం జిసిసి, ట్రైకార్, ట్రిప్‌కో & ట్రిమ్‌కో** | | | | | | | | | |
| అ) | (పరిపాలనా ఖర్చుల కొరకు) గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ | 0.00 | 3.11 | 3.11 | 0.00 | 3.00 | 3.00 | 49.44 | 0.00 | 49.44 |
| ఆ) | గిరిజన సహకార సంస్థకు ఆర్థిక సహాయం | 0.00 | 1.32 | 1.32 | 0.00 | 1.32 | 1.32 | 0.00 | 7.92 | 7.92 |
| | **మొత్తం** | **0.00** | **4.43** | **4.43** | **0** | **4.32** | **4.32** | **49.44** | **7.92** | **57.36** |
| 2. | **గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ (గురుకులం)** | | | | | | | | | |
| అ) | గురుకుల పాఠశాలలు | 62.01 | 45.00 | 107.01 | 68.42 | 45.00 | 113.42 | 120.18 | 57.70 | 177.88 |
| ఆ) | ఆర్.ఐ.ఏ.డి. ప్రాంతాల్లో గురుకుల పాఠశాలలు | 0.00 | 2.46 | 2.46 | 0.00 | 2.46 | 2.46 | 0.00 | 0.00 | 0.00 |
| ఇ) | గురుకుల పాఠశాలలను జూనియర్ కళాశాలలకు ఉన్నతీకరించటం | 0.00 | 2.50 | 2.50 | 0.00 | 2.50 | 2.50 | 0.00 | 0.00 | 0.00 |
| ఈ) | గురుకుల పాఠశాలలకు భవన సదుపాయం | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 30.00 | 30.00 |
| | **మొత్తం (గురుకులం)** | **62.01** | **45.00** | **107.01** | **68.42** | **45.00** | **113.42** | **120.18** | **87.70** | **207.88** |
| | **మొత్తం** | **62.01** | **49.43** | **111.44** | **68.42** | **49.32** | **117.74** | **169.62** | **95.62** | **265.24** |

# కేటాయింపు, సాధించబడే లక్ష్యాలు, ఫలితాలు

## (ఎ) గిరిజన సంక్షేమ శాఖాధిపతి

(రూపాయలు కోట్లలో)

| వ. సంఖ్య. | పథకం / కార్యక్రమం | పథకం ఉద్దేశ్యం / షరతు | 2016-17 మంజూరు కేటాయింపులు (రూ. కోట్లలో) | | అందించబడే సేవలు | ఆశించిన ఫలితాలు | కాలనిర్దేశం | ఎదురుకాగల ఇబ్బందులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర | ప్రణాళిక | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| | **గిరిజన సంక్షేమ శాఖాధిపతి**<br>**2225-షెడ్యూల్డు కులాలు, జాతులు ఇతర వెనుకబడిన తరగతుల సంక్షేమం** | | | | | | | |
| 1. | (ఎ) ప్రధాన కార్యాలయం | ప్రధాన కార్యాలయానికి గిరిజన సంక్షేమ కమీషనర్ / డైరెక్టరు అధిపతి. అన్ని పథకాల అమలుకు సంబంధించిన నిర్దేశానికీ, సమీక్షకు తానే బాధ్యులు. గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ / డైరెక్టరు గిరిజన సంక్షేమ బడ్జెటుకు ముఖ్య నియంత్రాణాధికారి. | 7.79 | 0.00 | జిల్లా గిరిజన సంక్షేమాధికారులలో నెలవారీ సమీక్షలు ప్రాజెక్టు అధికారులతో సమీక్షా సమావేశాలు<br>(8) జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయాలు<br>(9) ఐటిడిఏ, డిడి ఆఫీసుల వార్షిక తనిఖీలు, అంతర్గత ఆడిట్ | దీని ద్వారా వాని యొక్క పనితీరు, సామర్థ్యం మెరుగు పడతాయి. | ఈ కార్యక్రమాలు ఏడాది పొడుగునా చేపట్టబడ తాయి. | |

(రూపాయలు కోట్లలో)

| వ. సంఖ్య. | పథకం / కార్యక్రమం | పథకం ఉద్దేశ్యం / షరతు | 2016-17 మంజూరు కేటాయింపులు (రూ. కోట్లలో) | | అందించబడే సేవలు | ఆశించిన ఫలితాలు | కాలనిర్దేశం | ఎదురుకాగల ఇబ్బందులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర | ప్రణాళిక | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 2. | జిల్లా కార్యాలయాలు | ఈ పథకం క్రింద (9) ఐ.టి.డి.ఏ.లు, (8) జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయాలు, (35) సహాయ గిరిజన సంక్షేమ కార్యాలయాలు, (5) ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు కార్యాలయాలు పనిచేస్తాయి. | 19.84 | 0.00 | (35) సహాయ గిరిజన సంక్షేమం కార్యాలయాల వార్షిక తనిఖీ<br>(183) వసతి గృహాల వార్షిక తనిఖీ<br>(345) ఆశ్రమ పాఠశాలల తనిఖీ<br>ఉత్తమ పాఠశాలలు (62) తనిఖీ<br>(136) గురుకుల విద్యాలయాల తనిఖీ<br>అన్ని ప్రీ & పోస్టు మెట్రిక్ దరఖాస్తుల 100% తనిఖీ<br>మరియు మంజూరు మరియు భూ బదలాయింపు చట్టం క్రింద, అటవీ హక్కుల కింద కేసుల పరిష్కార పరిశీలన. | పనితీరు సామర్థ్యం పెంపు | ఈ కార్యక్రమాలు ఏడాది పొడుగునా చేపట్టబడతాయి. | |

(రూపాయలు కోట్లలో)

| వ. సంఖ్య. | పథకం / కార్యక్రమం | పథకం ఉద్దేశ్యం / షరతు | 2016-17 మంజూరు కేటాయింపులు (రూ. కోట్లలో) | | అందించబడే సేవలు | ఆశించిన ఫలితాలు | కాలనిర్దేశం | ఎదురుకాగల ఇబ్బందులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర | ప్రణాళిక | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| | **విద్య** | | | | | | | |
| 3. | విద్యా సంస్థలు. | రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ ప్రాథమిక విద్యలతో, వసతి గృహాలలో, ఆశ్రమ పాఠశాలలో, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు, పరీక్ష పూర్వ శిక్షణా కేంద్రాలను కొనసాగించడం, విద్యార్థులకు అవసరమైన ఉచిత నివాస భోజన వసతి, దుస్తుల, నోటు పుస్తకాలు మొదలు వాటిని సరఫరా చెయ్యడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. | **356.95** | **159.39** | ప్రస్తుతం నడుస్తున్న (345) ఆశ్రమ పాఠశాలలు (183) హాస్టళ్ళలో (1,01,344) మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుంది.<br>(151) పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలు (18,095) మంది విద్యార్థులకు వసతి కల్పిస్తాయి.<br>(1815) గిరిజన ప్రాథమిక పాఠశాలల కొనసాగింపు<br>4 జతల యూనిఫాంలు విద్యార్థులకు ఇవ్వబడును.<br>పెరిగిన రేట్ల ప్రకారం పౌష్ఠి కాహారంతో కూడిన మెనూ అమలు. | విద్యార్థులు విద్యను కొనసాగించే అవకాశాలు మెరుగు పడతాయి. తద్వారా అక్షరాస్యత మెరుగు పడుతుంది. | - జులై 16 కల్లా విద్యా సంస్థల్లో ప్రవేశాలు పూర్తి.<br>- ఒక్కసారిగా సరఫరా చెయ్యవలసిన సామాగ్రి మొత్తం ఆగష్టు 2016 కల్లా సరఫరా.<br>- ఖాళీగా ఉన్న చోట్ల కాంట్రాక్టు ఉపాధ్యాయుల నియామకం. | - దుస్తులు, ప్లేట్లు, గ్లాసులు, మొదలైన సామాగ్రి సరఫ రాలలో తలెత్తగల జాప్యాలు.<br>- ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల ఆరోగ్య సమస్యలు, అంటు వ్యాధులు తలెత్తే అవకాశం. |

(రూపాయలు కోట్లలో)

| వ. సంఖ్య. | పథకం / కార్యక్రమం | పథకం ఉద్దేశ్యం / షరతు | 2016-17 మంజూరు కేటాయింపులు (రూ. కోట్లలో) | | అందించబడే సేవలు | ఆశించిన ఫలితాలు | కాలనిర్దేశం | ఎదురుకాగల ఇబ్బందులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర | ప్రణాళిక | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 4. | ఎ) పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు<br><br>బి) ట్యూషన్ ఫీజు | మెట్రిక్ తదనంతర స్థాయిలో పోస్ట్ మెట్రిక్ కోర్సులు చదువుతున్న షెడ్యూల్డు తెగల విద్యార్థులు తమ చదువును కొనసాగించే వీలు కల్పిస్తూ ఉపకారవేతనాలు మంజూరు. | 0.00<br><br>0.00 | 55.00<br><br>65.00 | (66,000) షెడ్యూల్డు తెగల విద్యార్థులకు ఉప కార వేతనాలు పంపిణీ. పాత బకాయిల చెల్లింపు. ఉపకార వేతనాలు ఆన్ లైన్ ద్వారా మంజూరు. | తద్వారా పోస్ట్ మెట్రిక్ స్థాయిలో షెడ్యూల్డు తెగల విద్యార్థుల ప్రాతినిధ్యం పెరుగు తుంది. | - | ఇ-పాస్ వెబ్‌సైటు ద్వారా ఆన్‌లైన్‌లై పంపిణీ చేయడం జరుగుతుంది |
| 5. | అ) మెట్రిక్ పూర్వ ఉపకార వేతనాలు<br><br>ఆ) ఎన్‌టిఆర్ విద్యాజ్యోతి | ఉత్తమ పాఠశాలల్లో, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, గిరిజన సంక్షేమ ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో, గిరిజన సంక్షేమ ప్రతిభా పాఠశాలల్లో చదివే విద్యా ర్థులకు ఈ పథకం ద్వారా ఉపకారవేతనాలు అందించ బడతాయి.<br><br>9, 10 తరగతులు చదువుతున్న గిరిజన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు | 0.00<br><br>0.00 | 17.17<br><br>100.00 | ఈ పాఠశాలలన్నిటి లోనూ ప్రస్తుతం చదువుతున్న (4,149) మంది విద్యార్థుల కొనసాగింపు. అదనంగా (4,149) మంది విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వడం | గుణాత్మక విద్య అందుతుంది.<br><br>డ్రాపవుట్లను తగ్గించుటకు | - గిరిజన విద్యార్థుల ఎంపిక లాటరీ ద్వారా జరుగుతుంది.<br>- ప్రవేశాలు జూన్ 2016 కల్లా పూర్తి.<br><br>- అక్టోబరు 2016 కల్లా పూర్తి | |
| 6. | వసతి గృహాలను ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీకరించుట | ఈ పథకం యొక్క ముఖ్యోద్దేశం గిరిజన బాల బాలికలకు గుణాత్మక విద్యను అందించుట. | 0.00 | 22.00 | (50) వసతి గృహాలను గురుకుల పాఠశాలలుగా ఉన్నతీకరించడం | గిరిజన బాలబాలికలకు మెరుగైన విద్య అందించడం | నిర్దేశిత కాల వ్యవధిలో పథకం అమలు | |

(రూపాయలు కోట్లలో)

| వ. సంఖ్య. | పథకం / కార్యక్రమం | పథకం ఉద్దేశ్యం / షరతు | 2016-17 మంజూరు కేటాయింపులు (రూ. కోట్లలో) | | అందించబడే సేవలు | ఆశించిన ఫలితాలు | కాలనిర్దేశం | ఎదురుకాగల ఇబ్బందులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర | ప్రణాళిక | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 7. | ఎన్టీఆర్ విద్యోన్నతి | ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యము గిరిజన విద్యార్థులకు పోటీ పరీక్షలకు సంబంధించిన కోచింగ్‌లు ఇప్పించుట | 0.00 | 3.50 | సివిల్ సర్వీసు పోటీ పరీక్షలకు (150) మంది గిరిజన విద్యార్థులకు పేరొందిన సంస్థల ద్వారా కోచింగ్ ఇప్పించుట | మెరుగైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు | పోటీ పరీక్షలలో విజయం సాధించడానికి పూర్తి స్థాయి గైడెన్స్ | |
| 8. | గురుకుల పాఠశాలలు | గురుకుల పాఠశాలలు మరియు కళాశాలల ద్వారా గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్య అందించుట. | 120.18 | 87.70 | ప్రస్తుతం నడుస్తున్న గురుకుల విద్యాలయాల్లోని (41,147) మంది విద్యార్థులకు<br>(136) గురుకుల విద్యా సంస్థల వార్షిక తనిఖీలు.<br>త్రై మాసిక విద్యా విషయక తనిఖీ మరియు పర్య వేక్షణలు.<br>(50) వసతి గృహాలను గురుకుల పాఠశాలలుగా ఉన్నతీకరించడం | గుణాత్మక విద్య అందించబడుతుంది. | - ఆగష్టు 2016 నాటికి ప్రవేశ ప్రక్రియ పూర్తి.<br>- ముందుగా నిర్దేశించిన అకడమిక్ కాలెండర్ ప్రకారం కార్యక్రమాలు చేపట్టబడతాయి. | గురుకుల విద్యాలయాల్లో ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు. |

(రూపాయలు కోట్లలో)

| వ. సంఖ్య. | పథకం / కార్యక్రమం | పథకం ఉద్దేశ్యం / షరతు | 2016-17 మంజూరు కేటాయింపులు (రూ. కోట్లలో) | | అందించబడే సేవలు | ఆశించిన ఫలితాలు | కాలనిర్దేశం | ఎదురుకాగల ఇబ్బందులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర | ప్రణాళిక | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 9. | ఆర్థిక అభివృద్ధి<br>అ) ఆర్థిక సహకారం<br>ఆ) గిరిజన ఉపప్రణాళిక క్రింద పథకాలు | ఈ పథకం ద్వారా షెడ్యూల్డు తెగలకు వ్యవసాయం, పండ్ల తోటలు, పట్టు పరిశ్రమ, కాఫీ తోటల పెంపకం, జనశ్రీ భీమా యోజన వంటి పథకాలు చేపట్ట బడతాయి. | 9.16<br><br>0.00 | 43.50<br><br>50.00 | 10,000 లబ్ది దారులకు జి.ఓ.ఎం.ఎస్. నెం. 101 తేది : 31.12.2013 ప్రకారం వివిధ ఆర్థికాభివృద్ధి పథకాలకు చేయూత. | తద్వారా వారి ఆదాయం పెంపొంది దారిద్ర్య స్థాయి తగ్గించబడుతుంది. | - ఇందుకు గాను కార్యాచరణ ప్రణాళికలు మే 2016 కల్లా ఆమోదం.<br>- జనవరి 2017లో మూల్యాంకనం<br>- రాబోయే సంవత్సర కార్యాచరణ ప్రణాళిక ఫిబ్రవరి 2017 కల్లా సిద్ధం | |
| 10. | యువకిరణాలు గిరిజన ప్రాంతాల్లో యువతకు ఉపాధి శిక్షణ | ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం | 0.00 | 6.50 | (10,000) గిరిజన నిరుద్యోగ యువతకు శిక్షణ ద్వారా ఉపాధి కల్పన | దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న గిరిజనులకు జీవనోపాధి | - ఏడాది పొడుగున అమలు | |
| 11. | కాఫీ తోటల విస్తరణ | విశాఖపట్నంలోని పాడేరు డివిజన్‌లో హుద్-హుద్ తుఫాను సందర్భంగా నష్టపోయిన కాఫీ తోటలను పునరుద్ధరణ | 0.00 | 15.64 | కాఫీ తోటల విస్తరణ, అదనపు విలువ పెంపొందించటం, గిరిజన కార్పొరేషన్ ద్వారా మార్కెటింగ్ సదుపాయం | కాఫీ తోటల పెంపకం ద్వారా కుటుంబ ఆదాయాలు పెంపొందించటం | కార్యాచరణ ప్రణాళిక ప్రకారం మరియు కాలండర్ ఆఫ్ ఆపరేషన్స్ ప్రకారం అమలు | |

(రూపాయలు కోట్లలో)

| వ. సంఖ్య. | పథకం / కార్యక్రమం | పథకం ఉద్దేశ్యం / షరతు | 2016-17 మంజూరు కేటాయింపులు (రూ. కోట్లలో) | | అందించబడే సేవలు | ఆశించిన ఫలితాలు | కాలనిర్దేశం | ఎదురుకాగల ఇబ్బందులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర | ప్రణాళిక | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 12. | మైదాన ప్రాంత గిరిజనాభివృద్ధి సంస్థ ఏర్పాటు | ప్రస్తుతము పనిచేస్తున్న ఐ.టి.డి.ఏ.ల పరిధిలోకి రాని మైదాన ప్రాంత గిరిజనులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచడం, ప్రాథమిక విద్య, వైద్యం, రహదారుల కల్పన, విద్యుత్, ఆర్థికాభివృద్ధి అవకాశాలు వంటి రంగాల్లో ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన మరియు అభివృద్ధి కార్యక్రమాల సమన్వయం. | 0.00 | 5.30 | వార్షిక ప్రణాళికల రూపకల్పన. | మైదానప్రాంతాల్లోని షెడ్యూల్డు తెగల అవసరాలను సరిగ్గా గుర్తించడం. అందుకు తగిన ప్రణాళికల రూపకల్పన. మరియు పథకాల అమలు | ఏప్రిల్ 2016 కల్లా ప్రణాళికల రూపకల్పన. | |
| 13. | ప్రభుత్వ రంగ సంస్థలకు ఆర్థిక సహకారం (జిసిసి, ట్రైకార్, ట్రిప్‌కో) | గిరిజనులు సేకరించిన చిన్న తరహా అటవీ ఉత్పత్తులు మరియు వ్యవసాయ ఫల సాయాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయడమే కాక గిరిజనులకు నిత్యావసర వస్తువుల పంపిణీ, డి.ఆర్. డిపోల నిర్వహణ చేస్తున్న గిరిజన సహకార సంస్థ (జిసిసి)కు ఆర్థిక సహకారం అందించుట. | 49.44 | 7.92 | **జిసిసి :** ఆమోదించబడిన ప్రణాళిక ద్వారా చిన్న తరహా అటవీ ఉత్పత్తుల సేకరణ, నిత్యావసర వస్తువుల అమ్మకాలు. ఇతర నిత్యావసర వస్తువుల అమ్మకాలు (డి.ఆర్. డిపోల ద్వారా) జరిపించుట. ఋణాల పంపిణీ మరియు ఋణాల రికవరీలు మరియు అధిక విలువ కల్పింప | మెరుగైన పని సామర్థ్యం మరియు గుణాత్మకత | ఈ కార్యక్రమాలు ఏడాది పొడుగునా కొనసాగుతాయి. | ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల అటవీ ఉత్పత్తుల సేకరణలో జాప్యం |

(రూపాయలు కోట్లలో)

| వ. సంఖ్య. | పథకం / కార్యక్రమం | పథకం ఉద్దేశ్యం / షరతు | 2016-17 మంజూరు కేటాయింపులు (రూ. కోట్లలో) | | అందించబడే సేవలు | ఆశించిన ఫలితాలు | కాలనిర్దేశం | ఎదురుకాగల ఇబ్బందులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర | ప్రణాళిక | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| | | | | | బడిన వస్తువుల పంపిణీ.<br>7 డివిజనల్ కార్యాలయాలు, జిపిసిఎంఎస్ లు మరియు డిర్ డిపోల వార్షిక తనిఖీ మరియు అంతర్గత ఆడిట్‌లు నిర్వహించడం.<br>**ట్రైకార్ :**<br>నూటికి నూరు శాతం ఆర్థిక మద్ధతు కార్యక్రమాలు ప్రారంభించుట.<br>గిరిజన యువకులకు ఉపాధి శిక్షణ కార్యక్రమాలు.<br>(13) ట్రైకార్ కార్య నిర్వహణాధికారుల వార్షిక తనిఖీ మరియు అంతర్గత ఆడిట్.<br>**ట్రిప్‌కో :**<br>1 చిన్నతరహా జల విద్యుత్ ప్రాజెక్టు పూర్తైనది మిగిలిన 2 ప్రాజెక్టులు పూర్తి చేయుట | మెరుగైన పని సామర్థ్యం మరియు గుణాత్మకత.<br>దారిద్ర్య రేఖకు దిగువన వున్న షెడ్యూల్డు తెగలకు ఆదాయ అభివృద్ధి.<br>దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గిరిజన కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించుట | మే 2016 కల్లా వార్షిక ప్రణాళికలు రూపకల్పన.<br>వార్షిక ప్రణాళికలు ఏడాది పొడవున అమలు. | |

(రూపాయలు కోట్లలో)

| వ. సంఖ్య. | పథకం / కార్యక్రమం | పథకం ఉద్దేశ్యం / షరతు | 2016-17 మంజూరు కేటాయింపులు (రూ. కోట్లలో) | | అందించబడే సేవలు | ఆశించిన ఫలితాలు | కాలనిర్దేశం | ఎదురుకాగల ఇబ్బందులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర | ప్రణాళిక | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 14. | మారుమూల మరియు లోతట్టు ప్రాంతాల్లోని బాలికల గురుకుల జూనియర్ కళాశాలల అభివృద్ధి | క్రొత్తగా స్థాపించబడిన బాలికల జూనియర్ కళాశాలలకు భవన నిర్మాణం. | 0.00 | 5.00 | (3) గిరిజన గురుకుల కాలేజీలకు శాశ్వత భవనాల నిర్మాణము. | ఈ సదుపాయాల వల్ల బాలికలు చదువు కొనసాగిస్తారు | పనులు ఇప్పటికే మంజూరు కాబడ్డాయి నిర్దేశిత కాల వ్యవధిలో పూర్తి చేయుట. | గిరిజన ప్రాంతాల్లో టెండర్లకు తగిన ప్రతిస్పందన రాక పోవడం. |
| 15. | విద్యాసంస్థలకు భవనాలు | ఆశ్రమ పాఠశాలలకు, సమీకృత సంక్షేమ హాస్టళ్లకు, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ళకు భవనాలు, అదనపు భవనాలు సమకూర్చడం ఈ పథకం ఉద్దేశ్యం. | 0.00 | 86.00 | - ఆశ్రమ పాఠశాలలు<br>- గురుకుల పాఠశాల లకు భవనాలు<br>- యూత్ ట్రైనింగ్ సెంటర్ల పూర్తి. | అదనపు సదు పాయాల వల్ల విద్యార్థుల నిలకడ మెరుగవుతుంది. | - పనులు ఇప్పటికే మంజూరు కాబడ్డాయి | |
| 16. | **ఆర్ఐడిఎఫ్ పథకాలు**<br>నాబార్డు సహాయంతో రోడ్లు | ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం రవాణా సదుపాయం లేని గిరిజన ఆవాసాలకు రవాణా సదుపాయం కల్పించుట | 0.00 | 7.50 | (96) కి.మీ. రోడ్లు గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి చేయుట | మెరుగైన రవాణా సౌకర్యం కల్పించుట | నాబార్డు షెడ్యూల్డు కనుగుణంగా పనులు పూర్తి | గిరిజన ప్రాంతాల్లో టెండర్లకు తగిన ప్రతిస్పందన రాక పోవడం. |
| 17. | సమీకృత గురుకుల పాఠశాలలకు భవన నిర్మాణం | అదనపు మౌలిక వసతులు మరియు కనీస అవసరాలకు సంబంధించిన పనులు చేపట్టడం ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం. | 0.00 | 12.00 | ఆశ్రమ పాఠశాలల్లో డార్మిటరీ మరియు పారిశుద్ధ్య బ్లాకుల వసతుల కల్పన | అదనపు సదు పాయాల వల్ల విద్యార్థుల నిలకడ మెరుగవుతుంది. | నిర్దేశిత కాల వ్యవధిలో పూర్తి చేయుట. | గిరిజన ప్రాంతాల్లో టెండర్లకు తగిన ప్రతిస్పందన రాక పోవడం. |

(రూపాయలు కోట్లలో)

| వ. సంఖ్య. | పథకం / కార్యక్రమం | పథకం ఉద్దేశ్యం / షరతు | 2016-17 మంజూరు కేటాయింపులు (రూ. కోట్లలో) | | అందించబడే సేవలు | ఆశించిన ఫలితాలు | కాలనిర్దేశం | ఎదురుకాగల ఇబ్బందులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర | ప్రణాళిక | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 18. | గోదాములు మరియు స్టోరేజి పాయింట్లు | ఈ పథకం యొక్క లక్ష్యం గిరిజన సహకార సంస్థకు శాశ్వత గోదాములు నిల్వ వసతులు కల్పించుట | 0.00 | 0.50 | (21) గోదాములు మరియు స్టోరేజి పాయింట్ల నిర్మాణ పనుల పూర్తి | జిసిసి సేకరించిన చిన్నతరహా అటవీ మరియు వ్యవసాయ ఉత్పత్తుల నిల్వకు శాశ్వత గోదాములు | నిర్దేశిత కాల వ్యవధిలో పూర్తి చేయుట. | గిరిజన ప్రాంతాల్లో టెండర్లకు తగిన ప్రతిస్పందన రాక పోవడం. |
| 19. | గిరిజన విద్యాసంస్థల్లో తాగునీరు మరియు పారిశుద్ధ్యం | గిరిజన విద్యాసంస్థల్లో అవసరాన్ని బట్టి తాగునీటి సరఫరా మరియు పారిశుద్ధ్య నిర్వహణ ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. | 0.00 | 10.00 | వసతి గృహాలు మరియు ఆశ్రమ పాఠశాలల్లో పారిశుద్ధ్య బ్లాకులు మరియు మంచినీటి సరఫరా | మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ మరియు తాగునీటి సరఫరా | నిర్దేశిత కాల వ్యవధిలో పూర్తి చేయుట. | గిరిజన ప్రాంతాల్లో టెండర్లకు తగిన ప్రతిస్పందన రాక పోవడం. |
| 20. | **కేంద్ర ప్రభుత్వ సహాయంతో చేపట్టే రాష్ట్ర ప్రభుత్వ పథకాలు** అధికరణం 275 (1) కింద చేపట్టే పథకాలు | గిరిజన ప్రాంతాల మౌలిక సదుపాయాల్లో గల కీలక అంతరాలను పూరించడానికి మౌలిక సదుపాయాల అభివృద్ధి కల్పన మరియు 4 ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల కొనసాగింపు, (10) ఏకలవ్య పాఠశాలలకు భవన నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల కల్పన | 0.00 | 81.16 | (4) ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల్లో (1,680) మంది విద్యార్థుల కొనసాగింపు పరిపాలనా కార్యాలయాల్లో విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పన | విద్యా సంస్థలకు సదుపాయాలు వల్ల విద్యార్థులు పాఠశాలల్లో చదువును కొనసాగిస్తారు. మౌలిక సదుపాయాల కల్పనలో కీలక అంతరాల తొలగింపు. | నిర్దేశిత కాల వ్యవధిలో పూర్తి చేయుట. | |

(రూపాయలు కోట్లలో)

| వ. సంఖ్య. | పథకం / కార్యక్రమం | పథకం ఉద్దేశ్యం / షరతు | 2016-17 మంజూరు కేటాయింపులు (రూ. కోట్లలో) | | అందించబడే సేవలు | ఆశించిన ఫలితాలు | కాలనిర్దేశం | ఎదురుకాగల ఇబ్బందులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర | ప్రణాళిక | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 21. | మరింత బలహీన గిరిజ తెగలకు అభివృద్ధి ప్రణాళిక | మరింత బలహీన గిరిజన తెగలకు అభివృద్ధి పరచడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకం | 0.00 | 30.00 | ఈ పథకం కింద మౌలిక సదుపాయాల్లో ఉన్న కీలక అంతరాలను తొలగించి, జనావాసాల అభివృద్ధి, జీవనోపాధి పథకాల కోసం | తద్వారా దారిద్ర్య స్థాయి తగ్గింపు, ఆదాయాల పెరుగుదల | మే-2016 కల్లా కార్యాచరణ ప్రణాళికల ఆమోదం, నిర్ణీత షెడ్యూలు ప్రకారం పథకం అమలు<br>జనవరి 2017లో మూల్యాంకనం<br>తదుపరి అంతరాల గుర్తింపు, ఫిబ్రవరి 2017లో తదుపరి కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన | |
| 22. | వనబంధు కల్యాణ యోజన | అన్ని గిరిజన జనావాసా ల్లోనూ సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం కోసం ఉద్దేశించబడ్డ భారత ప్రభుత్వ పథకం | 0.00 | 8.47 | గిరిజన విద్యార్థులకు కనీస సదుపాయాలు కల్పించటం<br>పేద గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగు పరచడం | దారిద్ర్యస్థాయి తగ్గింపు ఆదాయాల పెరుగుదల | మే-2016 కల్లా కార్యాచరణ ప్రణాళిక ఆమోదం<br>జూన్-2016 కల్లా పథకాల మంజూరు<br>మార్చి 2017 కల్లా | |
| 23. | **ఇతర పథకాలు**<br>అటవీ హక్కుల చట్టం | అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న షెడ్యూలు తెగలు మరియు ఇతర పరంపరాగత అటవీ వాసులు అటవీ హక్కులను గుర్తించడం ఈ పథకం ఉద్దేశ్యం | 0.00 | 3.50 | ఈ చట్టం కింద అటవీ నివాసులైన షెడ్యూలు తెగల వారు కుటుంబానికి (10) ఎకరాల వరకు హక్కులు పొందుతారు | భూమి హక్కులు తద్వారా అటవీ ప్రాంతాల్లోని గిరిజనుల స్థితి గతులు మెరుగు | పథకాల అమలు పూర్తి<br>గ్రామ సభల్లో అందిన దరఖాస్తుల ప్రకారం | |

(రూపాయలు కోట్లలో)

| వ. సంఖ్య. | పథకం / కార్యక్రమం | పథకం ఉద్దేశ్యం / షరతు | 2016-17 మంజూరు కేటాయింపులు (రూ. కోట్లలో) | | అందించబడే సేవలు | ఆశించిన ఫలితాలు | కాలనిర్దేశం | ఎదురుకాగల ఇబ్బందులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర | ప్రణాళిక | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 24. | కులాంతర వివాహాల ప్రోత్సాహక నిధి | కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రోత్సాహక ఆర్థిక సహాయం సమకూర్చటం. | 0.00 | 0.80 | (160) జంటలకు ప్రోత్సాహకాలు అందించుట. | సాంఘిక అవరోధాలను అధిగమించడం. | అవసరమైనప్పుడు సహాయం అందించుట. | |
| 25. | గిరిజన కుటుంబాలకు నెలవారీ కరెంటు బిల్లుల నుండి వెసులుబాటు | గిరిజన కాలనీలలోని నెలకు 50 యూనిట్ల లోపు కరెంటు వినియోగించే గిరిజన కుటుంబాలకు కరెంటు బిల్లులను ప్రభుత్వమే చెల్లించుట ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. | 0.00 | 25.00 | 50 యూనిట్ల లోపు కరెంటు వినియోగించిన గిరిజన కుటుంబాలకు చార్జీల చెల్లింపు | గిరిజన కుటుంబాలకు ఆర్థిక లబ్ది | ఏడాది పొడుగున అమలు | |
| 26. | గిరి పుత్రికా కళ్యాణ పథకం | అవివాహిత గిరిజన యువతులకు వివాహ సమయంలో ఆర్థిక వెసులుబాటు కల్పించడం ఈ పథకం యొక్క ఉద్దేశ్యం. | 0.00 | 7.50 | (1,500) మంది అవివాహిత గిరిజన యువతులకు వివాహ సమయంలో ఒక్కొక్కరికి రూ.50,000/- ఆర్థిక సహాయం | 1500 మంది గిరిజన యువతులకు ఆర్థిక లబ్ధి | స్వీకరించిన దరఖాస్తులను బట్టి | |
| 27. | గిరిజన సాంస్కృతిక మరియు శిక్షణ సంస్థకు ఆర్థిక మద్ధతు | ఈ పథకం ద్వారా గిరిజన సాంస్కృతిక మరియు శిక్షణ సంస్థకు వివిధ రకాల పరిశోధనల నిమిత్తం ఆర్థిక మద్దతు | 0.00 | 1.00 | గిరిజన సంస్కృతిపై పరిశోధనలు మరియు సాంస్కృతిక సంబంధమైన కార్యక్రమాలు | వివిధ గిరిజన సంస్కృతులపై పరిశోధన, అధ్యయనం | ఏడాది పొడుగున అమలు | |

(రూపాయలు కోట్లలో)

| వ. సంఖ్య. | పథకం / కార్యక్రమం | పథకం ఉద్దేశ్యం / షరతు | 2016-17 మంజూరు కేటాయింపులు (రూ. కోట్లలో) | | అందించబడే సేవలు | ఆశించిన ఫలితాలు | కాలనిర్దేశం | ఎదురుకాగల ఇబ్బందులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర | ప్రణాళిక | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 28. | గిరిజన ఉపప్రణాళిక అమలుకై నిర్వహణ మద్దతు | గిరిజన ఉపప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయడానికి నోడల్ శాఖ అయినటువంటి గిరిజన సంక్షేమశాఖకు అవసరమైన సాంకేతిక మరియు నిర్వహణ మద్దతు అందించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. | 0.00 | 5.00 | గిరిజన ఉపప్రణాళిక అమలుకు గిరిజన సంక్షేమ శాఖను పూర్తి స్థాయిలో బలోపేతం చేయడం | సమర్థవంతమైన ఉప ప్రణాళిక అమలు. | ఏడాది పొడుగున అమలు | |
| 29. | ప్రజారోగ్యం & గిరిజన సామాజిక ఆరోగ్య కార్యక్రమాలు | గిరిజన సంక్షేమ శాఖ గిరిజనుల ఆరోగ్యానికి సంబంధించిన పథకాలను అమలు, సామాజిక ఆరోగ్య కార్యకర్తల నెలవారీ గౌరవ వేతనాలు మరియు ప్రజారోగ్య సంస్థల నిర్వహణ | 0.62 | 5.00 | (5,256) మంది సామాజిక ఆరోగ్య కార్యకర్తలకు నెలనెలా గౌరవ వేతనం చెల్లింపు | తద్వారా గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు మెరుగుపడతాయి | ఏడాది పొడుగున అమలు | |
| 30. | అటవీ రెంటల్స్ | గిరిజనుల నుండి గిరిజన కార్పొరేషన్ సేకరిస్తున్న చిన్న తరహా అటవీ ఫలసాయం విలువలో 15% ఫారెస్టు రెంటల్స్‌కై అటవీ శాఖకు చెల్లించుట ఈ పథకం ఉద్దేశ్యం | 0.00 | 28.00 | రెంటల్స్ చెల్లించటం ద్వారా లక్ష్యాల మేరకు గిరిజనుల నుండి చిన్నతరహా అటవీ ఫలసాయాన్ని సేకరించటం జరుగుతుంది. | తద్వారా అటవీ ఫలసాయం సేకరణ సజావుగా జరుగుతుంది | ఏడాది పొడుగున అమలు | |

(రూపాయలు కోట్లలో)

| వ. సంఖ్య. | పథకం / కార్యక్రమం | పథకం ఉద్దేశ్యం / షరతు | 2016-17 మంజూరు కేటాయింపులు (రూ. కోట్లలో) | | అందించబడే సేవలు | ఆశించిన ఫలితాలు | కాలనిర్దేశం | ఎదురుకాగల ఇబ్బందులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర | ప్రణాళిక | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 31. | గిరిజన జనావాసాల వ్యవసాయ పంపుసెట్ల విద్యుద్దీకరణ, గిరిజన విద్యాలయాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు నెలకొల్పడం | విద్యుద్దీకరింపబడని గిరిజన షెడ్యూల్డు తెగల జనావాసాలను విద్యుద్దీకరించడం, షెడ్యూల్డు తెగల లబ్ధిదారులకు చెందిన వ్యవసాయ పంపుసెట్లకు కరెంటు కనెక్షన్ మరియు గిరిజన విద్యాలయాల్లో ట్రాన్స్‌పార్మర్లు ఏర్పాటు చేయడం | 0.00 | 20.00 | (500) గిరిజన జనావాసాల విద్యుద్దీకరణ (5000) గిరిజనుల వ్యవసాయ పంపుసెట్లకు కరెంటు కనెక్షన్లు | గిరిజనులకు మెరుగైన జీవనస్థితి గతులు (10,000) హెకార్టర్ల గిరిజన సాగుభూమికి సాగునీటి సదుపాయం | ఏడాది పొడుగున అమలు | |
| 32. | గిరిజన ఉపప్రణాళికపై జాగృతికలిగించడం | ఉపప్రణాళిక పట్ల జాగృతి కలిగించడం కోసం, వివిధ ప్రచార కార్యక్రమాలు, సమావేశాలు, వర్క్‌షాపులు నిర్వహించడం ఈ పథకం ఉద్దేశ్యం | 0.00 | 5.00 | ప్రచార కార్యక్రమాలు అధికారులకు శిక్షణ, ప్రజాప్రతినిధులకు శిక్షణ | తద్వారా ఉపప్రణాళికా నిధులు సమర్ధవంతంగా వినియోగించ బడతాయి | ఏడాది పొడుగున అమలు | |
| 33. | నాబార్డు సహాయంతో గురుకుల పాఠశాలలకు భవన సదుపాయం | గిరిజన గురుకుల పాఠశా లలకు మౌలిక సదుపాయాల కల్పన ఈ పథకం ఉద్దేశ్యం | 0.00 | 30.00 | నాబార్డు సహాయంతో (10) గురుకుల పాఠశాలల్లో (100) తరగతి గదులు, (1000) బాత్‌రూమ్‌లు మరియు మరుగుదొడ్ల నిర్మాణం | తద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు ఏర్పడతాయి | నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం పనులు పూర్తి | గిరిజన ప్రాంతాల్లో టెండర్లకు సరైన స్పందన లేకపోయే పరిస్థితి ఉండవచ్చు |

# కేటాయింపు, సాధించబడే లక్ష్యాలు, ఫలితాలు

## (బి) ఇంజనీర్-ఇన్-ఛీఫ్, గిరిజన సంక్షేమ శాఖ

(రూపాయలు కోట్లలో)

| వ. సంఖ్య. | పథకం / కార్యక్రమం | పథకం ఉద్దేశ్యం / షరతు | 2016-17 మంజూరు కేటాయింపులు (రూ. కోట్లలో) | | అందించబడే సేవలు | ఆశించిన ఫలితాలు | కాలనిర్దేశం | ఎదురుకాగల ఇబ్బందులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర | ప్రణాళిక | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1. | **2225-షెడ్యూల్డు కులాలు, జాతులు ఇతర వెనుకబడిన తరగతుల సంక్షేమం**<br>ప్రధాన కార్యాలయం | గిరిజన సంక్షేమ ముఖ్య ఇంజనీరు కార్యాలయం ఈ పథకం కిందికి వస్తుంది. ముఖ్య ఇంజనీరు గిరిజన సంక్షేమ శాఖ నిర్మాణ పనులకు అవసరమైన సాంకేతిక మార్గ దర్శకత్వం, పర్యవేక్షణ చేయడమే కాకుండా మొత్తం ఇంజనీరింగ్ శాఖకు అధిపతిగా వ్యవహరిస్తారు. | 2.74 | 0.00 | (1) సర్కిల్ కార్యాలయం<br>(7) డివిజన్ కార్యాలయాల వార్షిక తనిఖీ నెలవారీ సమీక్షా సమావేశాలు<br>(7) ఇంజనీరింగ్ డివిజన్ల అంతర్గత ఆడిట్<br>క్వాలిటీ కంట్రోల్ | మెరుగైన పని సామర్థ్యము మరియు గుణాత్మకత సాధించడం. | ఈ కార్యక్రమాలు ఏడాది పొడుగునా జరుగుతాయి. | |
| 2. | ప్రాంతీయ మరియు జిల్లా కార్యాలయాలు | సూపరింటెండింగ్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో (1) సర్కిల్ కార్యాలయం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో (7) డివిజన్ కార్యాలయాలు పని చేస్తాయి. | 16.60 | 0.00 | అన్ని నిర్మాణ కార్యక్రమాల నిర్వహణ మరియు పర్యవేక్షణ | మెరుగైన పని సామర్థ్యము | ఈ కార్యక్రమాలు ఏడాది పొడుగునా జరుగుతాయి. | డిప్యూటీ ఇంజనీరు (2) మరియు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (40) స్థాయిలో ఖాళీలు |

# మూడవ అధ్యాయము

# చేపట్టిన సంస్కరణలు, ప్రత్యేక చర్యలు

సామాజిక, మహిళా సాధికారిత, ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం, ఇతర ప్రత్యామ్నాయ యంత్రాంగం, విధానాల వికేంద్రీకరణ మొదలైన రంగాలలో గిరిజన సంక్షేమ శాఖ ఈ క్రింది సంస్కరణలు, ప్రత్యేక చర్యలు చేపట్టింది.

## 3.1 సామాజిక, మహిళా సాధికారత ప్రక్రియ

1. **గిరిజన ఉపప్రణాళిక పైన చారిత్రాత్మక చట్టము :** ప్రభుత్వం గిరిజన ఉపప్రణాళికను సమర్ధవంతంగా అమలు చేయడం కోసం ఆంధ్రప్రదేశ్ ఎస్.సి. ఎస్.పి. మరియు టిఎస్పి (ప్రణాళిక, కేటాయింపు మరియు ఆర్థిక వనరుల వినియోగం) చట్టం 2013 (2013లో మొదటి చట్టం) పేరిట ఒక చారిత్రాత్మక చట్టాన్ని తీసుకు వచ్చింది.

   ఈ చట్టం ప్రకారం గౌరవ గిరిజన సంక్షేమ శాఖామాత్యుల అధ్యక్షతన ఒక నోడల్ ఏజెన్సీ మరియు గౌరవ ముఖ్యమంత్రి వర్యుల అధ్యక్షతన ఎస్‌సి మరియు ఎస్‌టిల అభివృద్ధి కోసం ఒక రాష్ట్రమండలి ఏర్పాటయింది.

   ఆయా శాఖల వారీగా ఆయా పథకాల కింద చేపట్టబోయే కార్యక్రమాలను నోడల్ ఏజెన్సీ మదింపు చేసి రాష్ట్ర గిరిజన ఉపప్రణాళికను రాష్ట్రమండలి ఆమోదానికి సమర్పించనుంది. అంతేగాక సిజిజి ద్వారా ఒక వెబ్ పోర్టల్‌ను రూపొందించి శాఖల వారీగా ఉపప్రణాళిక కింద అమలు చేస్తున్న పథకాల వివరాలను లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్ ద్వారా పొందుపరచడానికి ప్రయత్నం జరుగుతోంది.

2. **ప్రపంచ ఆదివాసి దినోత్సవము :** గిరిజన సంక్షేమ చరిత్రలోనే మొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవము 2014ను విశాఖపట్నంలో 9-8-2014న ఘనంగా నిర్వహించింది. తదుపరి 2015లో ప్రపంచ ఆదివాసి దినోత్సవము గిరిజనుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం కోసం విశాఖపట్టణంలోనే కాక అన్ని ఐటిడిఏ మరియు జిల్లా ప్రధాన కార్యాలయాల్లో కూడా నిర్వహించడం జరిగింది.

3. **అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలు :** ఆంధ్రప్రదేశ్‌కి చెందిన గిరిజనుల సామాజిక సమస్యలను పరిష్కరించడం కోసం బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన ప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ అల్లూరి సీతారామరాజు చేసిన బలిదానాన్ని స్మరించుకొంటూ వారి జయంతి ఉత్సవాలను నిర్వహించడమైనది. మరియు ప్రతి సంవత్సరం జులై 4ను రాష్ట్ర స్థాయి ఉత్సవంగా నిర్వహించడానికి నిర్ణయించనైనది. మరియు ఈ జులై 4 రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో, ఐటిడిఏ స్థాయిలో మరియు అన్ని విద్యా సంస్థలలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రీ అల్లూరి సీతారామరాజు స్మారక గిరిజన మ్యూజియంను విశాఖపట్టణంలో మంజూరు చేసింది.

4. **ఐటిడిఏలను బలోపేతం చేయటం :** గిరిజన ఉపప్రణాళిక చట్టం నేపథ్యంలో, ఐటిడిఏలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం సమగ్రమైన ఉత్తర్వులను జి.ఓ.నెం. 57 తేది : 1-3-2014న జారీ చేయడమైనది. ఈ ఉత్తర్వులు ప్రాజెక్టు అధికారులు ఐటిడిఏలలో వారి వారి బాధ్యతలను మెరుగైన పద్ధతిలో నిర్వహించడానికి దోహదపడతాయి.

5. **వసతి గృహాలను గురుకుల పాఠశాలలగా ఉన్నతీకరించడం :** ప్రస్తుతం రెండు లక్షల మంది గిరిజన విద్యార్థులకు గుణాత్మక విద్య గురుకుల తరహాలో అందించబడుతున్నది. అందరూ విద్యార్థులకు గురుకుల తరహా విద్యను అందించడం కోసం దశల వారీగా హాస్టళ్ళను గురుకుల పాఠశాలలుగా ఉన్నతీకరించడం జరుగుతుంది. ఇందుకు గాను 2015-16 సంవత్సరంలో (8) జిల్లాల్లో (50) గురుకుల పాఠశాలలను మంజూరు చేయటం జరిగింది.

6. **గిరిజనుల కోసం (10) ఏలకవ్య గురుకుల పాఠశాలలు :** (5,400) మంది గిరిజన విద్యార్థులకు లబ్ధి చేకూర్చే విధంగా (10) ఏకలవ్య గిరిజన గురుకుల పాఠశాలలను మంజూరు చేయటం జరిగింది. వీటికి ఒక్కొక్క దానికి రూ. 12.00 కోట్లు చొప్పున మొత్తం రూ. 120 కోట్ల మేరకు భవన నిర్మాణాన్ని కూడా మంజూరు చేయటం జరిగింది.

7. **ప్రత్యేక డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ :** షెడ్యూల్డు ప్రాంతాల్లోని ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కోసం ప్రత్యేక డిఎస్సీ నిర్వహించటం జరిగింది. అర్హులైన స్థానిక గిరిజన అభ్యర్థులతో (301) ఖాళీలు నింపడం జరిగింది. బోధన ప్రక్రియ సజావుగా సాగడం కోసం (1288) మంది సిఆర్‌టిల సేవలను వినియోగించుకోవడం జరుగుతున్నది. ఇదికాక తూర్పుగోదావరి జిల్లాలో చేరిన (4) మండలాల్లోని (285) ఉపాధ్యాయ ఖాళీలను, పశ్చిమ గోదావరి జిల్లాలోని (2) మండలాల్లోని (24) ఉపాధ్యాయ ఖాళీలలో కూడా ప్రత్యేక డిఎస్సీ ద్వారా నింపే ప్రక్రియ మొదలైంది.

8. **ఎన్‌టిఆర్ విద్యోన్నతి :** దేశ వ్యాప్తంగా ప్రతిష్ఠనార్జించిన (5) సంస్థల్లో సివిల్ సర్వీస్ పరీక్షలకు శిక్షణ పొందడానికి (98) మంది గిరిజన అభ్యర్థులను పంపించడం జరిగింది. ఒక్కొక్క అభ్యర్థి మీద రూ. 2.00 లక్షల వరకు మంజూరు చేయడం జరిగింది.

9. **గిరి పుత్రిక కళ్యాణ పథకం :** గౌరవనీయ ముఖ్యమంత్రి గారు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ప్రకటించిన విధంగా పెళ్లి కాని గిరిజన యువతులకు వివాహ సమయంలో ఆర్థిక వెసులుబాటుకై ఒక్కొక్కరికి రూ. 50,000/- ఏకమొత్తం ఆర్థిక సహాయం అందచేయుటకు 'గిరి పుత్రిక కళ్యాణ పథకము' అమలు చేయుటకు జి.ఓ.ఎం. ఎస్.నెం. 12 తేది : 20-02-2015 ద్వారా ఉత్తర్వులు జారీ చేయడమైనది.

10. **ట్రైకార్ పథకాల అమలుకు సమగ్ర ఉత్తర్వులు :** ట్రైకార్ కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయటం కోసం సమగ్ర ఉత్తర్వులను ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య. 31, తేది : 1.6.2015 ప్రకారం జారీ చేయడం జరిగింది. గిరిజనులకు నాణ్యమైన పథకాలు అమలు చేయడం కోసం ఒక్కొక్క యూనిట్ మీద ఇచ్చే సబ్సిడీని రూ. 1.00 లక్ష వరకు పెంచడం జరిగింది.

**11. ఎన్ఎస్‌టిఎఫ్‌డిసి ఋణ సదుపాయం పునరుద్ధరణ :** ఎక్కువ ఆర్థిక విలువ కలిగిన ఆర్థిక సహాయ పథకాలను అమలు చేయటానికి ఎన్ఎస్‌టిఎఫ్‌డిసి నుంచి గిరిజనులకు అందే ఋణ సదుపాయాన్ని పునరుద్ధరించటం జరిగింది. ఇందుకు గాను రూ. 40.00 కోట్ల మేరకు ప్రభుత్వం గ్యారంటీ సదుపాయం కల్పించింది.

**12. విశాఖపట్టణం జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో కాఫీ అభివృద్ధి పథకం :** గౌరవనీయ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు (7) సంవత్సరాల కాలంలో పాడేరు గిరిజన ప్రాంతాల్లో లక్ష ఎకరాల మేరకు కాఫీ తోటలు పెంచడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగింది. ఆ ప్రణాళికలను పదేళ్ల కాలంలో అమలయ్యే విధంగా రూ. 526.16 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య. 33, గి.సం. (టిఎస్‌పి) తేది : 3.6.2015 ప్రకారం ఆమోదించటం జరిగింది. కాఫీ తోటల విస్తరణ, పునరుద్ధరణ, సేంద్రీయ వ్యవసాయ ధృవీకరణ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ సహాయం ఈ ప్రాజెక్టులో ముఖ్యాంశాలు.

**13. నైపుణ్యాభివృద్ధి కోసం యూత్ ట్రైనింగ్ సెంటర్లు :** గిరిజన యువతకు వృత్తిపరమైన నైపుణ్యాలు కల్పించడం కోసం గిరిజన ప్రాంతాల్లో (28) యూత్ ట్రైనింగ్ సెంటర్లు మంజూరయ్యాయి. ప్రతి యూత్ ట్రైనింగ్ సెంటర్లో ట్రైనింగ్ హాళ్లు, ఎప్పుడైనా సరే (200) మంది యువతకు వసతి కల్పించగల డార్మిటరీలు ఏర్పాటు చేయబడుతున్నాయి. ఈ యూత్ ట్రైనింగ్ కేంద్రాలన్నీ స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా పనిచేస్తాయి. ఇందుకు గాను మార్గనిర్దేశక సూత్రాలు ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య. 30, గి.సం. (జిసిసి) తేది : 29.5.2015 ప్రకారం జారీ చేయబడ్డాయి. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. ఒక్కొక్క సెంటర్ నిర్మాణానికి రు. 3.50 నుంచి రూ. 4.50 కోట్ల వరకు వ్యయం అవుతుంది. ఇప్పటి దాకా (21) యూత్ ట్రైనింగ్ సెంటర్లు నిర్మాణం పూర్తి గావించబడినవి, (3) పురోగతిలో నున్నవి. మిగిలిన (4) చేపట్టవలసి ఉంది.

**14. వృద్ధాప్య పెన్షన్లకు వయోపరిమితి తగ్గింపు :** మరింత బలహీనులైన గిరిజన తెగల వారి విషయంలో వృద్ధాప్య పెన్షన్లు పొందడానికి వయో పరిమితిని ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య. 157, గ్రామీణాభివృద్ధిశాఖ తేది : 16.12.2014 ప్రకారం 50 సంవత్సరాలకు తగ్గించడం జరిగింది.

**15. గిరిజన కుటుంబాలకు విద్యుచ్ఛక్తి వాడకం చెల్లింపుల్లో వెసులుబాటు :** నెలకు 50 యూనిట్ల కన్నా తక్కువ వినియోగించే గిరిజన కుటుంబాలకు విద్యుత్ బకాయిల చెల్లింపు నిమిత్తమై ప్రభుత్వం ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య. 80, సాం.సం. (గి.సం.బడ్జెటు.1) తేది : 28.9.2013 ప్రకారం ఉత్తర్వులు జారీ చేసింది. దళితుల మరియు గిరిజనుల అభివృద్ధి కొరకు గౌరవనీయ ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన ఏర్పాటైన రాష్ట్ర కౌన్సిల్ 27.12.2014న ఈ పథకాన్ని ఆమోదించి, ప్రభుత్వ ఉత్తర్వులు 61, గి.సం. (టిఎస్‌పి) తేది : 20.2.2015 ప్రకారం 2014-15 నుంచి అమలు చేయటానికి ఆదేశాలు జారీ చేయడమైనది. ఈ పథకం కింద లక్ష గిరిజన కుటుంబాల దాకా లబ్ధిపొందుతాయి.

**16. వనబంధు కల్యాణయోజన :** 2014-15 సం॥లో ఐటిడిఏ పాడేరు పరిధిలోని జి.మాడుగల మండలంలోను, 2015-16లో రాష్ట్రం అంతటా వనబంధు కల్యాణయోజన కార్యక్రమం అమలు చేయబడింది.

**17. గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థకు సహాయం :** పరిశోధన, అధ్యయనాలు చేపట్టడానికి గిరిజన సంస్కృతిని పరిరక్షించి సంబంధిత కార్యక్రమాలు చేపట్టడానికి గిరిజన సాంస్కృతిక పరిశోధన మరియు శిక్షణా సంస్థకు రూ. 0.50 కోట్ల మేరకు సహాయం అందించబడింది.

**18. గిరిజన ఉపప్రణాళిక అమలుకు పరిపాలనా సహకారం :** గిరిజన ఉపప్రణాళికను అమలు చేయటానికి గిరిజన సంక్షేమ శాఖ నోడల్ డిపార్టుమెంట్‌గా వ్యవహరిస్తున్నది. గిరిజన ఉపప్రణాళికను సమర్ధవంతంగా అమలు చేయడం కోసం ఈ శాఖలో ఒక పరిపాలన మరియు సాంకేతిక సహాయ విభాగాన్ని నెలకొల్పడానికి కన్సల్టెన్సీ ప్రాతిపదికన నిపుణుల సేవలు వినియోగించుకోవటానికి ప్రభుత్వం అనుమతించింది. తద్వారా ప్రధాన కార్యాయంలోనూ, జిల్లాల్లోనూ కూడా గిరిజన ఉపప్రణాళిక రూపకల్పన మరియు సమీక్ష బలపడతాయి.

**19. గిరిజన ఉపప్రణాళిక అమలుకు నియమావళి :** షెడ్యూల్డు కులాల మరియు షెడ్యూల్డు తెగల ఉపప్రణాళికా చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయటం కోసం ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య. 23, గి.సం. (టిఎస్‌పి) తేది : 28.4.2015 ప్రకారం నియమావళి జారీ చేయటమైనది.

**20. గిరిజన సామాజిక ఆరోగ్య కార్యక్రమం :** గిరిజన ప్రాంతాల్లో (5,256) మంది సామాజిక ఆరోగ్య కార్యకర్తలు రూ. 400 నెలవారీ గౌరవ వేతనం మీద పనిచేస్తున్నారు. వీరి గౌరవ వేతనాన్ని సకాలంలో చెల్లించటం కోసం 2015-16 నుండి గిరిజన సంక్షేమ శాఖ బడ్జెటులో కేటాయింపులు చేయవలసిందిగా గిరిజన ఉపప్రణాళిక నోడల్ ఏజెన్సీ 5.12.2014న జరిగిన సమావేశంలో ఆదేశించింది. 2016-17లో ఇందుకు గాను రూ. 5.00 కోట్లు కేటాయించడం జరిగింది.

**21. తూర్పుగోదావరిలో చేరిన 4 మండలాలకు చింతూరు వద్ద కొత్త ఐటిడిఏ ఏర్పాటు :** ఖమ్మం జిల్లా నుండి తూర్పుగోదావరి జిల్లాలో చేరిన 4 మండలాల్లోని గిరిజనుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడం కోసం చింతూరు వద్ద కొత్త ఐటిడిఏను ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య. 93, గి.సం. (జిసిసి) తేది : 3.12.2015 ప్రకారం మంజూరు చేయడం జరిగింది.

**22. డిఆర్‌డిపోలు చౌకధరల దుకాణాల తరహాలో పనిచేయనున్నాయి :** చాలా కాలంగా సేల్స్‌మెన్ పోస్టులు నింపబడనందువల్ల ఖాళీగా ఉన్న (322) డిఆర్‌డిపోలు మైదాన ప్రాంతాల్లోని చౌకధరల దుకాణాల తరహాలో పనిచేసే విధంగా ప్రభుత్వం ఉత్తర్వుల సంఖ్య. 102, గి.సం. (జిసిసి) తేది : 11.12.2015 ప్రకారం ఉత్తర్వులు ఇచ్చింది.

**23. జిసిసి ఉత్పత్తులకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ :** జిసిసి తయారు చేస్తున్న (13) ఉత్పత్తులకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ లభించింది. వీటికి సంబంధించిన లేబిలింగ్, ప్రచార సన్నాహాలు మొదలయ్యాయి.

**24. శ్రీ అల్లూరి సీతారామరాజు స్మారక గిరిజన మ్యూజియం :** విశాఖపట్టణంలో రూ. 20.00 కోట్ల అంచనా వ్యయంతో శ్రీ అల్లూరి సీతారామరాజు స్మారక గిరిజన మ్యూజియంను మంజూరు చేయడం జరిగింది.

**25. గిరిజన భవనాలు :** (13) జిల్లా కేంద్రాల్లోనూ ఒక్కొక్కటి చొప్పున (13) గిరిజన భవనాలను మంజూరు చేయటం జరిగింది. ఒక్కొక్క భవనానికి అంచనా వ్యయం రూ. 1.35 కోట్ల చొప్పున మొత్తం రూ. 17.55 కోట్లు

మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య. 321, గి.సం. (టిఎస్‌పి) తేది : 24.7.2015 ప్రకారం జారీ చేయడం జరిగింది.

**26.** **మిని ఆడిటోరియంలు :** (7) ఐటిడిఏ జిల్లాల్లో సాంస్కృతిక సమావేశాలు, శిక్షణా తరగతులు నిర్వహించడం కోసం (7) మిని ఆడిటోరియాలు మంజూరు చేయడం జరిగింది. మొత్తం రూ.7.00 కోట్ల మేరకు మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య. 69, గి.సం. (బడ్జెటు) తేది : 17.10.2015 జారీ చేయడం జరిగింది.

**27.** **కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయాలు (కెజిబివిలు) :** గిరిజన స్త్రీ అక్షరాస్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో చదువు మధ్యలో నిలిపివేసిన బాలికలకు మాధ్యమిక స్థాయి విద్యను అందించడం కోసం ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (43) కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయాలను నిర్వహిస్తున్నది.

**28.** **గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థల్లో చేపట్టిన ప్రత్యేక చర్యలు (గురుకులం) :**

గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థల్లో జవాబుదారీ తనం మరియు పారదర్శకతను పెంపొందించడానికీ,గిరిజన విద్యార్థులు, సిబ్బంది పనితీరును రోజువారీగా పర్యవేక్షించడానికి కొన్ని ప్రత్యేక సంస్కరణలు ప్రవేశపెట్టడం జరిగింది. అవి : 46 విద్యా సంస్థల్లో కంప్యూటర్ ఆధారిత అభ్యసన కార్యక్రమం, నిపుణుల ద్వారా లెక్చరర్లకు ఎంసెట్ కోచింగ్‌కు సంబంధించిన శిక్షణ, పాఠశాలల్లో కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థులకు బ్రిడ్జికోర్సు అందించడం, విద్యా నిపుణుల బృందాలతో ఎప్పటికప్పుడు విద్యా సంబంధమైన తనిఖీలు. ఇవికాక, యునిసెఫ్ సహకారంతో బాలికలకు కౌమార సంబంధమైన ఋతు సంబంధ ఆరోగ్యం విషయమై ఎఎన్‌ఎంలకు మరియు కెజిబివి ప్రత్యేక అధికారులకు శిక్షణ కూడా చేపట్టబడింది. 2015-16లో జోనల్ స్థాయి మరియు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లు నిర్వహించడం జరిగింది. వాటిలో (45) గురుకుల పాఠశాలలు, (43) కెజిబివిలకు చెందిన (1,560) గిరిజన విద్యార్థులు ఇంధనశక్తి, విపత్తుల నిర్వహణ, రవాణా, కమ్యూనికేషన్లు, విద్యాసాంకేతికత, పర్యావరణ శాస్త్రం, గణిత నమూనాలకు సంబంధించిన (630) ప్రదర్శన వస్తువులను రూపొందించి ప్రదర్శించారు. అలాగే 2015-16లో జోనల్ స్థాయి మరియు రాష్ట్రస్థాయి గిరిజన క్రీడోత్సవాన్ని కూడా నిర్వహించడం జరిగింది. అందులో జోనల్ స్థాయిలో (5,000) మంది గిరిజన విద్యార్థులు, రాష్ట్రస్థాయిలో (800) మంది విద్యార్థులు పాల్గొన్నారు. కరాడిపత్ సంస్థ ద్వారా (43) గురుకులాల్లో మాజిక్ ఇంగ్లీషు కోర్సును ప్రవేశపెట్టడం జరిగింది. ఇందులో కథలు చెప్పడం ద్వారా, ఉపాధ్యాయులకు బ్రిటీష్ కౌన్సిల్ వారి సహాయంతో ఇంగ్లీషు బోధనలో శిక్షణ ఇవ్వడం ద్వారా ఇంగ్లీషు నైపుణ్యాలు అభివృద్ధి చేయబడతాయి. అలాగే యునిసెఫ్ వారి సహకారంతో పాడేరు గిరిజన ప్రాంతాల్లో గురుకుల విద్యాసంస్థల్లో కౌమారవిద్య, కెరీర్ గైడెన్స్ చేపట్టబడుతున్నాయి. ఇవికాక గురుకులాల ఆర్థిక లావాదేవీలను సక్రమంగా నియంత్రించడానికి ఆన్‌లైన్ ఫైనాన్షియల్ అకౌంటింగ్ సిస్టమ్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది.

## 3.2 ప్రత్యామ్నాయ యంత్రాంగ సేవలు :

**1.** **ఇ-పాస్ :** అన్ని పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్‌ల దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారానే మంజూరు చేసి చెల్లింపును నేరుగా విద్యార్థుల బాంకు ఖాతాల్లోనే జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమం కింద విద్యార్థులకు

చెల్లించవలసిన ట్యూషన్ ఫీజులను సంబంధిత కళాశాలలకే నేరుగా విడుదల చేయడం జరుగుతున్నది. విద్యార్థులకు చెల్లించవలసిన మెస్ ఫీజులు విద్యార్థులకు నేరుగా చెల్లించడం జరుగుతున్నది. శాఖ పరంగా నిర్వహిస్తున్న హాస్టళ్లకు సంబంధించిన నిధులు సంబంధిత హాస్టల్ అకౌంటుకు నేరుగా విడుదల చేయబడుతున్నది.

2. **ఇ-హాస్టళ్లు :** గిరిజన సంక్షేమ హాస్టళ్లల్లో, ఆశ్రమ పాఠశాలల్లో అన్ని కార్యక్రమాలు అనగా పిల్లల హాజరు, భోజన బిల్లులు, కాస్మోటిక్స్ బిల్లుల చెల్లింపు, తనిఖీలు, దుస్తులు, దుప్పట్లు, ప్లేట్లు గ్లాసులు మొదలైన సదుపాయాల పంపిణీ మొదలైన వాటన్నింటిని ఇ-హాస్టల్స్ పేరిట రూపొందించిన ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా పర్యవేక్షించడం జరుగుతున్నది. ఈ అంశాలలో హాస్టళ్ల మరియు ఆశ్రమ పాఠశాలల పనితీరును నెలవారీ గ్రేడింగ్ చేసి ఆ వివరాలను గౌరవనీయ ముఖ్యమంత్రి గారి కోర్ డాష్ బోర్డుకు కూడా అనుసంధాన పరచడం జరుగుతున్నది.

## 3.3 ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం :

1. **పరిపాలన మరియు సాంకేతిక సహాయ విభాగం :** గిరిజనుల అభివృద్ధికి, తక్కిన ప్రాంతాల అభివృద్ధికి మధ్య ఉన్న అంతరాలన గుర్తించి, ఆ అంతరాలను అధిగమించడానికి గిరిజన ఉపప్రణాళిక కింద దీర్ఘకాల ప్రణాళికలను, వార్షిక ప్రణాళికలను రూపొందించడానికి మరియు ఆ ప్రణాళికల అమలుకు అవసరమైన సాంకేతికమైన మార్గదర్శనాన్ని అందించడానికి మరియు అమలును సమీక్షించడానికి ప్రభుత్వం పరిపాలన మరియు సాంకేతిక సహాయ విభాగాన్ని మంజూరు చేసింది. ఇందుకు గాను ప్రణాళికల రూపకల్పనలో, ఇతర సాంకేతిక రంగాల్లో నిపుణులైన వారి సేవలను కన్సల్టెన్సీ ప్రాతిపదికన వినియోగించుకోవటానికి అనుమతించింది.

2. **స్వచ్ఛంద సంస్థలకు సహాయం :** ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో గిరిజనులకు విద్య, వైద్యం, వృత్తి విద్యా కార్యక్రమాలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలకు (యన్‌జిఒ) ఆర్థిక సహాయం అందిస్తున్నది. అలాంటి సంస్థల ప్రతిపాదనలను పరిశీలించి, ఆయా సంస్థల పనితీరును విశ్లేషించి తగిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపేందుకు రాష్ట్ర స్థాయి పరిశీలన కమిటీని ఏర్పాటు చెయ్యడం జరిగింది.

3. **ఉత్తమ పాఠశాలలు** : గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే పథకంలో భాగంగా (3,891) మంది గిరిజన విద్యార్థులకు వివిధ ప్రైవేట్ యాజమాన్యాలు నిర్వహిస్తున్న (62) విద్యా సంస్థల్లో ప్రవేశం కల్పించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (రామంతపూర్, బేగంపేట)లలో (30) గిరిజన విద్యార్థులు ప్రవేశం పొందారు. మరియు 2016-17 నుండి ఈ విధంగా లబ్ధిపొందే అవకాశాన్ని మొత్తం (8,298) మంది విద్యార్థులకు కల్పించడం జరుగుతుంది. మరియు ఈ ఉత్తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరి వివరాలు ఈ-పాస్ ద్వారా ఆన్‌లైన్‌లో పొందుపరచడం జరుగుతున్నది.

4. **కార్పొరేట్ కళాశాలలో ప్రవేశాలు :** ఈ పథకం క్రింద గిరిజన విద్యార్థులను ఉన్నతస్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయడానికి కార్పొరేట్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో చేర్పించటం జరుగుతుంది. 2015-16లో (603) మంది విద్యార్థులను చేర్పించడం జరిగింది. తద్వారా వారు వివిధ రకాల మెడికల్ మరియు ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశం పొందడానికి తమ సామర్థ్యాన్ని పెంపొందించుకొనే అవకాశం లభించింది.

5. **ఎన్‌టిఆర్ విద్యోన్నతి :** గిరిజన బాల బాలికలకు సివిల్ సర్వీసుల కోర్సులలో శిక్షణ అందించే నిమిత్తం వారి పేరొందిన కోచింగ్ సెంటర్లలో శిక్షణ కోసం మరియు ఉద్యోగ అవకాశాలు పెంపొందించే లక్ష్యంతో ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్.నెం. 6 తేది : 23-1-2015న ఉత్వర్వులు జారీ చేసింది.

6. **అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి :** ప్రజ్ఞా పాటవములు కలిగి ఆర్థిక స్తోమత లేని గిరిజన విద్యార్థులకు విదేశాలలోని అత్యుత్తమ యూనివర్శిటీలలో ఉన్నత విద్య అభ్యసించడానికి ఆర్థిక సహాయం అందచేయడం ఈ పథకం లక్ష్యం. ఈ అవకాశాలను మరింత మెరుగుపరచడం కోసం సరళతరమైన మార్గదర్శకాలతో ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్. నెం. 1 తేది : 17-1-2015న సవరించిన ఉత్తర్వులు జారీచేయడమైనది.

## 3.4 అధికార వికేంద్రీకరణ :

1. **సింగిల్‌లైన్ పాలనా విధానం :** గిరిజన ఉపప్రణాళిక ప్రాంతాల అభివృద్ధికి గాను ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారికి చెందిన అధికారాలను ఉపప్రణాళిక ప్రాంతం మేరకు బదలాయించారు. 2005వ సంవత్సరం నుంచి శ్రీశైలం ఐటిడిఎకి కూడా దీనిని విస్తరించారు. అంతేకాక గిరిజన ఉపప్రణాళిక చట్టం నేపథ్యంలో, ఐటిడిఏలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం సమగ్రమైన ఉత్తర్వులను జి.ఓ.నెం. 57 తేది : 1-3-2014న జారీ చేయడమైనది. ఈ ఉత్తర్వులు ప్రాజెక్టు అధికారులు ఐటిడిఏలలో వారి వారి బాధ్యతలను మెరుగైన పద్ధతిలో నిర్వహించడానికి దోహదపడతాయి.

2. **సామాజిక భాగస్వామ్యం :** సామాజిక అభివృద్ధి కార్యక్రమాల్లో, గ్రామస్థాయి ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో రాష్ట్రంలోని గిరిజనుల భాగస్వామ్యం తక్కిన దేశానికే మార్గదర్శకంగా ఉంది. షెడ్యూల్ ప్రాంతాలలో గల గ్రామ సభలకు పంచాయితీరాజ్‌ను విస్తరిస్తున్న చట్టం క్రింద తగిన అధికారాలు దఖలు పరిచే దిశగా నిబంధనలు రూపొందించబడ్డాయి. ఈ చట్టాన్ని అమలు పరచడం కోసం (1586) గ్రామ సభలను షెడ్యూల్డు ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగింది. వీరికి శిక్షణ ఇవ్వటం కోసం శిక్షణ సామాగ్రిని రూపొందించి, శిక్షణ కార్యక్రమాలు మొదలు పెట్టడం జరిగింది. ఇప్పటివరకు సీతంపేటలో (65), పార్వతీపురంలో (88), పాడేరులో (429), కోటరామచంద్రపురంలో (65) మొత్తం (647) గ్రామ సభలకు చెందిన సభ్యులకు శిక్షణ ఇవ్వటం జరిగింది.

3. **అటవీ హక్కుల గుర్తింపు చట్టం - 2006 :** భారత ప్రభుత్వం షెడ్యూల్డు తెగల మరియు ఇతర సాంప్రదాయక అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006ను (చట్టం 2/2007) 31.12.2007 నుండి అమలులోకి తీసుకొని వచ్చింది. ఈ చట్టం క్రింద నియమ నిబంధనలు 1.1.2008 నుండి అమలులోకి వచ్చాయి. ఎవరైతే షెడ్యూల్డు తెగలు కాని లేదా ఇతర సాంప్రదాయక అటవీ నివాసులు కాని తరతరాలుగా అడవులలో నివసిస్తున్నప్పటికీ ఎవరి హక్కులైతే ఇంతవరకు గుర్తింపుకు నోచుకోలేదో వారికి అటువంటి హక్కులు సమకూర్చడం కోసం అవసరమైన ఒక విధి విధానాన్ని నిర్ణయించడం, ఆ హక్కుల్ని గుర్తించడానికి అవసరమైన సాక్ష్యాలను నిర్వచించడం, తద్వారా ఆ హక్కులను వారికి దఖలు పరచడం ఈ చట్టం ఉద్దేశ్యం.

ఈ చట్టం కింద గిరిజనులకు గల అటవీ హక్కులను గుర్తించి, నమోదు చేసి దఖలు పరచడానికి ప్రభుత్వం

అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నది. ఇప్పటి దాకా ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి (1,98,633) ఎకరాల మేరకు (83,874) మంది లబ్ధిదారులకు హక్కు పత్రాలు పంపిణీ చేయబడ్డాయి. అదే విధంగా (4,34,355) ఎకరాలకు సంబంధించిన (1,319) ఉమ్మడి హక్కుల క్రింద సంబంధించిన హక్కు పత్రాలు అందించడమైనది. పెండింగ్‌లో వున్న (23,541) ఎకరాలకు గాను (11,363) మంది లబ్ధిదారులకు మరియు (1,24,059) ఎకరాలకు సంబంధించిన (1,186) ఉమ్మడి హక్కుల కింద హక్కుపత్రాలు పరిష్కరించవలసి ఉంది.

4. **జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీలు :** జిల్లా స్థాయిలో గిరిజన ఉపప్రణాళిక కింద చేపట్టిన వివిధ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుటకు ప్రభుత్వం ఉత్తర్వులు సంఖ్య. 34, తేది : 1.11.2013కు అదనంగా జి.ఓ.ఎం.ఎస్.నెం.6 తేది : 21-2-2014న ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలలో గిరిజన ఉపప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ ఉత్తర్వులు దోహదపడతాయి.

## 3.5 పారదర్శకత :

1. పథకాల అమలులో పారదర్శకతను పెంపొందించుటకు మరియు చివరి లబ్ధిదారుడి వరకు ప్రభుత్వ పథకాలు అందేలా పర్యవేక్షించుటకు సమగ్రంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఉపయోగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.
2. పారదర్శక పరిపాలనలో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ **సమాచార హక్కును** అమలు చేస్తున్నది. ఈ విభాగానికి సంబంధించిన సమాచారాన్ని పౌరులకు అందచేసేందుకు అన్ని స్థాయిల్లో పబ్లిక్ సమాచార అధికార్లను నియమించింది.
3. ప్రజలకు అవసరమైన సమాచారం అందించేందుకు వీలుగా గిరిజన సంక్షేమ శాఖ సొంత **వెబ్‌సైట్‌ను** www.aptribes.gov.in నిర్వహిస్తోంది.
4. ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ (గురుకులం) సొంత వెబ్‌సైట్‌ను www.aptwgurukulam.gov.in నిర్వహిస్తోంది.
5. అన్ని విద్యాసంస్థల పనితీరును portal : http://twhostels.cgg.gov.in/ap/Index.do ద్వారా సమీక్షించడం జరుగుతున్నది.
6. గిరిజన సంక్షేమ శాఖ పోస్టు మెట్రిక్ ఉపకార వేతనాలను **ఆన్‌లైన్ ద్వారా మంజూరు** చేసి మరియు పంపిణీ చేసే విధానాన్ని రాష్ట్రమంతటా అమలు చేస్తున్నది.
7. గిరిజన సంక్షేమ శాఖ ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలను **ఆన్‌లైన్ ద్వారా మంజూరు** చేసి మరియు పంపిణీ చేసే విధానాన్ని రాష్ట్రమంతటా అమలు చేస్తున్నది.
8. గిరిజన ఉపప్రణాళిక పథకాల అమలును http://tspap.cgg.gov.in/FirstPage.do ద్వారా సమీక్షిస్తున్నది.
9. ఆర్థికాభివృద్ధి పథకాల అమలును http://apobmms.cgg.gov.in/ ద్వారా అమలు చేస్తున్నది.
10. గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ తన కార్యక్రమాలను తన సొంత వెబ్‌పోర్టల్ http://www.apgirijan.com// ద్వారా నిర్వహిస్తున్నది.

**11.** ఇంజనీరింగ్ పనులకు సంబంధించిన టెండర్లను **ఇ-ప్రొక్యూర్‌మెంట్** పద్ధతిలో మాత్రమే స్వీకరిస్తున్నారు.

**12.** హార్డ్‌వేర్ సరఫరా : ఏపిటిఎస్ ద్వారా రూ. 88.62 లక్షల విలువ గల (299) కంప్యూటర్లు, (299) ప్రింటర్లు, (299) యుపిఎస్‌లు, (13) లాప్‌టాప్‌లు, (763) టాబ్‌లెట్ పిసిలు, (1,477) ఆండ్రాయిడ్ ఫోన్లు ప్రధాన కార్యాలయంలోనూ, క్షేత్రస్థాయిలోనూ ఉన్న సిబ్బందికీ, ప్రధానోపాధ్యాయులకు, వసతి గృహ సంక్షేమ అధికారులకు సరఫరా చేయటమైనది.

**13.** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి చెందిన అన్ని రకాల ప్రత్యేక చర్యలను చురుగ్గా అమలు చేయడం కోసం (19) మంది సిబ్బందితో కూడిన ప్రాజెక్టు మానిటరింగ్ విభాగాన్ని నెలకొల్పడం జరిగింది.

# నాలుగవ అధ్యాయము

## పూర్వ ప్రగతి సమీక్ష 2013-14

| క్ర. సంఖ్య. | పథకము | కొలమాన సూచికలు | 2013-14 | | హెచ్చుతగ్గులకు కారణాలు |
|---|---|---|---|---|---|
| | | | లక్ష్యం | సాధించినది | |
| I | సిబ్బంది | సిబ్బంది పథకము | | | |
| II | ఆర్థిక సహాయం మరియు సమగ్ర ప్రాంతీయ అభివృద్ధి కార్యక్రమాలు | | | | |
| 1 | ఆర్థిక సహాయ కార్యక్రమాలు | గిరిజన లబ్దిదారుల సంఖ్య | 27098 | 8649 | |
| 2 | మైదాన ప్రాంతాల అభివృద్ధి | గిరిజన లబ్దిదారుల సంఖ్య | 500 | 500 | |
| 3 | అటవీ హక్కుల చట్టం | ఎకరాలు | 5194 | 5194 | |
| 4 | గిరిజన విద్యా సంస్థల నిర్వహణ | | | | |
| | ఎ) మెస్ చార్జీలు | విద్యార్థుల సంఖ్య | 109735 | 109735 | |
| | బి) ఇతర నిర్వహణ ఖర్చులు | విద్యా సంస్థలు | 527 | 527 | |
| III | గురుకుల పాఠశాలలు | | | | |
| 5 | రెసిడెన్షియల్ స్కూళ్లు | విద్యార్థుల సంఖ్య | 40200 | 37960 | |
| 6 | మారుమూల మరియు లోతట్టు ప్రాంతాల గిరిజన గురుకుల పాఠశాలలు | విద్యార్థుల సంఖ్య | 2610 | 2200 | |
| 7 | గిరిజన ఆశ్రమ పాఠశాలలను ప్రతిభా కళాశాలలుగా ఉన్నతీకరించడం | విద్యార్థుల సంఖ్య | 400 | 310 | |
| IV | విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు | | | | |
| 8 | మారుమూల మరియు లోతట్టు ప్రాంతాల గిరిజన గురుకుల పాఠశాలలు | విద్యాలయాల సంఖ్య | 3 | 2 | |
| 9 | పాఠశాల భవన సముదాయాల నిర్మాణం | పనుల సంఖ్య | 235 | 42 | |
| 10 | విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు | పనుల సంఖ్య | 83 | 1 | |

# పూర్వ ప్రగతి సమీక్ష 2013-14

| క్ర. సంఖ్య. | పథకము | కొలమాన సూచికలు | 2013-14 | | హెచ్చుతగ్గులకు కారణాలు |
|---|---|---|---|---|---|
| | | | లక్ష్యం | సాధించినది | |
| V | 13వ ఆర్థిక కమీషన్ గ్రాంటు | | | | |
| 11 | మారుమూల గిరిజన ప్రాంతాల్లో మంచినీటి సరఫరా | పనుల సంఖ్య | 1038 | 276 | |
| 12 | రోడ్ల నిర్వహణ | పనుల సంఖ్య | 30 | 30 | |
| VI | ఇతర పథకాలు | | | | |
| 13 | కులాంతర వివాహాల ప్రోత్సాహకాలు | లబ్దిదారుల సంఖ్య | 100 | 88 | |
| 14 | రాజీవ్ యువకిరణాలు | లబ్దిదారుల సంఖ్య | 8820 | 7365 | |
| 15 | గిరిజన విద్యార్థులకు గుణాత్మక విద్య | విద్యాలయాల సంఖ్య | 331 | 331 | |
| 16 | 8 డిగ్రీ కాలేజీలకు హాస్టల్ బిల్డింగులు | బిల్డింగుల సంఖ్య | 2 | 1 | |

# పూర్వ ప్రగతి సమీక్ష 2014-15

| క్ర. సంఖ్య. | పథకము | కొలమాన సూచికలు | 2014-15 | | హెచ్చుతగ్గులకు కారణాలు |
|---|---|---|---|---|---|
| | | | లక్ష్యం | సాధించినది | |
| I | సిబ్బంది | సిబ్బంది పథకము | | | |
| II | ఆర్థిక సహాయం మరియు సమగ్ర ప్రాంతీయ అభివృద్ధి కార్యక్రమాలు | | | | |
| 1 | ఆర్థిక సహాయ కార్యక్రమాలు | గిరిజన లబ్దిదారుల సంఖ్య | 20299 | 9776 | సవరించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఆన్‌లైన్ రిజస్ట్రేషన్‌లు జనవరి 2015 నుండి ప్రారంభించబడినవి. |
| 2 | మైదాన ప్రాంతాల అభివృద్ధి | గిరిజన లబ్దిదారుల సంఖ్య | 500 | 500 | |
| 3 | అటవీ హక్కుల చట్టం | ఎకరాలు | 3500 | 3386 | |
| 4 | గిరిజన విద్యా సంస్థల నిర్వహణ | | | | |
| | ఎ) మెస్ చార్జీలు | విద్యార్థుల సంఖ్య | 1,10,000 | 1,16,022 | |
| | బి) ఇతర నిర్వహణ ఖర్చులు | విద్యా సంస్థలు | 558 | 558 | ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ముంపు మండలాలతో కలిసి |
| III | గురుకుల పాఠశాలలు | | | | |
| 5 | రెసిడెన్షియల్ స్కూళ్లు | విద్యార్థుల సంఖ్య | 40200 | 39644 | |
| 6 | మారుమూల మరియు లోతట్టు ప్రాంతాల గిరిజన గురుకుల పాఠశాలలు | విద్యార్థుల సంఖ్య | 2610 | 2200 | |
| 7 | గిరిజన ఆశ్రమ పాఠశాలలను ప్రతిభా కళాశాలలుగా ఉన్నతీకరించడం | విద్యార్థుల సంఖ్య | 400 | 310 | |
| IV | విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు | | | | |
| 8 | మారుమూల మరియు లోతట్టు ప్రాంతాల గిరిజన గురుకుల పాఠశాలలు | విద్యాలయాల సంఖ్య | 2 | 2 | |
| 9 | పాఠశాల భవన సముదాయాల నిర్మాణం | పనుల సంఖ్య | 179 | 104 | మిగతా పనులు పురోగతిలో నున్నవి |
| 10 | విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు | పనుల సంఖ్య | 84 | 49 | మిగతా పనులు పురోగతిలో నున్నవి |

# పూర్వ ప్రగతి సమీక్ష 2014-15

| క్ర. సంఖ్య. | పథకము | కొలమాన సూచికలు | 2014-15 | | హెచ్చుతగ్గులకు కారణాలు |
|---|---|---|---|---|---|
| | | | లక్ష్యం | సాధించినది | |
| V | 13వ ఆర్థిక కమీషన్ గ్రాంటు | | | | |
| 11 | మారుమూల గిరిజన ప్రాంతాల్లో మంచినీటి సరఫరా | పనుల సంఖ్య | 664 | 553 | మిగతా పనులు పురోగతిలో నున్నవి |
| 12 | రోడ్ల నిర్వహణ | పనుల సంఖ్య | 40 | 19 | మిగతా పనులు పురోగతిలో నున్నవి |
| VI | ఇతర పథకాలు | | | | |
| 13 | కులాంతర వివాహాల ప్రోత్సాహకాలు | లబ్దిదారుల సంఖ్య | 30 | 24 | |
| 16 | యువకిరణాలు | లబ్దిదారుల సంఖ్య | 3200 | 3841 | |
| 19 | 8 డిగ్రీ కాలేజీలకు హాస్టల్ బిల్డింగులు | బిల్డింగుల సంఖ్య | 1 | 1 | |

# పూర్వ ప్రగతి సమీక్ష 2015-16*

| క్ర. సంఖ్య. | పథకము | కొలమాన సూచికలు | 2015-16 | | హెచ్చుతగ్గులకు కారణాలు |
|---|---|---|---|---|---|
| | | | లక్ష్యం | సాధించినది | |
| I | సిబ్బంది | సిబ్బంది పథకము | | | |
| II | ఆర్థిక సహాయం మరియు సమగ్ర ప్రాంతీయ అభివృద్ధి కార్యక్రమాలు | | | | |
| 1 | ఆర్థిక సహాయ కార్యక్రమాలు | గిరిజన లబ్దిదారుల సంఖ్య | 14170 | 12059 | |
| 2 | మైదాన ప్రాంతాల అభివృద్ధి | గిరిజన లబ్దిదారుల సంఖ్య | 300 | 265 | |
| 3 | అటవీ హక్కుల చట్టం | ఎకరాలు | 39637 | 39225 | |
| 4 | గిరిజన విద్యా సంస్థల నిర్వహణ | విద్యాసంస్థల నెంబరు | 529 | 529 | |
| III | గురుకుల పాఠశాలలు | | | | |
| 5 | గురుకుల పాఠశాలల నిర్వహణ | విద్యార్థుల సంఖ్య | 41331 | 41147 | |
| IV | విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు | | | | |
| 6 | విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు | పనుల సంఖ్య | 383 | 208 | |
| 7 | యువ కిరణాలు | లబ్దిదారుల సంఖ్య | 7700 | 3481 | అదనంగా మరొక 3,100 మంది అభ్యర్థులకు శిక్షణా కార్యక్రమాలు మొదలయ్యాయి. |
| V | ఉపకార వేతనాలు | | | | |
| 8 | పోస్టు మెట్రిక్ | విద్యార్థుల సంఖ్య | 61492 | 52111 | |
| 9 | ప్రీ మెట్రిక్ | విద్యార్థుల సంఖ్య | 31255 | 32142 | |
| VI | నాబార్డు (ఆర్ఐడిఎఫ్) | | | | |
| 10 | సమీకృత గురుకుల పాఠశాలలకు భవన నిర్మాణం | పాఠశాలల సంఖ్య | 58 | 32 | 19 పనులు పురోగతిలో ఉన్నవి, 6 పనులు మంజూరు చేయాలి, 1 పని నిలుపుదల చేయడమైనది |
| 11 | గోదాములు మరియు స్టోరేజి పాయింట్లు | గోదాముల సంఖ్య | 28 | 7 | 21 పనులు ప్రగతిలో ఉన్నవి |
| 12 | గిరిజన విద్యాసంస్థల్లో తాగునీరు పారిశుద్ధ్యం | పనుల సంఖ్య | 342 | 295 | 295 పనులు మొదలయ్యాయి |

* 29-2-2016 నాటికి

# పూర్వ ప్రగతి సమీక్ష 2015-16*

| క్ర. సంఖ్య. | పథకము | కొలమాన సూచికలు | 2015-16 | | హెచ్చుతగ్గులకు కారణాలు |
|---|---|---|---|---|---|
| | | | లక్ష్యం | సాధించినది | |
| VII | ఇతర పథకాలు | | | | |
| 13 | గిరిజన ఆశ్రమ పాఠశాలలను ప్రతిభా కళాశాలలుగా ఉన్నతీకరించడం | విద్యార్థుల సంఖ్య | 50 | - | పురోగతిలో ఉన్నది |
| 14 | గిరిజన కుటుంబాలకు నెలవారీ కరెంటు బిల్లుల నుండి వెసులుబాటు | లదారుల సంఖ్య | 80000 | 90000 | |
| 15 | ఎన్‌టిఆర్ విద్యోన్నతి | విద్యార్థుల సంఖ్య | 100 | 98 | |
| 16 | గిరిపుత్రికా కళ్యాణ పథకం | గిరిజన యువతల సంఖ్య | 1000 | 857 | మిగిలిన దరఖాస్తులు పరిశీలనలో ఉన్నవి |
| 17 | కాఫీ తోటల పునరుద్ధరణ | ఎకరాలు | 40245 | 40245 | |
| 18 | గిరిజన సామాజిక ఆరోగ్య కార్యకర్తల గౌరవ వేతనం | ఆరోగ్య కార్యకర్తల సంఖ్య | 5256 | 5256 | |

* 29-2-2016 నాటికి

# అయిదవ అధ్యాయము

# ఆర్థిక విశ్లేషణ

**2015-16**

- గిరిజన సంక్షేమ శాఖ 29.2.2016 నాటికి రు. 731.31 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.
- అందులో రు. 31.77 కోట్లు శాఖాపరమైన నిర్వహణ కింద ఖర్చు చేయడమైనది.
- గిరిజన కుటుంబాలకు వివిధ ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలను అందించుటకు రు. 64.58 కోట్లు ఖర్చు చేయడమైనది.
- యువకిరణాలు పథకం కింద (3,481) మంది గిరిజన యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది.
- అటవీ హక్కుల చట్టం అమలులో భాగంగా గిరిజనులకు భూమి హక్కులు ఇవ్వడానికి రు. 2.44 కోట్లు ఖర్చు చేయడమైనది.
- గిరిజన విద్యాసంస్థల నిర్వహణకు రు. 346.90 కోట్లు వినియోగించడమైనది. దీనివల్ల ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాలులలో చదువుకుంటున్న (1,01,406) గిరిజన విద్యార్థులకు లబ్ధి చేకూరుతున్నది.
- రు. 60.91 కోట్లు గిరిజన విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల నిమిత్తం (52,111) మంది గిరిజన విద్యార్థులకు విడుదలచేయనైనది. మరియు (32,142) మంది విద్యార్థులకు ప్రీ మెట్రిక్ వేతనాలు మంజూరు చేయడం జరిగింది.
- రు. 69.14 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో వివిధ రకాల మౌలిక సదుపాయాలు కల్పించడమైనది.
- 2015-16లో వివిధ కొత్త పథకాలు అనగా, విద్యాలయాల్లో మంచినీటి వసతి, గిరిపుత్రికా కల్యాణ పథకం, ఎన్‌టిఆర్ విద్యోన్నతి, విద్యుత్‌ఛార్జీల చెల్లింపు, కాఫీ తోటల విస్తరణ, గిరిజన సామాజిక ఆరోగ్య కార్యక్రమం వంటి కార్యక్రమాల మీద మొత్తం రు.40.26 కోట్లు వినియోగించనైనది.
- గురుకుల పాఠశాలల నిర్వహణకు గాను రు. 102.17 కోట్లు వినియోగించడమైనది.

**2014-15**

- గిరిజన సంక్షేమ శాఖ రు. 985.02 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.
- అందులో రు. 34.02 కోట్లు శాఖాపరమైన నిర్వహణ కింద ఖర్చు చేయడమైనది.
- గిరిజన కుటుంబాలకు వివిధ ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలను అందించుటకు రు. 119.91 కోట్లు ఖర్చు చేయడమైనది.
- యువకిరణాలు పథకం కింద (3,172) గిరిజన యువతకు నైపుణ్యాలు పెంచే దిశలో శిక్షణ నిచ్చేందుకు రు. 0.33 కోట్లు వినియోగించడమైనది.

- అటవీ హక్కుల చట్టం అమలులో భాగంగా గిరిజనులకు (3,386) ఎకరాల మేరకు భూమి పట్టాలు ఇవ్వడానికి రు. 1.58 కోట్లు ఖర్చు చేయడమైనది.
- గిరిజన విద్యాసంస్థల నిర్వహణకు రు. 371.09 కోట్లు అనగా 74 శాతం బడ్జెటు వినియోగించడమైనది. దీనివల్ల ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాలులలో చదువుకుంటున్న (1,16,022) గిరిజన విద్యార్థులకు లబ్ధిచేకూరింది.
- రు. 118.61 కోట్లు గిరిజన విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల నిమిత్తం ఉపయోగించడమైనది.
- రు. 10.10 కోట్లు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల నిమిత్తం గిరిజన విద్యార్థులకు ఉపయోగించడమైనది.
- గిరిజన విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు గుణాత్మక విద్య (QuEST) ను అందించె దిశగా రు. 3.33 కోట్లు వినియోగించడమైనది.
- రు. 191.15 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో వివిధ రకాల మౌలిక సదుపాయాలు కల్పించడమైనది.
- గురుకుల పాఠశాలల నిర్వహణకు గాను రు. 104.39 కోట్లు వినియోగించడమైనది.

**2013-14**

- గిరిజన సంక్షేమ శాఖ రు. 1352.65 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.
- అందులో రు. 30.53 కోట్లు శాఖాపరమైన నిర్వహణ కింద ఖర్చు చేయడమైనది.
- గిరిజన కుటుంబాలకు వివిధ ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలను అందించుటకు రు. 113.13 కోట్లు ఖర్చు చేయడమైనది.
- రాజీవ్ యువకిరణాలు పథకం కింద గిరిజన యువతకు నైపుణ్యాలు పెంచే దిశలో శిక్షణ నిచ్చేందుకు రు. 0.75 కోట్లు వినియోగించడమైనది.
- అటవీ హక్కుల చట్టం అమలులో భాగంగా గిరిజనులకు భూమి పట్టాలు ఇవ్వడానికి రు. 3.25 కోట్లు ఖర్చు చేయడమైనది.
- గిరిజన విద్యాసంస్థల నిర్వహణకు రు. 560.23 కోట్లు వినియోగించడమైనది. దీనివల్ల ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాలులలో చదువుకుంటున్న గిరిజన విద్యార్థులకు లబ్దిచేకూరుతుంది.
- రు. 185.51 కోట్లు గిరిజన విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల నిమిత్తం ఉపయోగించడమైనది.
- రు. 15.85 కోట్లు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల నిమిత్తం గిరిజన విద్యార్థులకు ఉపయోగించడమైనది.
- గిరిజన విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు గుణాత్మక విద్య (QuEST) ను అందించె దిశగా రు. 10.00 కోట్లు వినియోగించడమైనది.
- రు. 242.39 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో వివిధ రకాల మౌలిక సదుపాయాలు కల్పించడమైనది.
- గురుకుల పాఠశాలల నిర్వహణకు గాను రు. 101.40 కోట్లు వినియోగించడమైనది.

సంవత్సర వారీ పట్టికలు తదుపరి పేజీలలో

(రూ. కోట్లలో)

| క్రమ సంఖ్య | పథకాలు | 2013-14 | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | బడ్జెట్ అంచనాలు | | | సవరించిన అంచనాలు | | | ఖర్చు | | |
| | | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం |
| A | సిబ్బంది | | | | | | | | | |
| 1 | ప్రధాన కార్యాలయం | 11.95 | 0.00 | 11.95 | 11.95 | 0.00 | 11.95 | 6.60 | 0.00 | 6.60 |
| 2 | గిరిజన పరిశోధనా మరియు శిక్షణా సంస్థ | 0.00 | 1.40 | 1.40 | 0.00 | 1.40 | 1.40 | 0.00 | 0.37 | 0.37 |
| 3 | జిల్లా కార్యాలయాలు | 26.70 | 0.00 | 26.70 | 26.70 | 0.00 | 26.70 | 19.07 | 0.00 | 19.07 |
| 4 | గి.సం. ఇంజనీరింగ్ విభాగము (ప్రధాన కార్యాలయం) | 1.91 | 0.00 | 1.91 | 1.91 | 0.00 | 1.91 | 1.51 | 0.00 | 1.51 |
| 5 | గి.సం. ఇంజనీరింగ్ విభాగము (జిల్లా కార్యాలయాలు) | 12.66 | | 12.66 | 12.66 | | 12.66 | 2.98 | 0.00 | 2.98 |
| | ఉపమొత్తము (A) | **53.22** | **1.40** | **54.62** | **53.22** | **1.40** | **54.62** | **30.16** | **0.37** | **30.53** |
| B | ఆర్థిక అభివృద్ధి | | | | | | | | | |
| 1 | ఆర్థిక మద్దతు | 9.14 | 104.45 | 113.59 | 9.14 | 104.25 | 113.39 | 8.14 | 104.99 | 113.13 |
| 2 | గిరిజన ఉపప్రణాళిక క్రింద పథకాలు | 0.00 | 60.00 | 60.00 | 0.00 | 60.00 | 60.00 | 0.00 | 43.41 | 43.41 |
| 3 | రాజీవ్ యువకిరణాలు | 0.00 | 1.50 | 1.50 | 0.00 | 1.50 | 1.50 | 0.00 | 0.75 | 0.75 |
| 4 | మైదాన ప్రాంత గిరిజనాభివృద్ధి సంస్థ | 0.00 | 4.00 | 4.00 | 0.00 | 4.00 | 4.00 | 0.00 | 2.00 | 2.00 |
| 5 | అటవీ హక్కుల చట్టం అమలు | 0.00 | 7.00 | 7.00 | 0.00 | 7.00 | 7.00 | | 3.25 | 3.25 |
| | ఉపమొత్తము (B) | **9.14** | **176.95** | **186.09** | **9.14** | **176.75** | **185.89** | **8.14** | **154.40** | **162.54** |
| C | విద్య | | | | | | | | | |
| 1 | విద్యాసంస్థలు | 412.30 | 222.18 | 634.48 | 412.30 | 222.18 | 634.48 | 360.79 | 189.44 | 550.23 |
| 2 | ట్యూషన్ ఫీజు మరియు మెట్రిక్ అనంతర ఉపకార వేతనాలు | 0.00 | 610.52 | 610.52 | 0.00 | 610.52 | 610.52 | 0.00 | 185.51 | 185.51 |
| 3 | మెట్రిక్ పూర్వ ఉపకార వేతనాలు | 0.00 | 25.10 | 25.10 | 0.00 | 25.10 | 25.10 | 0.00 | 15.84 | 15.84 |
| 4 | ఉపాధ్యాయ శిక్షణా కళాశాలలు | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | | 0.00 |
| 5 | ఆశ్రమ పాఠశాలల ఉన్నతీకరణ | 0.00 | 3.00 | 3.00 | 0.00 | 3.00 | 3.00 | 0.00 | 2.25 | 2.25 |
| 6 | క్వాలిటీ ఎడ్యుకేషన్ (QUEST) | 0.00 | 20.00 | 20.00 | 0.00 | 20.00 | 20.00 | 0.00 | 10.00 | 10.00 |
| | **ఉపమొత్తం** (C) | **412.30** | **880.80** | **1293.10** | **412.30** | **880.80** | **1293.10** | **360.79** | **403.04** | **763.83** |

(రూ. కోట్లలో)

| క్రమ సంఖ్య | పథకాలు | 2013-14 | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | బడ్జెట్ అంచనాలు | | | సవరించిన అంచనాలు | | | ఖర్చు | | |
| | | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం |
| D | రెసిడెన్షియల్ స్కూల్స్ | | | | | | | . | | |
| 1 | గురుకుల పాఠశాలలు | 82.00 | 19.40 | 101.40 | 82.00 | 19.40 | 101.40 | 82.00 | 14.55 | 96.55 |
| 2 | మారుమూల లోతట్టు ప్రాంతాల్లో గురుకుల బాలికల పాఠశాలలు | 0.00 | 4.00 | 4.00 | 0.00 | 4.00 | 4.00 | 0.00 | 4.00 | 4.00 |
| 3 | గురుకుల కళాశాలలను డిగ్రీ ప్రతిభా కళాశాలలుగా ఉన్నతీకరణ | 0.00 | 5.00 | 5.00 | 0.00 | 5.00 | 5.00 | 0.00 | 0.85 | 0.85 |
| | **ఉపమొత్తము (D)** | **82.00** | **28.40** | **110.40** | **82.00** | **28.40** | **110.40** | **82.00** | **19.40** | **101.40** |
| E | మౌళిక సదుపాయాలు | | | | | | | | | |
| 1 | భారత రాజ్యాంగంలోని అధికరణం 275 (1) పథకాలు | 0.00 | 60.00 | 60.00 | 0.00 | 60.00 | 60.00 | 0.00 | 20.16 | 20.16 |
| 2 | నాబార్డు రోడ్డు కార్యక్రమం | 0.00 | 40.00 | 40.00 | 0.00 | 40.00 | 40.00 | 0.00 | 38.58 | 38.58 |
| 3 | మినీ జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం | 0.00 | 0.50 | 0.50 | 0.00 | 0.50 | 0.50 | 0.00 | 2.34 | 2.34 |
| 4 | మారుమూల లోతట్టు ప్రాంతాల్లో గురుకుల జూనియర్ బాలికల కళాశాలల నిర్మాణం | 0.00 | 2.00 | 2.00 | 0.00 | 2.00 | 2.00 | 0.00 | 0.02 | 0.02 |
| 5 | మారుమూల లోతట్టు ప్రాంతాల్లో ఉన్నత పాఠశాలల నిర్మాణం | 0.00 | 2.00 | 2.00 | 0.00 | 2.00 | 2.00 | 0.00 | 1.02 | 1.02 |
| 6 | మారుమూల లోతట్టు ప్రాంతాల్లో డిగ్రీ (8) కళాశాలలకు భవన నిర్మాణం | 0.00 | 1.50 | 1.50 | 0.00 | 1.50 | 1.50 | 0.00 | 1.75 | 1.75 |
| 7 | సమీకృత గురుకుల భవనాల నిర్మాణం | 0.00 | 20.50 | 20.50 | 0.00 | 20.50 | 20.50 | 0.00 | 33.99 | 33.99 |
| 8 | విద్యా సంస్థల భవన నిర్మాణం | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 1.95 | 1.95 |
| 9 | తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ఆశ్రమ పాఠశాల భవనాలనిర్మాణం | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 32.78 | 32.78 |
| 10 | పాఠశాల సముదాయాలకు భవనాలు | 0.00 | 160.06 | 160.06 | 0.00 | 160.06 | 160.06 | 0.00 | 89.32 | 89.32 |
| 11 | మారుమూల ప్రాంతాల్లో త్రాగనీటి సరఫరా | 0.00 | 50.00 | 50.00 | 0.00 | 50.00 | 50.00 | 0.00 | 12.58 | 12.58 |

(రూ. కోట్లలో)

| క్రమ సంఖ్య | పథకాలు | 2013-14 | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | బడ్జెట్ అంచనాలు | | | సవరించిన అంచనాలు | | | ఖర్చు | | |
| | | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం |
| 12 | రోడ్ల నిర్వాహణ గ్రాంటు (13వ ఆర్థిక సంఘం) | 5.70 | 0.00 | 5.70 | 5.70 | 0.00 | 5.70 | 1.93 | 0.00 | 1.93 |
| 13 | మేడారం జాతర పనులు | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 3.63 | 3.63 |
| 14 | గోడౌను మరియు స్టోరేజి పాయింట్ల నిర్మాణం | 0.00 | 3.50 | 3.50 | 0.00 | 3.50 | 3.50 | 0.00 | 2.34 | 2.34 |
| | ఉపమొత్తం (E) | **5.70** | **340.06** | **345.76** | **5.70** | **340.06** | **345.76** | **1.93** | **240.46** | **242.39** |
| F | **ప్రభుత్వ మరియు ఇతర రంగ సంస్థలకు సహాయం** | | | | | | | | | |
| 1 | ప్రభుత్వ రంగ సంస్థలకు ఆర్థిక సహాయం | 46.60 | 0.00 | 46.60 | 46.60 | 0.00 | 46.60 | 46.01 | 0.00 | 46.01 |
| 2 | జిసిసికి ఆర్థిక సహాయం | 0.00 | 15.00 | 15.00 | 0.00 | 15.00 | 15.00 | | 4.95 | 4.95 |
| | ఉపమొత్తం (F) | **46.60** | **15.00** | **61.60** | **46.60** | **15.00** | **61.60** | **46.01** | **4.95** | **50.96** |
| G | **ఋణాలు** | | | | | | | | | |
| 1 | NSTFDC వారు ఇచ్చిన ఋణాలు తిరిగి చెల్లించుటకు ఋణ సహాయం | 0.00 | 4.00 | 4.00 | 0.00 | 4.00 | 4.00 | 0.00 | 1.21 | 0.00 |
| | ఉపమొత్తం (G) | **0.00** | **4.00** | **4.00** | **0.00** | **4.00** | **4.00** | **0.00** | **1.21** | **0.00** |
| H | **ఆరోగ్యం** | | | | | | | | | |
| 1 | గిరిజన ప్రాంతాలలో వైద్యశాలలు, చికిత్సాలయాలు, ప్రజారోగ్యం మరియు రిఫరల్ నిధి | 1.97 | 0.00 | 1.97 | 1.97 | 0.00 | 1.97 | 0.77 | 0.00 | 0.77 |
| | **ఉపమొత్తం (H)** | **1.97** | **0.00** | **1.97** | **1.97** | **0.00** | **1.97** | **0.77** | **0.00** | **0.77** |
| I | **ఇతర పథకాలు** | | | | | | | | | |
| 1 | కులాంతర వివాహాలు | 0.00 | 0.20 | 0.20 | 0.00 | 0.20 | 0.20 | 0.00 | 0.09 | 0.09 |
| 2 | న్యాయసహాయం | 0.12 | 0.05 | 0.17 | 0.12 | 0.05 | 0.17 | 0.12 | 0.02 | 0.14 |
| 3 | పరిశోధన ఉపకార వేతనాలు | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | | | 0.00 |
| | ఉపమొత్తం | **0.12** | **0.25** | **0.37** | **0.12** | **0.25** | **0.37** | **0.12** | **0.11** | **0.23** |
| | మొత్తం | **611.05** | **1446.86** | **2057.91** | **611.05** | **1446.66** | **2057.71** | **529.92** | **823.94** | **1352.65** |

(రూ. కోట్లలో)

| క్రమ సంఖ్య | పథకాలు | 2014-15 | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | బడ్జెట్ అంచనాలు | | | సవరించిన అంచనాలు | | | ఖర్చు | | |
| | | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం |
| A | **సిబ్బంది** | | | | | | | | | |
| 1 | ప్రధాన కార్యాలయం | 8.82 | - | 8.82 | 8.71 | - | 8.71 | 6.35 | - | 6.35 |
| 2 | గిరిజన పరిశోధనా మరియు శిక్షణా సంస్థ | - | - | - | - | - | - | - | 0.15 | 0.15 |
| 3 | జిల్లా కార్యాలయాలు | 21.78 | - | 21.78 | 21.54 | - | 21.54 | 16.37 | - | 16.37 |
| 4 | గి.సం. ఇంజనీరింగ్ విభాగము (ప్రధాన కార్యాలయం) | 1.35 | - | 1.35 | 1.26 | - | 1.26 | 1.40 | - | 1.40 |
| 5 | గి.సం. ఇంజనీరింగ్ విభాగము (జిల్లా కార్యాలయాలు) | 10.47 | - | 10.47 | 10.33 | - | 10.33 | 10.33 | - | 10.33 |
| | ఉపమొత్తము (A) | **42.42** | **-** | **42.42** | **41.84** | **-** | **41.84** | **34.45** | **0.15** | **34.60** |
| B | **ఆర్థిక అభివృద్ధి** | | | | | | | | | |
| 1 | ఆర్థిక మద్దతు | 6.91 | 50.79 | 57.70 | 6.83 | 50.79 | 57.62 | 7.03 | 21.90 | 28.93 |
| 2 | గిరిజన ఉపప్రణాళిక క్రింద పథకాలు | - | 0.02 | 0.02 | - | 0.02 | 0.02 | - | 33.76 | 33.76 |
| 3 | యువకిరణాలు | - | 0.66 | 0.66 | - | 0.66 | 0.66 | - | 0.33 | 0.33 |
| 4 | మైదాన ప్రాంత గిరిజనాభివృద్ధి సంస్థ | - | 1.76 | 1.76 | - | 1.76 | 1.76 | - | 0.88 | 0.88 |
| 5 | అటవీ హక్కుల చట్టం అమలు | - | 3.08 | 3.08 | - | 3.08 | 3.08 | - | 1.58 | 1.58 |
| 6. | గిరిజన ఉపప్రణాళిక క్రింద పథకాలు | - | 28.00 | 28.00 | - | 28.00 | 28.00 | - | 54.43 | 54.43 |
| | **ఉపమొత్తము** (B) | **6.91** | **84.31** | **91.22** | **6.83** | **84.31** | **91.14** | **7.03** | **112.88** | **119.91** |
| C | **విద్య** | | | | | | | | | |
| 1 | విద్యాసంస్థలు | 325.19 | 114.73 | 439.92 | 318.22 | 114.73 | 432.95 | 278.24 | 92.85 | 371.09 |
| 2 | ట్యూషన్ ఫీజు మరియు మెట్రిక్ అనంతర ఉపకార వేతనాలు | 186.78 | 31.00 | 186.78 | 186.78 | - | 186.78 | 69.92 | 48.69 | 118.61 |
| 3 | మెట్రిక్ పూర్వ ఉపకార వేతనాలు | 14.45 | 13.00 | 14.45 | 14.45 | | 14.45 | 6.68 | 3.42 | 10.10 |
| 4 | ఆశ్రమ పాఠశాలల ఉన్నతీకరణ | - | 1.76 | 1.76 | 0 | 1.76 | 1.76 | - | 0.99 | 0.99 |
| 5 | క్వాలిటీ ఎడ్యుకేషన్ (QUEST) | - | 3.14 | 3.14 | 0 | 3.14 | 3.14 | - | 3.33 | 3.33 |
| | **ఉపమొత్తం** (C) | **526.42** | **119.63** | **646.05** | **519.45** | **119.63** | **639.08** | **354.84** | **149.28** | **504.12** |

(రూ. కోట్లలో)

| క్రమ సంఖ్య | పథకాలు | 2014-15 | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | బడ్జెట్ అంచనాలు | | | సవరించిన అంచనాలు | | | ఖర్చు | | |
| | | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం |
| D | **రెసిడెన్షియల్ స్కూల్స్** | | | | | | | . | | |
| 1 | గురుకుల పాఠశాలలు | 57.56 | 42.32 | 99.88 | 57.56 | 42.32 | 99.88 | 59.30 | 42.32 | 101.62 |
| 2 | మారుమూల లోతట్టు ప్రాంతాల్లో గురుకుల బాలికల పాఠశాలలు | - | 2.46 | 2.46 | - | 2.46 | 2.46 | - | 0.27 | 0.27 |
| 3 | గురుకుల కళాశాలలను డిగ్రీ ప్రతిభా కళాశాలలుగా ఉన్నతీకరణ | - | 2.50 | 2.50 | 0.00 | 2.50 | 2.50 | - | 2.50 | 2.50 |
| | **ఉపమొత్తము (D)** | **57.56** | **47.28** | **104.84** | **57.56** | **47.28** | **104.84** | **59.30** | **45.09** | **104.39** |
| E | **మౌలిక సదుపాయాలు** | | | | | | | | | |
| 1 | భారత రాజ్యాంగంలోని అధికరణం 275 (1) పథకాలు | - | 36.00 | 36.00 | - | 36.00 | 36.00 | - | 25.62 | 25.62 |
| 2 | నాబార్డు రోడ్డు కార్యక్రమం | - | - | - | - | - | - | - | 11.91 | 11.91 |
| 3 | మినీ జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం | - | - | - | - | - | - | - | - | - |
| 4 | మారుమూల లోతట్టు ప్రాంతాల్లో గురుకుల జూనియర్ బాలికల కళాశాలల నిర్మాణం | - | 0.90 | 0.90 | - | 0.90 | 0.90 | - | 0.27 | 0.27 |
| 5 | మారుమూల లోతట్టు ప్రాంతాల్లో ఉన్నత పాఠశాలల నిర్మాణం | - | - | - | - | - | - | - | 0.56 | 0.56 |
| 6 | మారుమూల లోతట్టు ప్రాంతాల్లో డిగ్రీ (8) కళాశాలలకు భవన నిర్మాణం | - | 0.75 | 0.75 | - | 0.75 | 0.75 | - | 0.17 | 0.17 |
| 7 | సమీకృత గురుకుల భవనాల నిర్మాణం | - | - | - | - | - | - | - | 24.31 | 24.31 |
| 8 | విద్యా సంస్థల భవన నిర్మాణం | - | - | - | - | - | - | - | 6.81 | 6.81 |
| 9 | విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు | - | 27.85 | 27.85 | - | 27.85 | 27.85 | - | 31.65 | 31.65 |
| 10 | పాఠశాల సముదాయాలకు భవనాలు | - | 45.07 | 45.07 | - | 45.07 | 45.07 | - | 42.68 | 42.68 |
| 11 | మారుమూల ప్రాంతాల్లో త్రాగనీటి సరఫరా | - | 69.11 | 69.11 | - | 69.11 | 69.11 | - | 43.74 | 43.74 |

(రూ. కోట్లలో)

| క్రమ సంఖ్య | పథకాలు | 2014-15 | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | బడ్జెట్ అంచనాలు | | | సవరించిన అంచనాలు | | | ఖర్చు | | |
| | | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం |
| 12 | రోడ్ల నిర్వాహణ గ్రాంటు (13వ ఆర్థిక సంఘం) | 3.84 | 0.00 | 3.84 | 3.84 | 0.00 | 3.84 | 1.88 | 0.00 | 1.88 |
| 13 | గోడౌను మరియు స్టోరేజి పాయింట్ల నిర్మాణం | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 1.55 | 1.55 |
| | **ఉపమొత్తం (E)** | **3.84** | **179.68** | **183.52** | **3.84** | **179.68** | **183.52** | **1.88** | **189.27** | **191.15** |
| F | **ప్రభుత్వ మరియు ఇతర రంగ సంస్థలకు సహాయం** | | | | | | | | | |
| 1 | ప్రభుత్వ రంగ సంస్థలకు ఆర్థిక సహాయం | 33.35 | 0.00 | 33.35 | 33.35 | 0.00 | 33.35 | 28.61 | 0.00 | 28.61 |
| 2 | జిసిసికి ఆర్థిక సహాయం | 0.00 | 2.83 | 2.83 | 0.00 | 2.83 | 2.83 | 0.00 | 1.29 | 1.29 |
| | **ఉపమొత్తం (F)** | **33.35** | **2.83** | **36.18** | **33.35** | **2.83** | **36.18** | **28.61** | **1.29** | **29.90** |
| G | **ఆరోగ్యం** | | | | | | | | | |
| 1 | గిరిజన ప్రాంతాలలో వైద్యశాలలు, చికిత్సాలయాలు, ప్రజారోగ్యం మరియు రిఫరల్ నిధి | 1.14 | 0.00 | 1.14 | 0.65 | 0.00 | 0.65 | 0.56 | 0.00 | 0.56 |
| | **ఉపమొత్తం (H)** | **1.14** | **0.00** | **1.14** | **0.65** | **0.00** | **0.65** | **0.56** | **0.00** | 0.56 |
| H | **ఇతర పథకాలు** | | | | | | | | | |
| 1 | కులాంతర వివాహాలు | 0.00 | 0.56 | 0.56 | 0.00 | 0.56 | 0.56 | 0.00 | 0.34 | 0.34 |
| 2 | న్యాయసహాయం | 0.07 | 0.01 | 0.08 | 0.07 | 0.01 | 0.08 | 0.04 | 0.01 | 0.05 |
| | **ఉపమొత్తం** | **0.07** | **0.57** | **0.64** | **0.07** | **0.57** | **0.64** | **0.04** | **0.35** | **0.39** |
| | **మొత్తం** | **671.71** | **478.32** | **1150.04** | **663.61** | **478.33** | **1141.94** | **486.71** | **498.31** | **985.02** |

(రూ. కోట్లలో)

| క్రమ సంఖ్య | పథకాలు | 2015-16 | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | బడ్జెట్ అంచనాలు | | | సవరించిన అంచనాలు | | | ఖర్చు * As on 31.3.2015 | | |
| | | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం |
| A | సిబ్బంది | | | | | | | | | |
| 1 | ప్రధాన కార్యాలయం | 5.50 | - | 5.50 | 5.57 | - | 5.57 | 4.76 | - | 4.76 |
| 2 | గిరిజన పరిశోధనా మరియు శిక్షణా సంస్థ | - | 0.50 | 0.50 | | 0.50 | 0.50 | | 0.24 | 0.24 |
| 3 | జిల్లా కార్యాలయాలు | 15.43 | - | 15.43 | 15.73 | - | 15.73 | 13.86 | - | 13.86 |
| 4 | గి.సం. ఇంజనీరింగ్ విభాగము (ప్రధాన కార్యాలయం) | 2.16 | - | 2.16 | 2.21 | - | 2.21 | 1.21 | - | 1.21 |
| 5 | గి.సం. ఇంజనీరింగ్ విభాగము (జిల్లా కార్యాలయాలు) | 12.83 | - | 12.83 | 13.10 | - | 13.10 | 10.95 | - | 10.95 |
| 6 | గుత్తగా కేటాయించినది | 70.00 | - | 70.00 | - | - | - | - | - | - |
| 7 | గిరిజన ఉపప్రణాళిక అమలుకు నిర్వహణ మద్దతు | - | 1.00 | 1.00 | - | 1.00 | 1.00 | | 0.75 | 0.75 |
| | ఉపమొత్తము (A) | **105.92** | **1.50** | **106.42** | **36.61** | **1.50** | **37.11** | **30.78** | **0.99** | **31.77** |
| B | **ఆర్థిక అభివృద్ధి** | | | | | | | | | |
| 1 | ఆర్థిక మద్దతు | 7.19 | 28.00 | 35.19 | 6.98 | 20.89 | 27.87 | 5.87 | 22.64 | 28.51 |
| 2 | యువకిరణాలు | - | 3.50 | 3.50 | - | 3.00 | 3.00 | - | 2.63 | 2.63 |
| 3 | మైదాన ప్రాంత గిరిజనాభివృద్ధి సంస్థ | - | 3.00 | 300 | - | 3.00 | 3.00 | - | 3.00 | 3.00 |
| 4 | అటవీ హక్కుల చట్టం అమలు | - | 3.50 | 3.50 | - | 3.00 | 3.00 | - | 2.44 | 2.44 |
| 5 | గిరిజన ఉపప్రణాళిక క్రింద పథకాలు (CASPS) | - | 28.00 | 28.00 | - | 28.96 | 28.96 | - | 28.00 | 28.00 |
| | **ఉపమొత్తము** (B) | **7.19** | **66.00** | **73.19** | **6.98** | **58.85** | **65.83** | **5.87** | **58.71** | **64.58** |
| C | విద్య | | | | | | | | | |
| 1 | విద్యాసంస్థలు | 284.81 | 144.91 | 429.72 | 285.21 | 131.86 | 417.07 | 251.75 | 95.15 | 346.90 |
| 2 | ట్యూషన్ ఫీజు మరియు మెట్రిక్ అనంతర ఉపకార వేతనాలు (CASPS) | - | 41.00 | 41.00 | - | - | - | - | 8.69 | 8.69 |
| 3 | మెట్రిక్ పూర్వ ఉపకార వేతనాలు (CASPS) | - | 13.00 | 13.00 | - | - | - | - | 4.55 | 4.55 |
| 4 | ట్యూషన్ ఫీజు మరియు మెట్రిక్ అనంతర ఉపకార వేతనాలు (NSP) | - | 60.00 | 60.00 | - | 51.00 | 51.00 | - | 26.65 | 26.65 |

(రూ. కోట్లలో)

| క్రమ సంఖ్య | పథకాలు | 2015-16 | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | బడ్జెట్ అంచనాలు | | | సవరించిన అంచనాలు | | | ఖర్చు | | |
| | | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం |
| 5 | మెట్రిక్ పూర్వ ఉపకార వేతనాలు (NSP) | - | 15.00 | 15.00 | - | 8.00 | 8.00 | - | 6.52 | 6.52 |
| | **ఉపమొత్తం (C)** | **284.81** | **273.91** | **558.72** | **285.21** | **190.86** | **476.07** | **251.75** | **141.56** | **393.31** |
| D | **రెసిడెన్షియల్ స్కూల్స్** | | | | | | | . | | |
| 1 | గురుకుల పాఠశాలలు | 62.01 | 45.00 | 107.01 | 68.42 | 45.00 | 113.42 | 60.92 | 41.25 | 102.17 |
| | **ఉపమొత్తము (D)** | **62.01** | **45.00** | **107.01** | **68.42** | **45.00** | **113.42** | **60.92** | **41.25** | **102.17** |
| E | **మౌలిక సదుపాయాలు** | | | | | | | | | |
| 1 | భారత రాజ్యాంగంలోని అధికరణం 275 (1) పథకాలు | - | 44.68 | 44.68 | - | 45.68 | 45.68 | - | 21.39 | 21.39 |
| 2 | నాబార్డు రోడ్డు కార్యక్రమం | - | 27.00 | 27.00 | - | 3.12 | 3.12 | - | 2.60 | 2.60 |
| 3 | మారుమూల లోతట్టు ప్రాంతాల్లో గురుకుల జూనియర్ బాలికల కళాశాలల నిర్మాణం | - | 3.10 | 3.10 | - | - | - | - | 0.43 | 0.43 |
| 4 | సమీకృత గురుకుల భవనాల నిర్మాణం | - | 12.00 | 12.00 | - | 12.00 | 12.00 | - | 11.84 | 11.84 |
| 5 | విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు | - | 80.00 | 80.00 | - | - | | - | 21.68 | 21.68 |
| 6 | పాఠశాల సముదాయాలకు భవనాలు | - | 4.00 | 4.00 | - | 2.00 | 2.00 | - | 1.49 | 1.49 |
| 7 | మారుమూల ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరా | - | - | - | - | 8.98 | 8.98 | - | 8.61 | 8.61 |
| 8 | రోడ్ల నిర్వాహణ గ్రాంటు (13వ ఆర్థిక సంఘం) | - | - | - | - | - | - | 0.72 | - | 0.72 |
| 9 | గోడౌను మరియు స్టోరేజి పాయింట్ల నిర్మాణం | - | 1.00 | 1.00 | - | 0.50 | 0.50 | - | 0.38 | 0.38 |
| | **ఉపమొత్తం (E)** | **-** | **171.78** | **171.78** | **-** | **72.28** | **72.28** | **0.72** | **68.42** | **69.14** |
| F | **ప్రభుత్వ మరియు ఇతర రంగ సంస్థలకు సహాయం** | | | | | | | | | |
| 1 | ప్రభుత్వ రంగ సంస్థలకు ఆర్థిక సహాయం | 36.47 | - | 36.47 | 31.85 | - | 31.85 | 27.36 | - | 27.36 |

(రూ. కోట్లలో)

| క్రమ సంఖ్య | పథకాలు | 2015-16 | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | బడ్జెట్ అంచనాలు | | | సవరించిన అంచనాలు | | | ఖర్చు | | |
| | | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం |
| 2 | జిసిసికి ఆర్థిక సహాయం | - | 3.11 | 3.11 | - | 3.00 | 3.00 | - | 2.33 | 2.33 |
| 3 | జిసిసికి ఆర్థిక సహాయం (CASPS) | - | 1.32 | 1.32 | - | 1.32 | 1.32 | - | - | - |
| | **ఉపమొత్తం (F)** | **36.47** | **4.43** | **40.90** | **31.85** | **4.32** | **36.17** | **27.36** | **2.33** | **30.19** |
| G | **ఆరోగ్యం** | | | | | | | | | |
| 1 | గిరిజన ప్రాంతాలలో వైద్యశాలలు, చికిత్సాలయాలు, ప్రజారోగ్యం మరియు రిఫరల్ నిధి | 0.47 | - | 0.47 | 0.48 | - | 0.48 | 0.39 | - | 0.39 |
| | **ఉపమొత్తం (G)** | **0.47** | **-** | **0.47** | **0.48** | **-** | **0.48** | **0.39** | **-** | **0.39** |
| H | **కొత్త పథకాలు** | | | | | | | | | |
| 1 | కులాంతర వివాహాలు | - | 0.60 | 0.60 | - | - | - | - | 0.34 | 0.34 |
| 2 | గిరిజన విద్యాసంస్థల్లో తాగునీరు మరియు పారిశుద్ధ్యం | - | 5.00 | 5.00 | - | 1.00 | 1.00 | - | - | - |
| 3 | వసతి గృహాలను గురుకుల పాఠశాలలుగా ఉన్నతీకరించడం | - | 20.00 | 20.00 | - | 5.30 | 5.30 | - | 15.00 | 15.00 |
| 4 | గిరిజన సామాజిక ఆరోగ్య కార్యక్రమాలు | - | 2.50 | 2.50 | - | 1.00 | 1.00 | - | 0.99 | 0.99 |
| 5 | గిరిజన కుటుంబాలకు నెలవారీ కరెంటు బిల్లుల నుండి వెసులుబాటు | - | 15.00 | 15.00 | - | - | - | - | 10.65 | 10.65 |
| 6 | గిరి పుత్రిక కళ్యాణ పథకం | - | 5.00 | 5.00 | - | - | - | - | 3.75 | 3.75 |
| 7 | ఎన్‌టిఆర్ విద్యోన్నతి | - | 2.70 | 2.70 | - | 2.20 | 2.20 | - | 2.03 | 2.03 |
| 8 | కాఫీ తోటల పునరుద్ధరణ | - | 5.00 | 5.00 | - | 5.00 | 5.00 | - | 5.00 | 5.00 |
| 9 | వనబంధు కల్యాణయోజన | - | - | - | - | - | - | - | 2.50 | 2.50 |
| | **ఉపమొత్తం** | **-** | **55.80** | **55.80** | **-** | **14.50** | **14.50** | **-** | **40.26** | **40.26** |
| | **మొత్తం** | **496.87** | **618.42** | **1115.29** | **429.55** | **387.31** | **816.86** | **377.79** | **353.52** | **731.31** |